నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

సంపుటి 11 | సంచిక 113

శనివారం | 17 ఫిబ్రవరి 2018 | విజయవాడ

| పేజీలు 12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, ఫాల్గుణ మాసం, శుక్ల పక్ష తిథి : విదియ తె.3.53, శతభిషం ఉ.10.37, వర్జ్యం ఉ.5.25 నుంచి 7.06 వరకు, రాహుకాలం: ఉ.9.00 నుంచి 10.30 వరకు; దుర్ముహూర్తం: ఉ.6.00 నుంచి 7.36 వరకు, సూర్యోదయం : ఉ.6.46 గం; సూర్యాస్తమయం: సా. 6.15 గం.

NIRAV MODI

వజ్రాల ముసుగులో బురిడీ

మొన్న లలిత్ మోడీ, నిన్న విజయ్ మాల్యా, నేడు నీరవ్ మోడీ



జితిన్ మెహతా

- ఎగవేతదారులు మాల్యా, లలిత్ మోడీల జాబితాలో నీరవ్
- న్యూయార్క్‌లోని లగ్జరీ సూట్‌లో మకాం
- కనిష్ఠానికి మెహుల్ చోక్సీకి చెందిన గీతాంజలి జెమ్స్ షేర్లు
- పీఎన్బీ వ్యవహారంలో యూనియన్ బ్యాంక్, అలహాబాద్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్
- తొలుత రూ. 280 కోట్ల మోసం జరిగినట్టు ప్రకటన
- ఆపై అది రూ. 11,300 కోట్లకు పెరిగిన వైనం
- ఈ వ్యవహారంలో దాదాపు 30 బ్యాంకులు ఇరుక్కున్న వైనం
- వారిని రప్పించడం సులభం కాదంటున్న నిపుణులు
- ఈ కుంభకోణంలో పీఎన్‌బీకి దక్కే బీమా రెండు కోట్లేనట
- తక్కువ బీమా కవర్ తీసుకున్న పీఎన్బీ
- ఇందులో మొత్తం స్కాం విలువ కవర్ కాదు
- ఇతర బ్యాంకులకు ఆయా మొత్తాలను పీఎన్బీనే చెల్లించాలని ఆర్బీఐ ఆదేశం

పంజాబ్ నేషనల్ బ్యాంక్ కుంభకోణం ప్రధాన నిందితుడు నీరవ్ మోడీ, లలిత్ మోడీ, విజయ్‌మాల్యాల పక్కనే చేరిపోయారు. గతంలో వివిధ బ్యాంకుల్లో వేల కోట్ల రూపాయల రుణాలు పొంది ఎగవేతకు పాల్పడిన లిక్కర్ కింగ్ విజయ్ మాల్యా కేసు నుంచి తప్పించుకునేందుకు లండన్‌లో తల దాచుకున్నట్టే ఇప్పుడు నీరవ్ న్యూయార్క్‌లో సేదదీరుతున్నారు. తాజాగా నీరవ్ మోడీకి సన్నిహితుడైన మెహుల్ చెక్సీకి చెందిన గీతాంజలి జెమ్స్ శుక్రవారం ఢమాల్ అంది. పీఎన్‌బీ మోగా స్కాం రేపిన ప్రకంపనలు జ్యుయలరీ షేర్లకు అశనిపాతంలా చుట్టుకున్నాయి.

5లో





మెహుల్ చోక్సీ



నీరవ్ మోడీ

తంబీలకు కన్నీరు
కన్నడిగులకు నీరు

కావేరి నీటిలో తమిళనాడు కోటా తగ్గింపు

- తమిళనాడుకు 177 టీఎంసీలు కేటాయించిన సుప్రీం
- ఏ రాష్ట్రానికీ సంపూర్ణ హక్కులు ఉండవు
- తమిళనాడుకు ఏటా 177.25 డీఎంసీల కేటాయింపు
- కర్నాటకకు అదనంగా 14.75 టీఎంసీలు
- మిగతా రాష్ట్రాల వాటాలో మార్పు లేదు
- 15 ఏళ్ల పాటు అమలులో తీర్పు
- తుది తీర్పు ఇచ్చిన సుప్రీం కోర్టు
- తమిళనాడు మళ్లీ ఉద్రిక్తం
- కన్నడిగుల హెూటల్స్, స్కూల్స్ ముందు భారీ భద్రత
- కావేరీ జలాల విషయమై దశాబ్దాలుగా వివాదాలు
- దాడులు జరగవచ్చని నిఘా వర్గాల హెచ్చరికలు
- ఉడిపి హెూటల్స్, కర్నాటక బ్యాంకు శాఖల ముందు భద్రత



న్యూఢిల్లీ : కావేరీ నదీ జలాలపై ఏ ఒక్క రాష్ట్రానికీ సంపూర్ణ హక్కు లేదని సుప్రీం కోర్టు తేల్చింది. శుక్రవారం ఉదయం కావేరీ వివాదంపై తుది తీర్పు ఇచ్చిన ధర్మాసనం తమిళనాడుకు న్యాయబద్ధంగా ఏటా 177.25 టీఎంసీల కావేరీ నీరు దక్కాలని పేర్కొంది. ఇదే సమయంలో కర్నాటకలో పెరుగుతున్న అవసరాల దృష్ట్యా మరో 14.75 టీఎంసీల నీటిని వాడుకోవచ్చని ఆదేశించింది. తమిళనాడుకు వెళ్లాల్సిన నీటిని నదిలోని నీటి పరిమాణాన్ని అనుసరించి ఎప్పటికప్పుడు మిగతా 6లో

నవ్యాంధ్రకు నవ బడ్జెట్

- ముతక ధోరణికి చరమగీతం
- నూతన విధానాలతోనే అభివృద్ధి సాధ్యం
- ప్రభుత్వ లక్ష్యాలకు తగ్గట్టుగా అధికారులు కృషి చేయాలి
- బడ్జెట్‌పై సమీక్షలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : పాత ముతక పద్ధతులతో ఏమీ సాధించలేమని, కొత్త విధానాలతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ వాస్తవం తెలుసుకుని ప్రభుత్వ లక్ష్యాలకు తగ్గట్టు పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ శాఖల పనితీరుపై వివిధ ఏజెన్సీలు ఇస్తున్న ర్యాంకింగ్‌లను కూడా పరిగణనలోకి తీసుకుని పనితీరు మెరుగుపరుచు కోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ శాఖాధిపతులు, కార్యదర్శులు, మంత్రులతో శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి బడ్జెట్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. కాలంచెల్లిన చట్టాలను రద్దు చేసి, కాలానుగుణంగా సరికొత్త విధానాలు రూపొందిస్తున్నామని తెలిపిన ముఖ్యమంత్రి ఇది పరీక్షా సమయమని చెప్పారు. రాష్ట్ర సుస్థిర వృద్ధి, ప్రజల సంతృప్తి అంతిమ లక్ష్యంగా రానున్న బడ్జెట్‌ను రూపొందాలని మార్గదర్శనం చేశారు. ఎంతమేర నిధులు అవసరమో అన్ని ప్రభుత్వ శాఖలు అంచనాలు సిద్ధం చేసుకోవాలని, అభివృద్ధిలో ఎక్కడ వున్నామనే దానిపై ప్రతి శాఖ స్వీయ విశ్లేషణ చేసుకోవాలని చెప్పారు. అన్ని శాఖలలో సంస్కరణలు తీసుకొస్తున్నా, కొన్ని శాఖల్లో ఇంకా ఆశించిన పురోగతి కనిపించడం లేదని ముఖ్యమంత్రి అన్నారు. విద్యుత్, వ్యవసాయం, జలవనరులు తదితర శాఖలలో తీసుకున్న నిరయాలు సానుకూల ఫలితాలను ఇచ్చాయని చెప్పారు. ముఖ్యంగా విద్యుత్ శాఖలో మంచి ఫలితాలు సాధించామని, ఆ శాఖలో సంస్కరణలు ప్రారంభించి సఫలమయ్యామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇదే విషయంలో మనకంటే ముందే సంస్కరణలు తెచ్చినా ఒడిశా రాష్ట్రం విఫలమైందని వివరించారు. ఉత్తమ ఫలితాలు సాధించడం ద్వారా పంచాయతీరాజ్ శాఖ ఎన్నో పురస్కారాలు దక్కించుకుందని చెప్పారు. జలవనరుల శాఖలో ప్రవేశపెట్టిన విధానాలు, చేపట్టిన కార్యక్రమాలతో భూగర్భ జలాలు పెంచగలిగామని, దీంతో వర్షపాతం తక్కువ నమోదైనా వ్యవసాయ విద్యుత్ వినియోగం బాగా మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

టీడీపీ, వైసీపీలను పిలిచినా రాలేదు

- న్యాయం జరగనప్పుడు ప్రభుత్వంపై కోపం
- ట్యాంక్ బండ్ సమీపంలో అంబేద్కర్‌కు పూలమాల వేసి నివాళి
- సమావేశానికి అధికార పక్షానికి కూడా ఆహ్వానం
- ప్రధాన ప్రతిపక్షం వైసీపీని కూడా పిలిచాను
- వారి పంథాలో వారు పోరాడుతున్నారు
- సమావేశాల తరువాత సబ్ కమిటీల ఏర్పాటు
- జనసేన అధినేత పవన్ కల్యాణ్

6లో



జగన్ @1200

ప్రకాశం జిల్లాతో 1200 కిమీ దాటిన జగన్ యాత్ర

- కొత్తపేట నుంచి ప్రకాశం జిల్లా ప్రజా సంకల్ప యాత్ర ప్రారంభం
- జగన్‌కు జన నీరాజనం
- ప్రజలతో మాట్లాడుతూ సమస్యలు తెలుసుకుంటూ సాగిన యాత్ర
- రామకృష్ణాపురంలో 1200 కిమీ పూర్తి సందర్భంగా మొక్క నాటిన జగన్
- పలు చోట్ల పార్టీ జెండాలు ఆవిష్కరణ
- సోమశిల కాలువ సమస్యను జగన్ దృష్టికి తెచ్చిన రైతులు
- బ్రాహ్మణ కార్పోరేషన్ అవినీతి మయంగా మారిందన్న బ్రాహ్మణులు
- ముస్లింలకు వివాహం రోజున లక్ష రూపాయలు ఇస్తాం
- తొలిరోజు ప్రకాశంలో 13. 4 కి.మి సాగిన యాత్ర



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర 89వ రోజు మరో మైలురాయి దాటింది. ఆయన చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర శుక్రవారం 1200 కి.మీటర్లు పూర్తి చేసుకుంది. ప్రకాశం జిల్లా కందుకూరు నియోజకవర్గంలోని కొత్తపేటనుంచి జగన్ యాత్ర జిల్లాలో ప్రారంభమైయ్యింది. నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం కొండాపురం నుంచి మొదలైన యాత్ర తూర్పుపాలెం క్రాస్‌రోడ్డు శివారులో ముగియగా శుక్రవారం కొత్తపేట, పెంట్రాల, వాకమళ్లవారిపాలెం, లింగసముద్రం, బలిజపాలెం, రామకృష్ణాపురం, తిమ్మారెడ్డిపాలెం క్రాస్‌రోడ్డు, వెంగళాపురం, అమ్మపాలెం క్రాస్‌రోడ్డు మీదుగా బంగారక్కపాలెం క్రాస్‌రోడ్డు వరకు కొనసాగింది.

(సూర్యప్రతినిధి, ఒంగోలు): కొత్తపేట వద్ద ప్రకాశం జిల్లాలో ప్రవేశించిన జగన్‌ను కందుకూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ తూమాటి మాధవరావు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగ జగన్ అక్కడ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం లింగసముద్రం మండల కేంద్రంతో పాటు రామకృష్ణాపురంలోను ఆయన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. గురువారం సాయంత్రంకు 1193.7 కి. మీ నడిచిన జగన్ ప్రకాశం జిల్లా రామకృష్ణాపురం వద్ద 1200 కి.మీటర్లు పూర్తి చేశారు. శుక్రవారం నాడు 13.4 కి. మీటర్లు ప్రజా సంకల్పయాత్ర జరిగి జగన్ 1207.1 కి. మీ యాత్రను పూర్తిచేశారు. గత ఏడాది నవంబర్ 6న జగన్ తన యాత్రను ప్రారంభించి వైఎస్సార్ కడప జిల్లా, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, నెల్లూరు జిల్లాలు ప్రజా సంకల్పయాత్రను పూర్తిచేసుకొని ప్రకాశం జిల్లాకు చేరుకున్నారు.

నెల్లూరు జిల్లాలో 20 రోజులు.. 266.5 కి.మీ

నెల్లూరు జిల్లాలో చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర శుక్రవారం ప్రకాశం జిల్లా సరిహద్దు ప్రాంతమైన కొత్తపేట వద్ద ముగిసి ప్రకాశం జిల్లా యాత్ర ప్రారంభమైయ్యింది. నెల్లూరు జిల్లాలో 20 రోజుల పాటు 266.5 కి. మి నటడిచిన వైఎస్ జగన్ 9 నియోజకవర్గాలు, 14 మండలాలు, 142 గ్రామాల్లో పర్యటించి 10 చోట్ల మిగతా 6లో



- పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో 'పరీక్షా పే చర్చా' పేరుతో మోడీ సూచనలు
- దేవతలను పూజించాలని విద్యార్థులకు పెద్దలు సూచిస్తారు
- విద్యార్థులకు ఆత్మవిశ్వాసం ఉండాలి
- మనసు, బుద్ధి, శరీరం, ఆత్మను ఏక తాటిపైకి తెస్తే ఏకాగ్రత సాధ్యం: ప్రధాని నరేంద్ర మోడీ

పరీక్షపై చర్చ

న్యూఢిల్లీ: విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో 'పరీక్షా పే చర్చా' పేరుతో శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడీ ఢిల్లీలోని తాల్కటోరా స్టేడియంలో విద్యార్థులతో చర్చా గోష్ఠి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. తనను ఓ స్నేహితుడిగా భావించి మాట్లాడవలసిందని మోడీ సూచించారు. పరీక్ష రాయడానికి కూర్చున్నప్పుడు విద్యార్థుల ధ్యాస అంతా పరీక్ష మీదే ఉండాలని సూచించారు. ఆత్మ విశ్వాసం ఉంటే ఎటువంటి కష్టం వచ్చినా సులభంగా అధిగమించగలరని మోడీ అన్నారు. ఏకాగ్రతతో చదువుకోవడానికి మంచి మార్గం యోగా అని, దీనిని కొంత మంది వ్యాయామం అంటారని, కానీ అది అన్నింటి కంటే ఎక్కువ అని తాను భావిస్తానని తెలిపారు. యోగా ద్వారా ఏకాగ్రతను పొందవచ్చని అన్నారు. మనసు, బుద్ధి, శరీరం, ఆత్మను ఏక తాటిపైకి తెస్తే ఏకాగ్రత సాధ్యమని చెప్పారు. తల్లిదండ్రులు తమ కోసం అన్నింటినీ త్యాగం చేస్తారనే మిగతా 6లో

అంతా ఇంతే!



2019 ఎన్నికల నాటికైనా రాజకీయ పరిజ్ఞానం పెంచుకుంటాడో లేడో...

చిత్తూరు జిల్లాలో విషాదం

డ్రెయినేజీలో పడి ఏడుగురు దుర్మరణం

- పలమనేరు సమీపంలోని శ్రీనివాస హేచరీస్‌లో ఘోరం
- డ్రెయినేజీ శుభ్రం చేసేందుకు దిగిన నలుగురు కార్మికులు
- విషవాయువులు పీల్చి అపస్మారక స్థితికి
- వారిని కాపాడేందుకు దిగిన మరో ముగ్గురు
- అంతా దుర్మరణం



చిత్తూరు, సూర్య ప్రతినిధి : చిత్తూరు జిల్లా పలమనేరు మండలంలోని మొరం గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. శ్రీవెంకటేశ్వర హేచరీస్‌లో భూగర్భ వ్యర్థాలను శుభ్రం చేస్తుండగా ఏడుగురు కార్మికులు ఊపిరాడక మృతి చెందారు. శుక్రవారం ఉదయం హేచరీస్ యాజమాన్యం ఆదేశాలతో కార్మికులు వ్యర్థాలను శుభ్రం చేసేందుకు డ్రెనేజీలోకి దిగారు. అందులోకి వచ్చే వ్యర్థాల్లో రసాయనాల కలవడంతో మొదట దిగిన నలుగురు కార్మికులు మిగతా 6లో

ఉగ్రవాదం క్షమార్హం కాదు

ఇరాన్ ప్రపంచ శాంతిని కోరుకుంటుంది

- ఉగ్రవాదానికి ఇస్లాం వ్యతిరేకం
- దౌత్య సంబంధాలతోనే పొరుగు దేశాల సమస్యలు పరిష్కారం
- కుతుబ్‌షాహి టూంబ్స్‌ను పరిశీలించిన రౌహానీ
- మక్కాలో ప్రత్యేక ప్రార్థనలు
- అనంతరం ప్రసంగించిన హసన్ రౌహానీ
- రెండురోజుల పర్యటన ముగించుకుని ఢిల్లీకి పయనం
- బేగంపేటలో వీడ్కోలు




6లో

కేంద్రం అవసరమైన నిధులివ్వలేదు

- హామీలు నెరవేర్చలేదు
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : శాఖాధిపతులు, కార్యదర్శులు, మంత్రులతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. ప్రాధాన్యక్రమంలో ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించుకుందని, కొన్ని శాఖల్లో తీసుకున్న నిర్ణయాలతో సానుకూల ఫలితాలొచ్చాయని ఆయన తెలిపారు. విద్యుత్ శాఖలో మంచి ఫలితాలు సాధించామని, పంచాయతీరాజ్ శాఖలో ఎన్నో పురస్కారాలు వచ్చాయని సీఎం వివరించారు. జల వనరుల శాఖ మంచి ఫలితాలు సాధించిందని, వర్షపాతం తక్కువగానే ఉన్నా విద్యుత్ వినియోగం బాగా తగ్గిందని, భూగర్భజలాలు పెంచుకోగలిగామన్నారు. ప్రకృతి విపత్తులను సమర్థంగా ఎదుర్కోగలిగామని, 7 లక్షల పంట సంజీవని ఫామ్‌పాండ్స్ తవ్వించామని, కొన్ని శాఖల్లో ఆశించిన పురోగతి కనిపించడం లేదని చంద్రబాబు చెప్పారు. 15 శాతం వృద్ధి సాధించాలన్నదే లక్ష్యమని, అన్ని శాఖల్లో సంస్కరణలు తీసుకొస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అవసరమైతే పాత చట్టాలు రద్దు చేసి కొత్త చట్టాలు తీసుకొస్తామని, కేంద్రం అవసరమైన నిధులివ్వలేదని, హామీలు నెరవేర్చలేదన్నారు. లక్ష్యాలకు అనుగుణంగా ఎంత నిధులు అవసరమో శాఖలు అంచనాలు సిద్ధం చేసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు.



ఎర్రజొన్నల కొనుగోళ్లపై నేడు ఉన్నతస్థాయి సమావేశం

- ఎర్రజొన్న రైతులకు గుర్తింపు కార్డులు
- రైతు ముసుగులోని దళారులపై కఠిన చర్యలు
- పొరుగురాష్ట్రాల నుంచి దిగుమతి కాకుండా కట్టడి
- ఎర్రజొన్న క్రయవిక్రయాల్లో అక్రమాలకు పాల్పడే అధికారులపై కఠిన చర్యలు
- మార్కెటింగ్ లో పరిశోధనా విభాగం ఏర్పాటు
- జలసౌధలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి హరీశ్ రావు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఎర్రజొన్నల సేకరణ వ్యవహారంపై తక్షణమే ఆర్మూరును సందర్శించాలని మార్కెటింగ్ మంత్రి హరీష్ రావు అధికారులను ఆదేశించారు. ఎర్రజొన్నల కొనుగోలుకు ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో అంతకు ముందు తీసుకోవలసిన చర్యలపై చర్చలకు గాను నేడు (శనివారం) ఆర్మూరును సందర్శించవలసిందిగా వ్యవసాయ, మార్కెటింగ్, మార్క్ ఫెడ్ అధికారులను కోరారు. నిజామాబాద్ జిల్లా కలెక్టర్ తో పాటు వ్యవసాయ కమిషనర్, మార్కెటింగ్ డైరెక్టర్, మార్క్‌ఫెడ్ ఉన్నతాధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. ఈ అంశంపై శుక్రవారం నాడు జలసౌధలో మంత్రి వివిధ శాఖల అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. ఎర్రజొన్న రైతులకు గుర్తింపు కార్డులను జారీ చేయాలని హరీష్ రావు ఆదేశించారు. వ్యవసాయ విస్తరణాధికారి, మార్కెటింగ్, రెవెన్యూ అధికారులతో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీ స్క్రూటినీ అనంతరం నిజమైన రైతుల నుంచి ఎర్రజొన్నలు కొనుగోలు చేయాలని హరీశ్ రావు ఆదేశించారు. ఎర్రజొన్న పండించిన అసలు రైతులకు మాత్రమే ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎకరానికి 12 క్వింటాళ్ళకు మించి ఎర్రజొన్నను మార్కెట్ కు తీసుకు వచ్చే వారిపై విజిలెన్సు నిఘా పెట్టాలని కోరారు. కొనుగోలు చేసిన సరకుకు డబ్బును రైతు ఎకౌంట్ లోనే జమ చేయాలని హరీష్ రావు ఆదేశించారు. ఒక్క పైసా కూడా దుర్వినియోగం కావడానికి వీలు లేదన్నారు. ఎర్రజొన్నల కొనుగోలుతో పాటు వాటిని నిల్వ చేయడం, ఎగుమతి చేయడం, అమ్మకాలు తదితర అంశాలపై ముందుగానే చర్యలు చేపట్టాలని అన్నారు. తెలంగాణ రైతులకు నష్టం జరగకుండా అన్నీ జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. కర్ణాటక వంటి పొరుగు రాష్ట్రం లో దాదాపు మూడున్నర లక్షల క్వింటాల్ల ఎర్రజొన్న నిల్వలు ఉన్నట్టు సమాచారం అందిందని, అక్కడ క్వింటాలు ధర రూ.1600 రూపాయలు ఉన్నందున అవి రాష్ట్రానికి దిగుమతి కావచ్చునని అన్నారు. వాటితో పాటు తెలంగాణ జిల్లాల్లో మరికొన్ని చోట్ల కోల్డ్ స్టోరేజ్ లలో గత సీజన్ నుంచి నిల్వ ఉంచిన సరకు కూడా పెద్దఎత్తున వచ్చే అవకాశం ఉందన్నారు. వాటన్నింటినీ అరికట్టాలని కోరారు. తెలంగాణ వెలుపలి నుంచి నిజామాబాద్ జిల్లాలోకి ఎర్రజొన్నలు రాకుండా కట్టడి చేయాలని హరీష్ రావు ఆదేశించారు. నిజామాబాద్ తో పాటు తూప్రాన్, మేడ్చెల్, రామాయంపేట వంటి చోట్ల కోల్డ్ స్టోరేజ్ లలో ఉన్న ఎర్రజొన్న నిల్వల వివరాలు సేకరించాలని కోరారు. మార్కెట్ లో ధర పెరిగినప్పుడు అమ్మేందుకు గాను కొందరు దళారులు కోల్డ్ స్టోరేజ్ లలో నిల్వచేసి ఉంటారని మంత్రి అభిప్రాయపడ్డారు. అటువంటి వ్యక్తుల కార్యకలాపాలపట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఇక ఎర్రజొన్న క్రయ,విక్రయాలలో అవకతవకలు, అక్రమాలకు పాల్పడే అధికారులు, సిబ్బందిపై కటిన చర్యలు తీసుకోవాలని హరీశ్ రావు ఆదేశించారు. మార్కెటింగ్ రంగంలో పరిశోధనా విభాగం ఏర్పాటు చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఇతర దేశాల్లో, మన దేశంలోని ఇతర రాష్ట్రాల్లో మార్కెటింగ్ రంగంలో అమలు చేస్తున్న కార్యక్రమాలు, కొత్తగా వస్తున్న ధోరణులపై ఎప్పటికప్పుడు మానిటర్ చేయడానికి ఇలాంటి రీసెర్చ్ వింగ్ అవసరమని ఆయన అన్నారు. వచ్చే ఏడాదికి తెలంగాణలో సాగునీటి వసతి అనూహ్యంగా పెరగనున్నందున దిగుబడిని కూడా ముందుగానే అంచనా వేయవలసి ఉంటుందన్నారు. ఆయా పంటల దిగుబడికి అనుగుణంగా మార్కెట్ సౌకర్యాలు, స్టోరేజ్ వసతి నెలకొల్పవలసి ఉన్నట్టు మంత్రి చెప్పారు. మార్కెటింగ్లో రీసెర్చ్ విభాగం నిరంతరం పరిశోధన, సమాచార సేకరణ, విశ్లేషణకు ఉపయోగపడుతుందన్నారు ముఖ్యంగా తెలంగాణ లో ఏ ప్రాంతంలో ఏ వాతావరణంలో ఎటువంటి పంటలు వేస్తున్నారు?దిగుబడి ఎంత వస్తున్నది ? మార్కెట్ లో ధరల పరిస్థితులు ఏమిటి ? వాటి ఎగుమతికి ఉన్న అవకాశాలు? ఆయా పంట ఉత్పత్తులకు వివిధ రాష్ట్రాల్లో, వివిధ దేశాల్లో ఎగుమతికి గల అవకాశాలపై పరిశోధన జరగాలని మంత్రి హరీశ్ రావు కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కమిషనర్ డాక్టర్ జగన్ మోహన్, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీ బాయి, హార్టికల్చర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

హరిబాబు చెప్పిందే మళ్లీ చెప్పారు



వెలగపూడి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : బీజేపీ నేత హరిబాబు చెప్పిందే మళ్లీ చెప్పారని మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. తిరుపతిలో వెంకన్న పాదాల సాక్షిగా ఢిల్లీని తలదన్నే రాజధాని నిర్మిస్తామని ప్రధాని మోడీ ప్రకటించారని ఈ సందర్భంగా గంటా గుర్తు చేశారు. హరిబాబు చెప్పిన ఐదు జాతీయ సంస్థలకు సంబంధించిన క్లాసులు, వివిధ యూనివర్సిటీలు, కాలేజీల్లో నిర్వహిస్తున్నామన్నారు. కర్నూలు ట్రిపుల్ ఐటీ క్లాసులు కాంచీపురంలో నిర్వహిస్తున్నామని, ఏడు జాతీయ విద్యా సంస్థలకు రూ.9,700 కోట్ల డీపీఆర్ ఇచ్చారని తెలిపారు. జాతీయ సంస్థల మౌలిక వసతులకు రూ.607 కోట్లు ఖర్చు చేశామని, కేంద్రం ఇచ్చిన నిధులు, వ్యయంపై శ్వేతపత్రాలు విడుదల చేస్తామని ఆయన చెప్పారు. 2014 నుంచి వచ్చిన నిధులపై 4 శ్వేత పత్రాలు విడుదల చేస్తామని, ఈ శ్వేత పత్రాలతోనైనా అందరి అనుమానాలు తీరిపోతాయని గంటా పేర్కొన్నారు. ప్రతిపక్ష నేత జగన్ పిలుపును చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని మంత్రి ఎద్దేవాచేశారు. జగన్ లాలూచీ రాజకీయాలు పక్కన పెట్టాలని, రాష్ట్ర ప్రయోజనాల కోసం మేం పోరాడుతుంటే వైసీపీ అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని మంత్రి గంటా శ్రీనివాసరావు దుయ్యబట్టారు.

మార్చి 5 నుంచి ఏపీ బడ్జెట్ సమావేశాలు

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : మార్చి 5 నుంచి ఏపీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. మార్చి 5న ఉభయసభలనుద్దేశించి గవర్నర్ నరసింహన్ ప్రసంగించనున్నారు. మార్చి 8న ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. సమావేశ ఏర్పాట్లను స్పీకర్ కోడెల శివప్రసాద్ రావు అధికారులతో కలిసి పరిశీలించనున్నారు. ప్రధాన ప్రతిపక్షమైన వైసీపీ గత అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్‌తో అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తున్నట్లు వైసీపీ తెలిపింది. మరి ఈ సమావేశాలకు వైసీపీ హాజరవుతుందో లేదో తెలియాల్సి ఉంది. ప్రతిపక్ష నేత జగన్ ప్రస్తుతం ప్రజాసంకల్ప యాత్ర పేరుతో పాదయాత్ర చేస్తున్న విషయం తెలిసిందే.

సీఎం కేసీఆర్ జన్మదినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

- జలవిహార్‌లో భారీగా ఏర్పాట్లు చేస్తున్న టీఆర్ఎస్ నాయకత్వం
- పాల్గొననున్న ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, హోమ్ మంత్రి నాయిని
- మంత్రి తలసాని పర్యవేక్షణలో ఘనంగా ఏర్పాట్లు పూర్తి
- కేసీఆర్‌పై రూపొందించిన పాటల ఆడియో, వీడియో సీడీ ఆవిష్కరించిన ఎంపీ కవిత



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని టీఆర్ఎస్ శ్రేణులు, మంత్రులు, నేతలు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. కేసీఆర్ జన్మదినోత్సవాల్ని అంగరంగవైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. హైదరాబాద్‌లోని జలవిహార్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినోత్సవ వేడుకలను మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పర్యవేక్షణలో నిర్వహించనున్నారు. ఈకార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి మహమూద్‌అలీ, హోంమంత్రినాయిని నర్సింహరెడ్డి, మంత్రి పద్మారావు, గ్రేటర్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ హన్మంతరావుతోపాటు మేయర్ రామ్మోహన్ పాల్గొననున్నారు. టీఆర్ఎస్ యూత్ వింగ్ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన్సోవాన్ని పురస్కరించుకుని రూపొందించిన ఆడియో, వీడియో పాటల ఆల్బమ్‌ను నిజామాబాద్ ఎంపీ కవిత ఆవిష్కరించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన అలుపెరగని పోరాటం, ప్రత్యేక రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ దిశగా తీసుకువెళ్తున్న కృషిని ప్రశంసిస్తూ సాగే గేయాలను అల్బమ్‌లో ఉన్నాయని యూత్‌వింగ్ నేతలు తెలిపారు.

ఆస్ట్రేలియా కేసీఆర్ జన్మదిన వేడుకలు

తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆస్ట్రేలియా లోని మెల్ బోర్నే, సిడ్నీ, కాన్‌బెర్రా , బ్రిస్బేన్ , అడిలైడ్ నగరాల్లో టీఆర్ఎస్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి కాసర్ల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. విక్టోరియా ఇంచార్జి సాయిరాం ఉప్పు ఆధ్వర్యంలో మెల్ బోర్న్ లో ఉదయం మురుగన్ టెంపుల్ లో కేసీఆర్ ఆయురారోగ్యాలకై ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం బ్రేబ్రూక్ లో జన్మదిన వేడుకలు, కార్యకర్తలు, అభిమానుల కోలాహలం మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాంగా టీఆర్ఎస్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి కాసర్ల మాట్లాడుతూ.. కేసీఆర్ గొప్పతనాన్ని, ఆస్ట్రేలియా నలుమూలాల మాత్రమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పడానికి తమ టీఆర్ఎస్ ఆస్ట్రేలియా సభ్యులు విశేషంగా కృషి చేస్తున్నారనీ తెలిపారు. తెలంగాణ పునర్ నిర్మాణంలో తమ వంతు సహాయ సహకారాలను అందించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఆ దిశలోనే ఇప్పటికే పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. దేశానికి వెన్నెముకైన రైతును రాజును చేసేందుకు సీఎం కేసీఆర్ అహర్నిశలు కష్టపడుతున్నారని ఆయన అన్నారు. దేశంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం ఒక అద్భుతమని, ఈ ప్రాజెక్ట్ ద్వారా తెలంగాణ బీళ్లన్ని, పాడి పంటలతో సస్యశ్యామలమయ్యే ఒక గొప్ప కార్యక్రమానికి సీఎం శ్రీకారం చుట్టడం గర్వంగా ఉందన్నారు. విక్టోరియా స్టేట్ ఇంచార్జి సాయిరాం ఉప్పు మాట్లాడుతూ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా చేయడానికి నడుం బిగించిన కేసీఆర్ ఉక్కు సంకల్పాన్ని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి పథకాలను సామాజిక మాధ్యమాల ద్వార ప్రపంచవ్యాప్తంగా వున్న తెలంగాణ బిడ్డలకు చేరే విధంగా టీఆర్ఎస్ ఆస్ట్రేలియా శాఖ కృషి చేస్తుందని తెలిపారు. నాడు తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపి, నేడు రాష్ట్రాన్ని ప్రగతిపథంలో తీసుకెళ్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.

సీఎం చంద్రబాబుతో చైర్మన్‌ల భేటీ



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సమావేశమైన అర్బన్ డెవలప్మెంట్ అథారిటి చైర్మన్లు. తాము ఇటీవల సిటీ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నవి ముంబై, అహ్మదాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, హర్యానా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, పంచకుల. గ్రేటర్ నోయిడా ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ అథారిటీ నోయిడా, జైపూర్ డెవలప్మెంట్ అథారిటీ లలో జరిపిన స్టడీ టూర్ వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు. ఆయా ప్రాంతాల్లో అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను పరిశీలించామని, వాటిలో కొన్ని ఉత్తమ పద్ధతులను ఇక్కడ అమలు చేసేందుకు ప్రయత్నిస్తామని సీఎంకు తెలిపారు. స్టడీ టూర్ అనుభవంతో మరింత మెరుగ్గా పని చేయాలని, ఉత్తమ పద్ధతుల్లో అభివృద్ధి పనులు చేపట్టి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో ఆస్తులను పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రతీ అథారిటీ ఆర్ధికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు కృషి చేయాలని, అందుకోసం నెల రోజుల్లో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్దంచేసుకుని రావాలని చెప్పారు. కార్యక్రమంలో పురపాలక శాఖా మంత్రి పి నారాయణ పాల్గొన్నారు.

చెవిలో పువ్వుతో నిరసన

తిరుపతిలోని తారకరామ స్టేడియం వద్దఎంపీ శివప్రసాద్ నిరసన



తిరుపతి,సూర్యబ్యూరో: ఏపీకి ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చకపోవడంపై టీడీపీ నేతలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ఈ నేపథ్యంలో టీడీపీ ఎంపీ శివ ప్రసాద్ చెవిలో పువ్వు పెట్టుకుని నిరసన వ్యక్తం చేశారు.ఎంపీ మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రచారం నిమిత్తం తిరుపతి లోని తారకరామ స్టేడియానికి వచ్చిన నరేంద్రమోదీ ఏపీకి పలు హామీలు గుప్పించిన విషయాన్ని శివప్రసాద్ ప్రస్తావించారు. ఇదే స్టేడియం వద్ద శివ ప్రసాద్ తన చెవిలో పువ్వు పెట్టుకుని నిరసన తెలిపారు. ఏపీకి ఇచ్చిన హామీలను మోదీ పట్టించుకోవడం లేదని, హామీలు అమలు చేయకపోతే పుట్టగతులుండవంటూ ఆయన మండిపడ్డారు.

ఏపీకి కేంద్రం చేసిన సాయాన్ని గుర్తించాలి

- టీడీపీ, వైసీపీ ఏమి చేస్తాయో చూద్దాం
- ఏపీ, కేంద్ర ప్రభుత్వాలు కలిసి పని చేయడం వల్లే అభివృద్ధి
- నాలుగేళ్లలోనే సంస్థలను ఏర్పాటు చేశాం
- ఏపీకి ఇంకా సాయం కావాలంటే కేంద్రాన్ని అడుగుదాం
- బీజేపీ ఏపీ అధ్యక్షుడు, ఎంపీ హరిబాబు



ఢిల్లీ,సూర్యబ్యూరో: ఏపీ విభజనచట్టం 2014 అమలు చేయడంలో కేంద్రం చిత్తశుద్ధితో పని చేస్తోందని ఎంపీ హరిబాబు చెప్పారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన హరిబాబు 10 ఏళ్ళ లోపు ఏపీ చట్టం 2014 అమలు చేయాలని ఉన్నప్పటికీ కేంద్రం మాత్రం నాలుగేళ్లలో ఏపీ అభివృద్ధికి కృషి చేసిందన్నారు. ఏపీ విభజన చట్టం 2014లో ఆరు అంశాలను పరిశీలించాలని కేంద్రం సూచించిందని, ఏపీ అభివృద్ధికి కేంద్రం కృషి చేస్తోందని ఆయన చెప్పారు. కేంద్రం రాష్ట్రానికి ఏమి ఇచ్చిందో యదార్థంగా ఒప్పుకోవాలని, ఏపీ ప్రభుత్వానికి హరిబాబు విజ్ఞప్తి చేశారు. ప్రజలు యదార్థాలు తెలుసుకోవాలని ఇంకా కేంద్రం నుంచి కావాలంటే అడుగుదామని చెప్పారు. అలాగే ఏపీ సర్కారు కేంద్రంతో సహకరించకుంటే ఏపీ అభివృద్ధి సాధ్యం అవుతుందా అని ఆయన ప్రశ్నించారు. ఏపీలో అభివృద్ధి సాధ్యమైందంటే ఆ ఘనత కేంద్రానిదేనని ఆయన చెప్పారు. కేంద్రం ఏపీకి చేసిన సహాయాన్ని ప్రజలు గుర్తించాలని, టీడీపీ, వైసీపీ ఏం చేస్తాయో చూద్దామని, బీజేపీ రాజకీయంగా అన్ని నిర్ణయాలకు సిద్ధంగా ఉందని హరిబాబు ఉద్ఘాటించారు

ఏ కొత్త రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చే అవకాశం లేదని, అందుకే, ఏపీకి ప్రత్యేక ప్యాకేజ్ ని ప్రకటించడం జరిగిందని హరిబాబు అన్నారు. ఏపీ రాష్ట్రం ఏర్పడిన తొలి ఏడాదిలోనే దూరదర్శన్ కేంద్రం మంజూరు చేశామని, నాటి ప్రధాని హామీ మేరకే ప్రత్యేక ఆర్థిక వెసులుబాటు కల్పిస్తామని, విభజన హామీ ప్రకారం చాలా హామీలు నెరవేర్చామని అన్నారు. పదేళ్లలో ఏర్పాటు చేయాల్సిన సంస్థలను నాలుగేళ్లలో ఏర్పాటు చేశామని చెప్పా రు. ఈరోజున ఏపీ ఆర్థిక వ్యవస్థ శరవేగంగా ముం దుకువెళ్లడానికి, వృద్ధి రేటు రెండంకెల స్థాయిని చేరుకోవడానికి కారణం కేంద్ర సహకారమేనని అన్నారు. ఏపీకి ఇంకా సాయం కావాలంటే కేంద్రాన్ని అడుగుదామని, మంచి ప్రాజెక్టులు ఏపీకి వచ్చేందుకు కృషి చేద్దామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ సమన్వయంతో ముందుకు వెళితేనే ఏపీ ప్రయోజనాలు పరిరక్షించబడతాయని సూచించారు.

'ఢిల్లీలో జిందాబాద్ రాష్ట్రంలో నాటకాలు'



తిరుపతి,సూర్యబ్యూరో: ఢిల్లీలో జిందాబాద్ అనడం, రాష్ట్రంలో నాటకాలాడటం వైసీపీ అధినేత జగన్ కు అలవాటైపోయిందని ఏపీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శలు చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో మంత్రి మాట్లాడుతూ జగన్ తన మీడియా లో కేంద్ర బడ్జెట్ ను మహాభారతంతో పోల్చారని, రాష్ట్రంలో నాటకాలాడుతూ జనాన్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ ప్రస్థానమంతా కేసులు, అరెస్టులు, వాయిదాలతో సరిపోతోందని, ఆయన ఆర్థిక నేరాలు, వాటి పరిణామాలపై పరిశోధన జరగాల్సి ఉందని అన్నారు. ఏపీకి ఇచ్చిన హామీల సాధన విషయంలో మిత్రపక్షమైనా తాము రాజీపడే ప్రసక్తే లేదని సోమిరెడ్డి మరోమారు స్పష్టం చేశారు.రాష్ట్ర అభివృద్ధి కోసం రాజీ పడే ప్రసక్తి లేదని ఆయన తెలిపారు.

చివరి త్రైమాసికంలోనే అదనపు బడ్జెట్

ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు



వెలగపూడి, సూర్య సచివాలయ ప్రతినిధి : ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో అదనపు బడ్జెట్ అడగవద్దని, ముఖ్యమైన ప్రాజెక్టులు ఏమైనా ఉంటే బడ్జెట్ లోనే పెట్టుకోవాలని, అదనపు బడ్జెట్ కావాలంటే చివరి త్రైమాసికంలోనే ఇస్తామని ఆర్థిక మంత్రి యనమ రామకఎష్ణుడు అధికారులకు స్పష్టం చేశారు. సచివాలయం 2వ బ్లాక్ మొదటి అంతస్తులోని సమావేశ మందిరంలో శుక్రవారం వివిధ శాఖల బడ్జెట్ ప్రతిపాదనలను మంత్రి సమీక్షించారు. ఆయా శాఖలకు కేటాయించిన నిధులను అవసరాన్ని బట్టి ఇతర పథకాలు, ప్రాజెక్టులకు వినియోగించుకునే వెసులుబాటు ఇచ్చామన్నారు. అయితే స్థిరాస్తులకు కేటాయించిన నిధులను రెవెన్యూ ఖర్చులకు మళ్లించకూడదని ఆదేశించారు. వచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో స్థిరాస్థి ఖర్చులు పెంచుతామని చెప్పారు. కేటాయించిన నిధులు ఖర్చు చేసిన తరువాత మాత్రమే అదనపు నిధులు అడగాలన్నారు. ప్రతి శాఖ ముఖ్యమంత్రి హామీలను, ఇంటింటికి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులకు సంబంధించిన పనులను తప్పనిసరిగా పూర్తి చేయాలని, అందుకు అవసరమైన నిధులను ఇస్తామని చెప్పారు. ఈ పనులు పంచాయతీరాజ్ శాఖలో ఎక్కువగా ఉంటాయని, ఇది చాలా ముఖ్యమైన శాఖని పేర్కొన్నారు. రోడ్లు, త్రాగునీరు, భూగర్భ మురుగునీటిపారుదల పనులను పూర్తి చేయాలని చెప్పారు. పంచాయతీలు, మున్సిపాలిటీలలో అప్పటికి ఉన్న జనాభా ప్రాతిపదికన నీటి పథకాలను రూపొందిస్తారని, జనాభా పెరిగిన తరువాత ఆ పథకాలు సరిపోవన్నారు. అవి పాతబడిపోయి ప్రస్తుత అవసరాలను తీర్చలేవని చెప్పారు. అందువల్ల భవిష్యత్ అవసరాలను దఎష్టిలోపెట్టుకొని పథకాలను చేపట్టాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించే పథకాలకు నిష్పత్తి ప్రకారం ఎంత ఖర్చయినా నిధులు విడుదల చేస్తామని చెప్పారు. మానవాభివఎద్ధి కార్యక్రమంలో భాగంగా గ్రామీణుల ఆరోగ్యం మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో, గిరిజన ప్రాంతాల్లో వైద్యులు అందుబాటులో ఉంచే ఏర్పాటు చేయాలన్నారు. డాక్టర్ పోస్టులను త్వరగా భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. గ్రామ పంచాయతీలలో 80 శాతం సిసి రోడ్లు పూర్తయినట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివఎద్ధి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యునికేషన్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. ఇందుకు రూ.430 కోట్లు ఖర్చయినట్లు తెలిపారు.

రోడ్లకు ప్రాధాన్యత ఇవ్వాలన్నది ముఖ్యమంత్రి ఆలోచనన్నారు. నివాస ప్రాంతాలకు మెటల్ రోడ్లు వేసినట్లు తెలిపారు. నీటి పథకాలను భవిష్యత్ ని దఎష్టిలో పెట్టుకొని 25 ఏళ్ల వరకు పెరిగే జనాభా అవసరాలను దఎష్టిలోపెట్టుకొని రూపొందిస్తున్నాట్లు వివరించారు. ఐటీ విభాగంలో వచ్చే ఏడాది కొత్త ప్రాజెక్టులు చేపడుతున్నామని, అలాగే జీఎస్టీ, విద్యుత్, ఉత్పత్తి ఇన్సెంటివ్స్ వంటి రాయితీలు ఇవ్వవలసి ఉన్నందున అదనపు నిధులు కేటాయించాలని మంత్రి కోరారు. ఫాన్స్ కాన్ వంటి అయిదు అంతర్జాతీయ సంస్థలు రానున్నట్లు తెలిపారు. తిరుపతిలో ఐటీ పార్కు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తద్వారా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని లోకేష్ చెప్పారు. వైద్య ఆరోగ్య సేవలు ప్రజలందరికీ అందుబాటులో ఉన్నట్లు ఆ శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ చెప్పారు. ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. తాము చేపట్టిన ప్రాజెక్టుల ద్వారా ఖరీఫ్ లో కోటి ఎకరాలకు నీరందించినట్లు జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు చెప్పారు. రాయలసీమకు 160 టీఎంసీలు, కొత్త ఆయకట్టు 70 వేల ఎకరాలకు 40 టీఎంసీల నీరుల నీరందించినట్లు వివరించారు. శ్రీకాకుళం జిల్లాలో మొట్టమొదటిసారిగా రబీపంట వేశారని తెలిపారు. చెరువులు కూడా నింపినట్లు మంత్రి చెప్పారు. ఎన్టీఆర్ సుజల పథకానికి, లెడ్ బల్బులకు నిధులు పెంచమని పంచాతీరాజ్ శాఖ అధికారులు కోరారు. వచ్చే నవంబర్ నాటికి రాష్ట్రంలోని వీధి బల్బులు అన్నీ ఆన్ లైన్ కు ఎక్కుతాయని, అలాగే విద్యుత్ కనెక్షన్లు కూడా కంప్యూటరైజేషన్ అయిపోతాయని, మాన్యువల్ ఏమీ ఉండదని వివరించారు. ఎండీఓల వాహనాలకు నిధులు ఇవ్వాలని కోరారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో 25వేల బోర్లకు బడ్జెట్ లో నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఐటి, ఎలక్ట్రానిక్ పాలసీలతోపాటు సైబర్, డీటీపీ వంటి కొత్త పాలసీలు ప్రకటించామని, ఈ-ప్రగతి, స్టార్ట్ అప్ కంపెనీలు, మౌలిక వసతులు, సబ్సిడీలు తదితరాలకు అవసరం ఉన్నందున తమ శాఖకు ఎక్కువ నిధులు కేటాయించాలని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, కమ్యునికేషన్స్ ముఖ్య కార్యదర్శి కె.విజయానంద్ కోరారు. మేజర్ కంపెనీలు అనేకం వస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు ప్రత్యక్షంగా 42 మందికి ఉపాధి కల్పించినట్లు చెప్పారు. వచ్చే ఏడాది కోటి మందికి డిజిటల్ లిటరేచర్ పై అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.

ఎంఎంఆర్ వ్యాక్సిన్ వేయడం దేశంలో మన రాష్ట్రం 4వ ర్యాంకులో ఉన్నట్లు వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో కూడా 24 గంటలు వైద్య సేవలతోపాటు బైక్ అంబులెన్స్ కూడా అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. ఐటిడీఏ అధికారులు ప్రతివారం తనిఖీలు చేస్తుంటారని చెప్పారు. డయాలసిస్ కేంద్రాలు మరో 14 ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అవుట్ పేషెంట్ల సంఖ్య పెరిగిందని, మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ ఆస్పత్రులలో సహజ ప్రసవాలు బాగా పెరిగాయన్నారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్యసేవలను నీతి అయోగ్ కూడా ప్రశంసించినట్లు చెప్పారు. డాక్టర్ పోస్టుల భర్తీకి డాక్టర్లు ఎవరూ ముందుకు రావడంలేదని తెలిపారు. ప్రస్తుతం పోస్టుల భర్తీ బాధ్యత ఏపీపీఎస్సీకి అప్పగించాలని చెప్పారు. నిధుల మంజూరు, బిల్లుల చెల్లింపుల విషయంలో ఆర్థిక సహకరించాలని ఆమె కోరారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి రావలసిన నిధులు, నరేగా, ఇతర కేంద్ర ప్రభుత్వ నిధులు, నాబార్డ్ రుణాలు, వెనుకబడిన ప్రాంతాల గ్రాంట్, బీమా, 104 ఉద్యోగుల జీతాలు, మహాప్రస్థానం పథకం, తెలుగు గంగ తదితర అంశాలు కూడా చర్చకు వచ్చాయి. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎం.రవిచంద్ర, పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి కె.ఎస్. జవహర్‌రెడ్డి, జలవనరుల శాఖ కార్యదర్శి శశిభూషణ్ కుమార్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ బి.రామాంజనేయులు, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శులు కెవివి సత్యనారాయణ, హేమా మునివెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో పిల్లిలా మాట్లాడుతున్న సీఎం కేసీఆర్

మండలి విపక్ష నేత షబ్బీర్ అలీ



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తెలంగాణకు రూ. 40 వేల కోట్లు కావాలని హైదరాబాద్‌లో పేర్కొనే ముఖ్యమంత్రి కేసీఆర్, ఢిల్లీలో మాత్రం రూ.450 కోట్లు మాత్రమే అడుగుతారని మండలి విపక్షనేత షబ్బీర్ అలీ ఎద్దేవా చేశారు. కేసీఆర్ హైదరాబాద్‌లో పులిలా, ఢిల్లీలో పిల్లిలా మారిపోతున్నారంటూ అప హాస్యం చేశారు. గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ తన ఢిల్లీ టూర్‌లో తెలంగాణ విభజన హామీలు, రైతుల కు మద్దతు ధర, నష్టపరిహారం తదితర విషయాలపై మాట్లాడి రావాలని సూచిం చారు. ప్రధాని మోదీని చూస్తే కేసీఆర్ భయపడిపోతున్నారని అన్నారు. కంది రైతులకు కర్ణాటక బోనస్ ఇస్తుంటే, మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణలో కేసీ ఆర్ ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ప్రశ్నించారు.కందులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. ఎర్రజొన్న రైతులకు ప్రభుత్వం బోనస్ ప్రకటించి ఆదుకోవాలన్నారు. ఎర్ర జొన్న రైతులు ఆందోళన చేస్తుంటే, టీఆర్ఎస్ కాంగ్రెస్‌పై బురద జల్లడం మానుకోవాలని సూచించారు. గతంలో చెప్పిన బాబా రామ్ దేవ్ పసుపు ఫ్యాక్టరీ ఏమైందని సూటిగా ఎంపీ కవితను షబ్బీర్‌అలీ ప్రశ్నించారు. ఎస్టీ, మైనార్టీ బిల్లులను కేసీఆర్, ఢిల్లీకే పంపలేదని తమకు అనుమానం కల్గుతుందని వ్యాఖ్యానించారు. ఏపీ ఎంపీలు రాష్ట్రం కోసం పోరాడుతుంటే టీఆర్ఎస్ఎంపీలు మౌనంగా ఉండటం దారుణమన్నారు. టీఆర్ఎస్ ఎంపీలు దద్దమ్మల్లా మారిపోయారని విమర్శించారు.

నేరెళ్ల ఘటన బాధ్యులపై చర్యలు తీసుకోండి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: నేరెళ్ల ఘటనలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ వామపక్షాలు, తెలంగాణ ఐకాస చైర్మన్ కోదండరాం ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డిని కలిసింది. మంత్రుల నివాస ప్రాంగణంలో జరిగిన సమావేశంలో నేరెళ్ల బాధితుల కష్టాలను హోంమంత్రికి వివరించారు. నేరెళ్ల ఇసుక మాఫియా ఆగడాలను అడ్డుకున్న వారిపై పోలీసులు అత్యంత దారుణంగా వ్యవహరించారని, పోలీసులు దళితులను కులం పేరుతో దూషించారని తెలిపారు. ఇసుక అక్రమాలను అడ్డుకున్న యువకులను పోలీసులు విచక్షణారహితంగా హింసించారని హోం మంత్రికి చెప్పారు. ఈ సందర్భంగా సీపీఐ, తెలంగాణ ఐకాస, తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో హోంమంత్రికి వినతిపత్రం ఇచ్చారు. రాష్ట్రపతి, గవర్నర్, డీజీపీకి ఫిర్యాదు చేసినా నేరెళ్ల బాధితులకు న్యాయం జరుగలేదని, ఎస్పీపై ఇప్పటికి చర్యలు తీసుకోలేదన్నారు.

తీవ్రంగా గాయపడ్డ బాధితులకు ప్రభుత్వ ఉద్యోగం, ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ప్రతినిధులు చెప్పిన సమస్యలను సావధానంగా విన్న హోంమంత్రి సానుకూలంగా స్పందించినట్లు కోదండరాం చెప్పారు. ఈ విషయాలను ముఖ్యమంత్రి, దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

రియల్‌టైమ్‌తో సమస్యల పరిష్కారం

- సర్టిఫికెట్ లెస్ గవర్నెన్స్‌కు ప్రయత్నం
- రిలయన్స్ గ్రూప్ ప్రతినిధులతో లోకేష్ భేటీ

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : రిలయన్స్ గ్రూప్ ప్రతినిధులతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఏపీలో రియల్ టైం గవర్నెన్స్ గురించి లోకేష్ ఈ సమావేశంలో వివరించారు. సర్టిఫికెట్ లెస్ గవర్నెన్స్ తీసుకురావడమే లక్ష్యమన్నారు. రియల్ టైం గవర్నెన్స్ ద్వారా ప్రజల సమస్యలను రియల్ టైంలో తెలుసుకొని పరిష్కరిస్తున్నామన్నారు. దక్షిణాది రాష్ట్రాలతో పోల్చితే ఏపీ తలసరి ఆదాయం తక్కువని, 15 శాతం వృద్ధి సాధించడమే లక్ష్యమని ఆయన చెప్పారు. ఇంటర్నెట్ సదుపాయం ప్రాథమిక హక్కుగా మారబోతుందని లోకేష్ అన్నారు. సచివాలయంలో రియల్ టైం గవర్నెన్స్ సెంటర్ లో రిలయన్స్ గ్రూప్ ప్రతినిధులతో మంత్రి నారా లోకేష్ శుక్రవారం భేటీ అయ్యారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న రియల్ టైం గవర్నెన్స్ గురించి మంత్రి నారా లోకేష్ వివరించారు. సర్టిఫికెట్ లెస్ గవర్నెన్స్ తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని, రియల్ టైం గవర్నెన్స్ ద్వారా ప్రజల సమస్యలను రియల్ టైం లో తెలుసుకుని పరిష్కరిస్తున్నామని, మిగిలిన దక్షిణాది రాష్ట్రాలతో పోల్చుకుంటే ఆంధ్రప్రదేశ్‌లో తలసరి ఆదాయం తక్కువగా ఉందన్నారు. సమస్యలను అధిగమించి 15 శాతం వృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ 2022 నాటికి దేశంలో అభివృద్ధి చెందిన మొదటి మూడు రాష్ట్రాల్లో ఒక్కటి గానూ,2029 దేశంలో నెంబర్ వన్ స్థానంలోనూ, 2050 కి ప్రపంచంతోనూ పోటీ పడాలి అని లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నామన్నారు. దీని కోసం 7 మిషన్స్, 5 గ్రిడ్స్ ఏర్పాటు చేసుకొని పనిచేస్తున్నాం ప్రజలకు ఇంటర్నెట్ సదుపాయం ప్రాథమిక హక్కుగా మారబోతుందన్నారు. ఫైబర్ గ్రిడ్ ఏర్పాటు చేసాం.149 రూపాయిలకే వైఫై,ఇంటర్నెట్,టెలివిజన్ అందిస్తున్నామని నారా లోకేష్ చెప్పారు. మీ రియల్ టైం గవర్నెన్స్ సెంటర్,మీరు అమలు చేస్తున్న రియల్ టైం గవర్నెన్స్ మా అధినేత ముఖేష్ అంబానీని ఎంతగానో ఆకట్టుకుందని, రియల్ టైం గవర్నెన్స్ నుండి నేర్చుకోవాల్సింది ఎంతో ఉందని మమ్మల్ని సెంటర్ చూడమని పంపారని రిలయన్స్ గ్రూప్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్‌కు వివరించారు. సచివాలయంలో ఉపాధిహామీ పథకం, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్,ఎల్ఈడి లైట్లు,గ్రామీణ నీటి సరఫరా పై కలెక్టర్లతో మంత్రి నారా లోకేష్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర విభజన తరువాత లోటు బడ్జెట్ తో సహా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని, మన గ్రామాలను అభివృద్ధి చేసుకోవడానికి మనకు ఉన్న ఒకే ఒక అస్త్రం ఉపాధి హామీ పథకమన్నారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా ఈ సంవత్సరం 24 కోట్ల పనిదినాలు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గనిర్దేశం చేసారన్నారు. 18 కోట్ల 40 లక్షల పని దినాలు ఇప్పటి వరకూ పూర్తి చేశామని, ఇంకా 5 కోట్ల 60 లక్షల పనిదినాలు ఉపాధి కల్పించాలని, గత రెండు నెలలుగా కొన్ని జిల్లాలో పెర్ఫార్మెన్స్ కొంత తగ్గిందని, ఈ సంవత్సరానికి 45 రోజులు మాత్రమే మిగిలాయన్నారు. ఈ 45 రోజుల్లో ప్రతి రోజు 13 లక్షల పని దినాలు టార్గెట్‌గా పెట్టుకొని పని చేయాలని సూచించారు. వేతనదారుల సగటు వేతనం పెరిగేలా అన్ని జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని, అనంతపురం, కడప, కర్నూలు, నెల్లూరు, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల పనితీరు మెరుగుపర్చుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న వెయ్యికి పైగా ఫీల్డ్ అసిస్టెంట్ల నియామకం వచ్చే వారం రోజుల్లో పూర్తి చేయాలని, కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన వేతన బకాయిలు మరో వారం రోజుల్లో వస్తాయి.కేంద్ర మంత్రి తోమర్ తో మాట్లాడినప్పుడు మరో వారం రోజుల్లో నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారన్నారు. మెటీరియల్ బకాయిలు కూడా మరో నాలుగు రోజుల్లో రాబోతున్నాయని, ఈ 45 రోజులు అధికారులు ఫీల్డ్ లోనే ఉండాలని, కొన్ని జిల్లాల్లో ఫార్మపాండ్స్, వర్మి కంపోస్ట్ కేంద్రాల నిర్మాణం అనుకున్నంత వేగంగా జరగడం లేదన్నారు. పనుల వేగాన్ని పెంచాలని, వివిధ విభాగాల్లో టార్గెట్లు ఇచ్చామని, దీనికి అందరూ అంగీకరించారని లోకేష్ తెలిపారు. టార్గెట్లు ఎవరికి వారు తగ్గించుకునే అవకాశం లేదనిచ ముందుగా ఇచ్చిన టార్గెట్లు సాధించే లక్ష్యంతో పని చేయాలన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు ప్రారంభించిన అన్ని గ్రామాల పై ప్రత్యేక దృష్టి పెట్ట పనులను తక్షణమే పూర్తి చేయాలని, వేసవిలో తాగునీటి సరఫరా,ట్యాంకర్ల పర్యవేక్షణ కోసం అధునాతన టెక్నాలజీతో యాప్ సిద్ధం చేసినట్లు వివరించారు. అన్ని జిల్లాలో నీటి సరఫరాను పర్యవేక్షించబోతున్నామని చెప్పారు. గ్రామీణ గృహ నిర్మాణం పథకం కోసం ఉపాధి హామీ పథకం ద్వారా ఇవ్వాల్సిన 61 కోట్ల రూపాయిల బకాయిలను తక్షణమే విడుదల చేస్తామని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ జవహర్ రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ రామాంజనేయులు, కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు ఛాంబర్‌లో జరిగిన ప్రీ బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్,ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఐటి, ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం అభివృద్ధి కోసం తీసుకొచ్చిన పాలసీలు, రాయితీలు, కల్పిస్తున్న సబ్సిడీలు, రాష్ట్రా నికి రావడానికి అంగీకారం తెలిపిన కంపెనీల వివరాలు, ఈ ప్రగతి ప్రాజెక్ట్, స్టార్ట్ అప్ ఫండ్,కావాల్సిన నిధుల గురించి ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు, ఆర్థిక శాఖ అధికారులకు మంత్రి నారా లోకేష్ వివరించారు.



ఎన్నారై పాలసీ ప్రకటనలో టీఆర్ఎస్ సర్కార్ జాప్యం

హైదరాబాద్, మేజర్‌న్యూస్ నాలుగేళ్లు కావస్తున్నా టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నారై పాలసీ ప్రకటించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని టీపీసీసీ ఎన్నారై సెల్ సభ్యులు విమర్శించారు. 2014 ఎన్నికల సమయంలో ఎన్నారైలకు అరచేతిలో వైకుంఠాన్ని చూపి నేడు ఎన్నారై లను పట్టించుకోవడం లేదని ఒక ప్రకటనలో ఆరోపించారు. 2016 జులైలో అట్టహాసంగా, విస్తృతస్థాయి సమావేశం నిర్వహించి ఎన్నారై పాలసీపై ఆశలు రేకెత్తించి రెండు ఏళ్ల వరకు కోల్డ్ స్టోరేజీ పడేశారని మండిపడ్డారు. టీపీసీసీ అడ్వైజరీ మెంబర్ గంగసాని ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నారై మంత్రి కేటీఆర్ తెలంగాణ సాకారం చేసిన కాంగ్రెస్‌ను లోఫర్ అనడం హాస్యాస్పదంగా ఉందని మండిపడ్డారు. నాలుగేళ్లయినా ఎన్నారై పాలసీ ప్రకటించకుండా విదేశీ పర్యటనలు చేస్తున్న మంత్రి కేటీఆర్ జోకర్‌గా మాదిరిగా వ్యవహరిస్తున్నారని ఆయన అభివర్ణించారు. ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ కార్యదర్శి ,టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ గంప వేణుగోపాల్ మాట్లాడుతూ వలస బాధితులు ఏజెంట్ల చేతిలో మోసపోవడాన్ని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఎన్నారై సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, ఎన్నారై సెల్ కో-కన్వీనర్ సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ పార్లమెంటులో తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ పై అవమానకరీతిలో మాట్లాడిన ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నేడు కాంగ్రెస్‌ను విమర్శించడం తగదని అన్నారు. దళితులకు అధికారం కట్టబెడుతానని చెప్పి, తామే అధికారాన్ని అనుభవిస్తున్న కేసీఆర్ కుటుంబాన్ని చూసి ప్రజలు అస్యహించుకుంటున్నారన్నారు. బీసీలకు రాజ్యాధికారం అందకుండా గొర్లు, బర్లు అని మాయపుచ్చడం కుట్రలో భాగమేనని ఆరోపించారు. ఎన్నారై సెల్ కో-కన్వీనర్ చిట్టెం అచ్యుత రెడ్డి మాట్లాడుతూ ఎన్నారై పాలసీ ప్రకటించక పోవడం వల్ల గల్ఫ్ ఎన్నారైలు ఎన్నో అవస్థలు పడుతున్నారని, నారాయణపేటకు సంబంధించి ఓ గల్ఫ్ ఎన్నారై సౌదీలో చనిపోయి 15 రోజులైనా పార్థీవ దేహాన్ని తీసుకురావడంలో ప్రభుత్వం చొరవ తీసుకోలేదని విమర్శించారు. కోర్ సభ్యులు బాలకృష్ణా రెడ్డి మాట్లాడుతూ ఎన్నారై మంత్రి కేటీఆర్ ట్విటర్ పిట్ట అని ఎద్దేవా చేశారు. కబుర్లు ఆపి తక్షణమే ఎన్నారై పాలసీ ప్రకటించి గల్ఫ్ ఎన్నారైలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కోర్ సభ్యులు జి.నర్సింహా రెడ్డి మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ విదేశీ పర్యటనపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కల్తీ సరఫరాలపై కఠిన చర్యలు తప్పవు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: కల్తీ ఆహార పదార్థాలను సరఫరా చేస్తే సహించేది లేదని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డా.లక్ష్మారెడ్డి హెచ్చరించారు. కల్తీ నివారణలో భాగంగా ఆయన శుక్రవారం హైదరాబాద్‌లోని పలు హోటళ్లలో తనిఖీలు నిర్వహించారు. నారాయణగూడ, వైఎంసీఏ ప్రాంతాల్లోని పలు హోటళ్లు, బేకరీలు, టిఫిన్ సెంటర్‌లు, కిరాణా దుకాణాల్లో తనిఖీలు చేశారు. ఆహార పదార్థాలు, నూనెలు, మంచినీళ్లను మంత్రి పరిశీలించారు. వంటగదులు, వాడే వస్తువులు, పారిశుద్ధ్యం వంటి అంశాలు అహార పదార్థాల్లో వాడుతున్న రంగులను తనిఖీ చేశారు. ఫుడ్‌సేఫ్టీ వాహనంలో మంత్రి వీటిని ఆహార పరిక్ష చేయించారు. పలు హోటళ్లలో కల్తీ ఆహారం గుర్తించారు. ఆయా హోటళ్ల యజమానులకు లక్ష్మారెడ్డి కౌన్సెలింగ్ నిర్వహించారు. మరోసారి కల్తీ వస్తువులు ఉపయోగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కల్తీ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, కల్తీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పవన్‌కు తెలంగాణ ప్రజల సమస్యలు పట్టావ?



హైదరాబాద్, మేజర్‌న్యూస్: సినీ నటుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పట్టావా అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం గాంధీ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పవన్‌కు పోలవరం ముంపు కనబడటం లేదా ?, పవన్ ఏర్పాటు చేసిన ఫ్యాక్ట్స్ ఫైండింగ్ కమిటీకి తెలంగాణకు ఇచ్చిన హామీలు కనబడవా? అని ప్రశ్నించారు. పార్లమెంటులో జై ఆంధ్ర అన్న ఎంపీ కవితకు తెలంగాణ విభజన హామీలు గుర్తుకురాలేదా అని నిలదీశారు . ఎర్రజొన్న, పసుపు, చిల్లి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఢిల్లీ టూర్ కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుందని సుధాకర్‌రెడ్డి విమర్శించారు. బయ్యారం ఉక్కు, పోలవరం ముంపుపై మాట్లాడడం మానేసి, కేంద్రం నుంచి రావాల్సిన బకాయిలను సాధించడంలో కేసీఆర్ విఫలమయ్యారని విమర్శించారు. కేసీఆర్ రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెడుతున్నారని సుధాకర్‌రెడ్డి ధ్వజమెత్తారు.

ఎర్రజొన్న రైతులకు టీఆర్ఎస్ అండ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: గతంలో ఎర్రజొన్న రైతుల సమస్యలను ఎవరూ పట్టించుకోలేదని ఇప్పుడు వారికి టీఆర్ఎస్ ప్రభుత్వం వారికి అండగా నిలిచిందని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎర్రజొన్నలకు రూ.2300 మద్దతుధర ప్రకటించిన కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం నుంచి కొనుగోళ్లు కూడా ప్రారంభమవుతాయన్నారు. రైతులను కాంగ్రెస్ నేత సురేష్ రెడ్డి రెచ్చగొడుతున్నారని జీవన్‌రెడ్డి ఆరోపించారు.

సంపాదకీయం

editpage@suryaa.com

"తాజాగా కావేరీ నదీ జలాల వివాదం సుప్రీం కోర్టు ముందుకు వెళ్లింది. కావేరీ జలాల పంపకం వివాదం కర్నాటక, తమిళనాడు మధ్య కొన్ని దశాబ్దాలుగా సాగుతోంది. తమిళనాడు, కర్నాటక మధ్య కావేరీ జలాల వివాదంపై తన తీర్పును నాలుగు వారాలలోగా వెలువరిస్తానని సుప్రీం కోర్టు జనవరి 8న విచారణలో సూచించింది. సరిగ్గా నాలుగు వారాల లోగా కాకపోయినా సుప్రీం కోర్టు శుక్ర వారం (16న) ఈ వివాదంపై తన తీర్పును వెలువరించింది. సుప్రీం తీర్పు తమిళనాడుకు ఎదురుదెబ్బే. తమిళనాడుకు కావేరీ నది నీటి వాటాను 177.25 శతకోటి ఘనపుటడుగులు (టిఎంసి)కి తగ్గించింది. కావేరీ ట్రైబ్యునల్ 2007లో తమిళనాడుకు కేటాయించిన పరిమాణం కన్నా ఇది 14.75 టిఎంసిలు తక్కు వ. ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా, న్యాయమూర్తులు అమితావ రాయ్, ఎఎం ఖాన్విల్కర్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేటాయింపును ఎందుకు తగ్గిం చవలసి వచ్చిందో వివరించిందా. కావేరీ బేసిన్‌లో తమిళనాడు వైపు 20 టిఎంసిల భూగర్భ జలం విషయాన్ని కావేరీ ట్రైబ్యునల్ పరిగణనలోకి తీసుకోలేదని ధర్మాసనం పేర్కొన్నది. తమిళనాడులో భూగర్భ జలం అందు బాటులో ఉన్న కారణంగా 10 టిఎంసిలు, బెంగళూరు నగరంతో సహా రాష్ట్రం అవసరాలు, తాగునీటి అవసరాల కోసం 4.75 టిఎంసిలు వెరసి 1.75 టిఎం సిల నీటిని అదనంగా కర్నాటకకు మంజూరు చేయడం సబబు అని తాము భావిస్తున్నట్లు బెంచ్ తెలియజేసింది. కర్నాటకకు అదనంగా 14.75 టిఎంసి ల నీటిని కేటాయించిన దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం తమిళనాడు సరిహద్దులో నీటిని విడుదల అవసరం ఉందని కోర్టు పేర్కొన్నది."

తమిళనాడుకు కోత... కర్నాటకకు పెంపు

దేశంలో నదీ జలాల పంపకం వివిధ రాష్ట్రాల మధ్య ఒక సమస్యగా ఉంటున్నది. సమస్య పరిష్కారం కోసం చర్చలు జరుగుతుంటాయి. ఆ చర్చల లో నిర్ణయాలు తీసుకుంటుంటారు. కాని అమలులోకి వచ్చే సరికి ఏదో ఒక రాష్ట్రంలో ఆందోళనలు ప్రారంభమయ్యే సరికి అక్కడ ఆ నిర్ణయం ఇక ఆచరణ లోకి రాకపోతుండడం కూడా కద్దు. దీనితో వ్యవహారం మళ్లీ మొదటికి వస్తుంటుంది. నదీ జలాల పంపకం విషయంలో ఆయా రాష్ట్రాలలో అధికారంలో ఉన్న పార్టీల నేతలు రాజకీయదృష్టిలో తీసుకుంటున్న నిర్ణయాలు వివాదాలను పెంచుతున్నాయి. ఇటువంటి వివాదాలు తొలుత కేంద్రం దృష్టికి, తుదకు సుప్రీం కోర్టు ముంగిటికి వెళుతుంటాయి. తాజాగా కావేరీ నదీ జలాల వివాదం సుప్రీం కోర్టు ముందుకు వెళ్లింది. కావేరీ జలాల పంప కం వివాదం కర్నాటక, తమిళనాడు మధ్య కొన్ని దశాబ్దాలుగా సాగుతోంది. తమిళనాడు, కర్నాటక మధ్య కావేరీ జలాల వివాదంపై తన తీర్పును నాలుగు వారాలలోగా వెలువరిస్తానని సుప్రీం కోర్టు జనవరి 8న విచారణలో సూచించింది. సరిగ్గా నాలుగు వారాల లోగా కాకపోయినా సుప్రీం కోర్టు శుక్ర వారం (16న) ఈ వివాదంపై తన తీర్పును వెలువరించింది. సుప్రీం కోర్టు తీర్పు తమిళనాడుకు ఎదురుదెబ్బే. తమిళనాడుకు కావేరీ నది నీటి వాటాను 177.25 శతకోటి ఘనపుటడుగులు (టిఎంసి)కి కోర్టు తగ్గించింది. కావేరీ ట్రైబ్యునల్ 2007లో తమిళనాడుకు కేటాయించిన పరిమాణం కన్నా ఇది 14.75 టిఎంసిలు తక్కువ. ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా, న్యాయమూర్తులు అమితావ రాయ్, ఎఎం ఖాన్విల్కర్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేటాయింపును ఎందుకు తగ్గించవలసి వచ్చిందో వివరించింది కూడా. కావేరీ బేసిన్‌లో తమిళనాడు వైపు 20 టిఎంసిల భూగర్భ జలం ఉన్న విషయాన్ని కావేరీ ట్రైబ్యునల్ పరిగణనలోకి తీసుకోలేదని ధర్మాసనం పేర్కొన్నది. తమిళనాడులో భూగర్భ జలం అందు బాటులో ఉన్న కారణంగా 10 టిఎంసిలు, బెంగళూరు నగరంతో సహా రాష్ట్రం అవసరాలు, తాగునీటి అవసరాల కోసం 4.75 టిఎంసిలు వెరసి 1.75 టిఎంసిల నీటిని అదనంగా కర్నాటకకు మంజూరు చేయడం సబబు అని తాము భావిస్తున్నట్లు బెంచ్ తెలియజేసింది. కర్నాటకకు అదనంగా 14.75 టిఎంసిల నీటిని కేటాయించిన దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం తమిళనాడు సరిహద్దులో అంటే బిల్లిగుండులు వద్ద 177.25 టిఎంసిల నీటిని విడుదల చేయవల సిన అవసరం ఉందని కోర్టు పేర్కొన్నది. ఈ వివాదంపై తీర్పు వెలువరిస్తున్న సందర్భంగా సుప్రీంకోర్టు చేసిన ఒక వ్యాఖ్య ప్రాముఖ్యాన్ని సంతరించుకుం టున్నది. అన్ని రాష్ట్రాల మొత్తం జనాభా తాగు నీటి అవసరాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వవలసి ఉంటుందని, సమాన పంపిణీ అనే ప్రాథమిక సూత్రం గా తాము దానిని పరిగణిస్తున్నామని ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా బెంచ్ తరపున మాట్లాడుతూ చెప్పారు. కోర్టు తమిళనాడు కోటాను తగ్గించినా మరి రెండు కావేరీ పరివాహక రాష్ట్రాలు కేరళ, పుదుచ్చేరిలకు ట్రైబ్యునల్ కేటాయించిన పరిమాణాన్ని యథాతథంగా కొనసాగించింది. ట్రైబ్యునల్ అవార్డు ప్రకారం మధ్యంతర నీటి పంపకం సూత్రం అమలు నిమిత్తం కావేరీ నీటి నిర్వహణ బోర్డ్ ఏర్పాటు చేయడానికి కేంద్రం చర్యలు తీసుకోవాలని కూడా కోర్టు ఆదేశించింది. తమ తీర్పు రానున్న 15 సంవత్సరాల పాటు అమలులో ఉంటుందని కోర్టు స్పష్టం చేసింది. ఇదే సందర్భంలో సుప్రీం కోర్టు మరొక వ్యాఖ్య కూడా చేసింది. నదీ పరివాహక రాష్ట్రాల మీదుగా ప్రవహించే అంతర్ రాష్ట్ర నదీ జలాలు జాతీయ సంపద అవుతాయని, ఏ ఒక్క రాష్ట్రం కూడా ఆ నీటిపై హక్కులు తమకే పరిమిత మని ప్రకటించుకోరాదని కోర్టు స్పష్టం చేసింది. సుప్రీం కోర్టు తీర్పు సహజంగానే కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలు రెండింటిలో భిన్నమైన స్పందనలు కానవచ్చాయి. కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సహా వివిధ పార్టీల నేతలు ఈ తీర్పుపై పూర్తి స్థాయిలో హర్షం వ్యక్తం చేయలేదు కాని ఒకింత సంతృప్తి చెందిన సూచనలు కానవచ్చాయి. ఇక తమిళనాడులో రైతులు హర్షం వ్యక్తం చేశారు. నదీ జలాలపై ఎవరికీ యాజమాన్య హక్కు లేదని సుప్రీంకోర్టు తీర్పునకు అత్యంత ప్రాముఖ్యం ఉన్నదని రైతు సంఘాల నేతలు వ్యాఖ్యానిస్తూ తీర్పు అమలు కోసం తాము ఎదురుచూస్తున్నామని చెప్పారు. కాని తమిళనాడులోని రాజకీయ పార్టీల నేతలు తమ రాష్ట్రాన్ని ఇది వంచించడమేనని విమర్శించారు. వారంతా ముఖ్యమంత్రి ఎడప్పాడి కె పళనిస్వామి, ఉప ముఖ్యమంత్రి ఒ పన్నీర్ సెల్వం తగిన విధంగా రాష్ట్రం వాదనను వినిపించకపోవడం వల్లే ఇటువంటి తీర్పు వెలువడిందని ప్రతిపక్షాలు దుయ్యబట్టాయి. ప్రభుత్వాధినేతలు పళనిస్వామి, పన్నీర్ సెల్వం తీర్పు పూర్తి ప్రతిని అధ్యయనం చేసిన తరువాత సముచిత చర్యలు తీసుకుంటామని చెప్పారు. రెండు దశాబ్దాలకు పైగా గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని సుప్రీం జనవరిలో తీర్పును రిజర్వ్‌లో ఉంచిన సందర్భంలో వ్యాఖ్యానించింది. తమిళనాడుకు నీటిని విడుదల చేయాలని కర్నాటకను గత సెప్టెంబర్‌లో ఆదేశిం నీటి కొరత ఉన్నప్పుడు సమస్య ఎలా అగ్గి రాజేస్తుందో కర్నాటకలో అల్లర్లు రేగిన సమయం సూచించింది. గడచిన కొన్ని సంవత్సరాలుగా మరీ ముఖ్యంగా రుతుపవనాలు విఫలమైనప్పుడు కావేరీ జలాల పంపకంపై అల్లర్లు ప్రజ్వరిల్లుతున్నాయి. సామరస్యపూర్వక పరిష్కారం లోపించడం వివాదాన్ని మరింత ఉద్ధృతం చేస్తోంది. అంతే కాదు. నీటిని విడుదల చేస్తే తమ ప్రాంతానికి అన్యాయం చేశారని ఒక వర్గం ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తోంది. రెండు రాష్ట్రాల మధ్య వివాదం పరిష్కారం నిమిత్తం 1990 జూన్ 2 కావేరీ జల వివాదాల ట్రైబ్యునల్‌ను ఏర్పాటు చేశారు. కాని ఆ వివాదం ఇంకా అపరిష్కృతంగానే ఉండిపోయింది. అటువంటి కాలహరణం అంగీకారయోగ్యం కాదు. తాజా తీర్పు కర్నాటకకు అనుకూలంగా ఉన్నందున సిద్ధరామయ్య ప్రభుత్వం, పార్టీ ఊపిరి పీల్చుకుంటాయి. కాగా, తుమ్మితే ఊడిపోయే ముక్కును పోలిన ప్రభుత్వం ఉన్న తమిళనాడులో రాజకీయ సంక్షోభం నెలకొని ఉన్నది. సుప్రీం కోర్టు తీర్పు తమిళనాడుకు అనుకూలంగా లేనందున రాజకీయ సంక్షోభం మరింత ముదిరే ప్రమాదం ఉన్నది.

ఖర్చుకు కాసులు లేక కాంగ్రెస్ కటకట?

సత్య ఎం.వి.ఎస్ – హైదరాబాద్
8333011972

- గత మూడు నెలలుగా ఆఫీసు సిబ్బంది జీతాల్లేక ఇబ్బంది
- నిధుల్లేక నాగా ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల తగ్గింపు
- అధికారం కోల్పోయిన నాటి నుంచి తగ్గిన విరాళాలు
- ఖర్చులు పెరిగినా కనికరం చూపని రాష్ట్రాల నేతలు
- నోట్ల రద్దుతో పార్టీ ఆర్థిక వ్యవస్థ కుదేలైందన్న సీనియర్లు



ఈ భారత దేశంలోనే వందేళ్ల పైచిలుకు పార్టీ ఏదైనా ఉందని ఎవరినడిగినా ముందు వచ్చే సమాధానం కాంగ్రెస్ పార్టీ గురించే, స్వాతంత్ర్యం రాకమునుపే ఆ పార్టీ ఏర్పాటైంది. నాడు ఎందరో మహామహులు కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలోనే బ్రిటీష్ వారిపై ఏళ్ల తరబడి పోరాటం సాగించారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం కూడా కాంగ్రెస్ పార్టీ సారథ్యంలోని ప్రభుత్వాలే ఎన్నో ఏళ్లపాటు అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రాలలోనూ చక్రం తిప్పింది. ఎన్ని ఆటు పోట్లు వచ్చినా, ఎంతమంది నేతలు వచ్చి చేరినా, ధిక్కరించి వెళ్లిపోయినా, చీలికలు పీలికలుగా మారినా కాంగ్రెస్ తను మహా సముద్రమన్న తీరుగానే దేశ రాజకీయాలలో వ్యవహరిస్తూ వచ్చింది. అనుకున్నట్లే ఎందరో రాజకీయ పార్టీల నేతలు చివరాఖరికి కాంగ్రెస్ పార్టీలోనే చేరటం గమనార్హం. సాధారణంగా ఓ పార్టీ అధికారంలో ఉంటే తరతరాలకు సరిపడ మొత్తాలను సంపాదించుకుంటారు రాజకీయ నేతలు అంటారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ సారథ్యంలో వేల కోట్ల రూపాయలు అవినీతి జరిగిందన్న ఆరోపనలు మిన్నంటి, చివరకి నేతలు సైతం జైళ్లపాలు అయిన సందర్భాలను మనం చూస్తునే ఉన్నాం. దేశీయంగా ఉన్న పార్టీలలో నిన్నమొన్నటి వరకు ఆర్థికంగా బలంగా ఉన్న పార్టీ ఇప్పుడు తీవ్ర ఇబ్బందుల్లో పడింది. అవినీతి, అధికారం సంగతి అటుంచితే.. కాంగ్రెస్ ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులుఅన్ని ఇన్నీ కావు. ఎంతగా అంటే.. చేతిలో డబ్బులు లేక ఎన్నికల్లో తమ అభ్యర్థులను కూడా నిలబెట్టుకోలేనంత, ఇది ఆశ్చర్యమనిపించవచ్చు. అయితే ఇదే నిజం కూడా. అవును, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నిధుల కోసం కటకటలాడుతోంది!

ఒకప్పుడు దేశాన్ని ఏలినప్పుడు నిధులతో కళ కళలాడిన కాంగ్రెస్ పార్టీ బీజేపీ దెబ్బకు చతికిలపడింది. ఇందుకు 2015–16 ఆర్థిక సంవత్సరానికి వెల్లడైన వివరాల ప్రకారం.. రూ.894కోట్ల ఆస్తులతో బిజెపి మొదటిస్థానాన్ని ఆక్రమించింది. రూ.759కోట్లతో కాంగ్రెస్ తర్వాత స్థానంలో నిలిచింది. అదే ఆర్థిక సంవత్సరానికి బీజేపీ రూ. 25కోట్ల ఖర్చుల్ని చూపగా, కాంగ్రెస్ రూ.329 కోట్లు వ్యయం చేసినట్లు తెలిపింది. 2004–05 నుంచి 2015–16 మధ్యకాలంలో పార్టీలు వెల్లడించిన వివరాల ఆధారంగా అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) ఓ నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక లో పార్టీల స్థిర,చరాస్తులు, విరాళాలు, వాహనాలు, పెట్టుబడులు, డిపాజిట్లు, రుణాలన్నీ ఇందులో ఉన్నాయి. 2014–15 వరకు కాంగ్రెస్ బీజేపీకన్నా ఎక్కువ ఆస్తుల్ని కలిగి ఉండగా, 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ రెండేండ్లలోనే కాంగ్రెస్‌ను దాటేసింది. అయితే విరాళాల సేకరణలో వెనకడుగు వేసిన కాంగ్రెస్ తన స్థిరాస్తుల విలువను క్రమంగా కోల్పోతోంది. 2013–14లో రూ.767 కోట్లుగా ఉన్న ఆ పార్టీ స్థిరాస్తులు 2014–15లో కేవలం రూ.65కోట్లు మాత్రమే తగ్గి రూ.702కోట్లకు, 2015–16లో అది రూ 758.79కోట్లకు చేరింది. దేశవ్యాప్తంగా జరిపే సభ్యత్వనమోదు కార్యక్రమాల వల్లే తమ పార్టీకి నిధులు, విరాళాలు సమకూరుతున్నాయని కాంగ్రెస్ చెబుతున్న కాంగ్రెస్ ఇటు కేంద్రంలో అధికారం కోల్పోవటం ఓ ఎత్తయితే, అటు రాష్ట్రాలలో జరుగుతున్న ఎన్నికలలో సైతం ఓడిపోతుండటంతో ఆ పార్టీ తన ప్రాభవాన్ని పూర్తిగా కోల్పోతోంది.

నల్లధనం లక్ష్యంగా ప్రధాని మోడీ తీసుకొచ్చిన నోట్లరద్దు కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నోట్లో మట్టికొట్టిందనే కథనాలు ఇప్పుడు పత్రికలలో అధికంగా కనిపిస్తుండటమే విశేషం. ఒకప్పుడు దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ హవాయే వేరు. దేశంలోని బడా పారిశ్రామిక వేత్తలు, వ్యాపారవేత్తలు ఆ పార్టీ అధిష్ఠానం కరుణాకటాక్షాల కోసం తపించిపోయేవారు. ఎన్ని నిధులైనా విరాళాలుగా కురిపించేందుకు సందేహించే వారుకాదు. అయితే యుపిఏ 1, యుపిఏ2 పాలనలో నెలకొన్న అసంతృప్తులు, అవినీతి ఆరోపణలు చివరకి ఆ పార్టీని పుట్టి ముంచాయి. 2014 లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ పరిస్థితి తిరగబడింది. ఒక్కసారిగా అధికారం కోల్పోవటంతో పాటు గెలుస్తారని భావించిన మహా మహా నాయకులు సైతం ఓటమి పాలు కావాల్సి వచ్చింది. అనేక సీట్లలో ఓటమితో చివరికి బొటాబొటి సీట్లతో లోక్‌సభలో విపక్ష హోదాని తప్పనిసరి పరిస్థితిలో దక్కించుకోవాల్సిన పరిస్థితికి దిగజారి పోయింది. దీంతో ఏటా పార్టీకి విరాళాలు ఇచ్చే వ్యాపారవేత్తలు,బడా పారిశ్రామికవేత్తలు ఒక్కరు కూడా ఏఐసీసీ కార్యాలయం వైపు కన్నెత్తి చూడడం మానేసారు.. దీంతో ఆ పార్టీకి ఇప్పుడు వాని నుంచి అందే నిధులు పూర్తిగా కరువయ్యాయి.

ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి నిధులు ఒక ప్రవాహంలా నిరంతరంగా అందేవి. అధికారంలో ఉన్న రాష్ట్రాల నుంచి ముఖ్యమంత్రులు, నేతలు, చిన్న చిన్న పారిశ్రామిక వేత్తలు సైతం భారీ మొత్తంలో విరాళాలు అందేలా చూసేవారు. కానీ 2014 లోక్‌సభ ఎన్నికల తర్వాత పరిస్థితి పూర్తిగా మారి పోయిందని, పార్టీ కి నిధులు అందటంలేదని మీడియాలో వచ్చిన కథనాలు వివిధ రాష్ట్రాలలోని కాంగ్రెస్ శ్రేణులలో ఆందోళన కలిగిస్తున్నాయి.

పార్టీకి ఉన్న ఆస్తులన్నీ దాదాపు స్థిరాస్తులు కావటంతో కాంగ్రెస్ పార్టీ ఇన్నేళ్లు వచ్చిన డొనేషన్లమీదా కాలం నెట్టుకొచ్చింది. తాజా పరిణామాలతో వస్తున్న డొనేషన్లు కనీసం పార్టీ కార్యకలాపాలకు, సిబ్బంది జీతభత్యాలకు కూడా డబ్బులు సరిపోవడం లేదన్నది ఆ పార్టీకి చెందిన నేత మీడియాకు చెప్పడం విశేషం. ఏఐసీసీ కార్యాలయంలో, సోనియా, రాహుల్ కార్యాలయాల్లో పని చేస్తున్న దాదావు 70 మంది సిబ్బందికి కూడా మూడు నెలలుగా జీతాలివ్వ డం లేదన్న గుసగుసలు గాఢంగానే వినిపిస్తున్నాయి. వివిధ ఖర్చుల కోసం ఎదురవుతున్న ఇబ్బందులను ఏఐసీసీ కార్యాలయ అంతర్గత సిబ్బంది ఆ పార్టీ సీనియర్ నేతల దృష్టికి తీసుకొచ్చినా ఫలితం లేక పోయిందన్న ఆందోళనా ఉంది. ఈ విషయంపై ప్రస్తుతం పంజాబ్ ముఖ్యమంత్రి అమరీందర్ సింగ్, కర్నాటక సీఎం సిద్ధరామయ్య ల దృష్టికి వెళ్లగా వారు మాత్రమే తమ నెలవారీ విరాళంగా కొంత మొత్తాలను పంపుతున్నారనీ.. అవికూడా కార్యాలయ ఖర్చులకు కూడా ఏమాత్రం సరిపోవడం లేదని అంటున్నారు.

కాగా నిధుల కొరత కారణంగా కాంగ్రెస్ పార్టీ నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికల్లో తన అభ్యర్థులను తగ్గించుకోవలసి వచ్చిందన్న కథనాలు ఆ పార్టీపై మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. ఎలాగైనా నాగాలాండ్ అసెంబ్లీలో పాగా వేసేందుకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ నిధుల లేమితో ఐదుగురు అభ్యర్థులను పోటీ నుంచి తప్పించినట్టు వార్తలు వస్తున్నాయి. నిజానికి తొలుత 23 మంది అభ్యర్థులను ప్రకటించిన ఆ పార్టీ ఆ తరువాత వారిని 18 మందికి కుదించుకుంది. నాగాలాండ్‌లో 1993–2003 మధ్య కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ముఖ్యమంత్రిగా ఎస్సీ జమీర్ మీద ఉన్న అసంతృప్తికి తోడు నాగాలాండ్‌లో జరుగుతున్న గ్రేటర్ నాగాల పోరుపై తన వైఖరిని కాంగ్రెస్ తేల్చి చెప్పక పోవటం, కేంద్రంలో అధికారంలో ఉన్నా తగిన నిర్ణయం తీసుకోవటంలో విఫలం కావటంతో దాదావు 15 ఏళ్లుగా అధికారంలో లేక విలవిలలాడుతోంది.. అక్కడ స్థానిక ప్రాంతీయ పార్టీలతో పొత్తు పెట్టుకోవాలని చూసినా ఫలితంలేక చివరికి మూడు పర్యాయాలూ పార్టీది ప్రతిపక్ష పాత్రే పోషించాల్సి వస్తోంది. ఈ క్రమంలోనే నాగా ఎన్నికలు వచ్చి ఈనెల 27 న అక్కడ పోలింగ్ జరగనున్న క్రమంలోనిధులు సమకూర్చలేమంటూ పార్టీ అధిష్ఠానం సమాచారం పంపడంతోఅభ్యర్థులనుకుదించుకోవలసివచ్చిందని పేరు వెల్లడించడానికి ఇష్టపడని కాంగ్రెస్ నాయకుడొకరు వెల్లడించారు.

ఇప్పుడే ఇలా ఉంటే వచ్చే ఏడాది జరిగే లోక్‌సభ ఎన్నికలకు పార్టీకి నిధులెలా అనే దిగులు పార్టీ వర్గాలను వెంటాడుతున్నాయి.. ఇదే విషయాన్ని ఇటీవల కాంగ్రెస్ మాజీ చీఫ్ సోనియాగాంధీ సీపీఐ ఎంపీ డి.రాజాతో చెప్పుకున్నట్టు పార్టీ వర్గాలు అంటుండటం విశేషం. తమపార్టీ ఆర్థిక వెతలను ఆ పార్టీ రాజ్యసభ ప్రతిపక్షనేత గులాం నబీ ఆజాద్ ఇటీవల రాజ్యసభలో కూడా లేవనెత్తారు. కాంగ్రెస్ నేతల ఫోన్లను ట్యాప్ చేస్తున్నారనీ పార్టీకి విరాళాలిచ్చేందుకు ముందుకొచ్చిన పారిశ్రామిక వేత్తలను నిలువరిస్తున్నారంటూ కేంద్రంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికలను ఎలా ఎదుర్కొంటుందో, పార్టీని విజయపథంలో నడిపేలా అధినేత రాహుల్ ఏనిర్ణయం తీసుకుంటారో చూడాలి.

అంటకాగినందునే రాష్ట్రానికి అన్యాయం

–జోస్యుల వేణుగోపాల్, విజయవాడ

- కేంద్రం ఇచ్చామని చెపుతున్నది చాంతాడంత
- జానెడు కూడా రాలేదంటున్న రాష్ట్ర ప్రభుత్వం
- ప్యాకేజీ మాటున లబ్ధి పొందాలని చూసిన బిజెపి
- అభివృద్ధి నిరంతర ప్రక్రియ అంటూ తెరవెనుక నాటకాలు
- అన్నీ బాధ్యత అని చెప్పి అటకెక్కించేసిన ప్రధాని మోడీ



దాదావు 60 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలన తర్వాత యన్.డి.ఏ. అంతామెత్తి రెండవసారి అధికారంలోకి వచ్చిన భారతీయజనతా పార్టీ అండ్ తెలుదేశం కూటమి రెండు కలిపి విభజిత హామీలు పొందివున్న మన రాష్ట్రానికి విదిలింపులే లేక హక్కులను కూడా అడుక్కునే స్థితికి తెచ్చారు. నోట్లరద్దు, జి.యస్.టి. లాంటి కేంద్రప్రభుత్వ నిర్ణయాలవల్ల కుదేలైపోతున్న అనేక పారిశ్రామిక రంగాల నష్టాలతో రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి కూడా గణనీయంగా దెబ్బతిన్నది. ఇచ్చామని, తెచ్చామని చెప్పి కలిసి మభ్యపెట్టటానికి చాంతాడంత ఉందిగాని ముడివేయడానికి కుదరడంలేదు. ఎవరి లెక్కలు వారివే. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం పార్టీదే ఈ పరిస్థితికి పూర్తి బాధ్యత అని ప్రజలు భావిస్తున్నారు.

ఈ ఫెడరల్ రాజ్యాంగ వ్యవస్థలో రాష్ట్రాల హక్కులను హరించే కేంద్ర విధానలకు మొదటిసారిగా వంతపాడిన మన రాష్ట్రం పూర్తిగా నష్టపోవడమే కాక నిందమోయాల్సివచ్చింది. ఇక పరిపాలన విషయానికి వస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విదేశాలకు వెళ్ళి మరీ బహుళజాతి కంపెనీలను, కార్పోరేట్ పరిశ్రమలను రాయితీలతో ప్రోత్సహిస్తూ వాటివల్ల కాలుష్యం బారిన పడి నాశనమయ్యే పంటలకు, చనిపోయే ప్రజలకు పూర్తిస్థాయి భీమా సౌకర్యం కల్పిస్తుండడం వింత పరిణామం. ఈ జాతికి పట్టిన దురదృష్టమూ మేమే, అదృష్టమూ మేమే అంటోంది కేంద్ర ప్రభుత్వం. వ్యవసాయరంగంలో దళారుల వ్యవస్థకి అడ్డుకట్టవేయలేరు, రైతుల పంటలకు, కౌలు రైతులకు బ్యాంకి రుణాలు కల్పించలేదు, నకిలీ విత్తనాలు, ఎరువులు, వురుగుమందులు లాంటివాటిని అరికట్టే వ్యవస్థలమీద నిఘాలేదు. కానీ రైతులు అకౌంటబులిటి ఆత్మహత్య చేసుకుంటే పరిహారం మాత్రం రెడీ అంటూ మీకు జీవించే సౌకర్యాన్ని కల్పించలేకపోయినా మృత్యువాత పడితే ఆదుకుంటాం అండగా ఉంటాం అన్న భావన అంతుపట్టని విషయమే.

ఈ దేశంలో నల్లధనం పట్టుకోవడానికి, ఉగ్రవాదాన్ని మట్టుబెట్టడానికి నోట్లరద్దును తెచ్చి ఇండ్లల్లో దాచుకున్న పాతనోట్లన్నీ బ్యాంక్లకు తెప్పించి ఆరు నెలలు సమయమిచ్చి, అందరూ బ్యాంకుల్లో వేశాక మనడబ్బు మనం తీసుకోవడానికి మనల్ని నెలలతరబడి లైన్లో నిలబెట్టి, శ్రమపడడం అంటే ఏమిటో మనుషులకు తెలియజెప్పి మేలు చేశామన్న రోజునే బిజెపి తీరును జనం గమనించారు. ఈ దేశంలో మొత్తం ఎంతడబ్బు రొటేషన్ అవుతుందో తెలుసుకున్న ది గ్రేట్ మోదీ ప్రభుత్వం మాదే అని చెప్పుకుంటున్నారు. ఏ రాష్ట్రానికైనా నిధులు సమకూర్చడానికి మేం బడ్జెట్లో ప్రతిపాదించక్కరలేదు. మేమే పార్లమెంటులో చేసిన ప్రకటనలకు విలువ ఇవ్వనక్కరలేదు, ఆర్థిక సంఘాలు, నీతి ఆయోగ్ల సలహాలతో ప్యాకేజీల ప్రకటనలతో కొత్తవరవడి సృష్టిస్తాం, రాష్ట్రాలు పొదువుగా ఖర్చుపెట్టేందుకు, ఎప్పుడు మాతో అందుబాటులో ఉండేందుకు నిధులకు లెక్కలడిగి నింపాదిగా రిలీజ్ చేస్తాం అంటూ ఈ ఫెడరల్ వ్యవస్థను కూడా అపహాస్యం చేసిన పద్ధతికి మన రాష్ట్ర ప్రభుత్వం కూడా భాగస్వామి అయింది.

పార్లమెంటు సాక్షిగా ప్రత్యేకహోదా, రైల్వేజోన్ లాంటి విషయాలన్నీ, కుండ బద్దలు కొట్టినట్లు అడిగేది మేమే..వాటిని అటకెక్కించే హక్కు కూడా మాదే అని గట్టిగా చెబుతున్నారు. హిందువుల మనోభావాలను గౌరవిస్తూనే ముస్లింల త్రిబుల్ తలాక్ లాంటి వాటిల్లో వేలుపెట్టి వారి అభిమానాన్ని కూడా ఓట్లుగా మల్చుకోవడం మాకు వెన్నతోపెట్టిన విద్య అని చెప్పకనే చెబుతున్నారు. ఒకే దేశం, ఒకే పన్ను విధానం పూర్తిగా సమర్థించి బిల్లు తెచ్చారు... కానీ ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే కొన్ని ఉత్పత్తులను పన్ను నించి మినహాయింపునిచ్చారు. ప్రతి నిరుద్యోగికి ఉద్యోగం ఇవ్వాలంటే కష్టమే కాబట్టి బ్యాంక్లో జీరో అకౌంట్తో ఖాతా తెరిపించి లోన్ ఇప్పిస్తాం. దాంతో కష్టపడి వ్యాపారంచేసి, వడ్డీలు, పన్నులు తిరిగి మాకే కట్టండి అంటూ ఈ దేశంలో ప్రథమంగా శ్రమపడే తత్వం యువకులకు అలవాటు చేసిన ఘనత మాదేనంటున్నారు. పచ్చని పొలాలన్నీ ఆర్డినెన్స్‌ల రూపంలో ప్రజలవద్దనుంచి లాక్కున్న తర్వాత ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో కాలయాపనకు టైం లిమిట్ లేదు, ఈలోగా నదులన్నీ కూడా అనుసంధానం చేస్తాం. కానీ వాటికి కేటాయింపులు మా ఇష్ట ప్రకారం అనేది వారి ఉవాచ. అన్నమో రామచంద్ర అని అరచి అరచి దిక్కులేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న రైతులకు వారు త్రాగి ప్రాణంతీసుకునే వురుగు మందులకు సబ్సిడీ దొరుకుతుందన్న సంతృప్తి తప్ప వేరే ప్రయోజనంలేదు. వారి మరణాన్ని విస్తృతంగా ప్రచారం చేసుకున్న టి.వీ. ఛానల్స్ రేటింగ్ విపరీతంగా పెరుగుతోందంతే.

ప్రతిపక్షాలను తుంగతో తొక్కి, ప్రభుత్వంలో భాగస్వామ్యమైన నాయకులకు, పనిచేసే పార్టీ కమిటీలకు నిధులు కేటాయిస్తూ కార్మికులను పట్టించుకోవడంలేదనే వాదన సరికాదు ప్రజలకోసం నిరంతరం శ్రమిస్తున్న వారంతా కూడా శ్రమజీవులే అనేది వారి భావన. అన్ని రాష్ట్రాలు, ప్రజలు, క్యాస్ లెస్ విధానాన్ని కోరుకుంటున్నారు. .ప్రోత్సహిస్తున్నారు. ప్రభుత్వం చేసింది కూడా అదే కదా ఉన్న క్యాషంతా బ్యాంకుల్లోకి పంపించి జనం దగ్గర క్యాష్ లెస్ చేశారు కదా! విమానాలకు, ఫస్టుక్లాస్ రైలు టిక్కెట్లకు బోలెడన్ని రాయితీలు ప్రకటిస్తున్నా ఉపయోగించుకోలేని సామాన్య జనం విషయంలో వారేంచేస్తారు. హోదా బదులు ప్యాకేజీ, రైల్వేజోన్ బదులు మరింకేదైనా, చేస్తామనేది వారి వాదన. అభివృద్ధి నిరంతర ప్రక్రియ ఒకే సారి నిధులు ఇవ్వడం కుదరదనే సరికొత్త వాదనతో రాష్ట్ర ప్రభుత్వం ఏకీభవించడంతోనే ఇన్ని ఇబ్బందులు వచ్చాయి. వెనుకబడిన జిల్లాలకు నిధులు కావాలని అడిగితే అసలు మా పరిపాలనలో వెనుకబడిన జిల్లాలే లేకుండాఅంతా సస్యశ్యామలం చేస్తామంటున్నారు. సి.బి.ఐ.ని అస్త్రంగా వాడుకున్న వారిందరిమీద అదే అస్త్రాన్ని ప్రయోగించి దారిలో పెడుతున్నామంటున్నది ప్రభుత్వ మనసులో మాట. వారి మనోగతం ఎవరికీ అర్థం కావడంలేదు. అధికార వ్యామోహంతో ఊగిపోయే వారందరిని దానికి దూరంగా ఉంచుతాం. ఎందుకంటే మేము చేస్తున్న అభివృద్ధికి రాబోయే కాలంలో ప్రజలు శాశ్వతంగా మాకే పట్టం కట్టబోతున్నారు అని మంచి ధీమాగా ఉన్న కేంద్ర ప్రభుత్వం నించి నిధులు రాబట్టుకోవాలంటే రాష్ట్రంలోని పాలక ప్రతిపక్షాలు సమిష్టి కృషి చేయక తప్పదు.

మీ లేఖలు, వ్యాసాలు పంపవలసిన చిరునామా:
Editor, Surya, Surya Soudha, Plot.No.185,
MCH no. 258/1/185, Siddi vinayk nagar,
Opp:Hi-Tech City, Hyd-57
Mail: e d i t p a g e

చరిత్రలో ఈరోజు

ఫిబ్రవరి 18

911: భారతదేశం లో మొదటిసారిగా ఫ్రీక్వెల్ అనే ఫ్రెంచి దేశస్థుడు అలహాబాదు నుండి నైనీ వరకు విమానాన్ని నడిపాడు.
1946: 18 ఫిబ్రవరి 1946లో ముంబాయిలో ఓడలలోను, రేవులలోను రాయల్ ఇండియన్ నేవీలో పనిచేసే భారతీయ నావికుల సమ్మె, తదనంతర తిరుగుబాటు, రాయల్ ఇండియన్ నేవీ తిరుగుబాటుగా పిలువబడ్డాయి. ముంబయి రేవులో మొదలైన తిరుగుబాటు కరాచీ నుండి కలకత్తా వరకు వ్యాపించింది. ఇందులో 78 ఓడలు, 20 రేవులు, 20వేల నావికులు పాలు పంచుకున్నారు.
2014: ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్ర విభజన బిల్లును భారతదేశ లోక్‌సభ ఆమోదించింది.

మైఖేలాంజెలో

మైఖేలాంజెలో ఇటలీలో మార్చి 6, 1475న జన్మించి, ఫిబ్రవరి 18, 1564న మరణించాడు. ఆయన చెందిన ప్రఖ్యాత చిత్రకారుడు, శిల్పి, కవి, మరియు ఇంజనీరు. ఇతను చేపట్టిన అన్ని రంగాలలోను అద్భుతమైన ప్రతిభ కనపరచాడు. 16వ శతాబ్దంలో ఇతనికి లభించిన ప్రాచుర్యం మరే కళాకారునికి లభించలేదు. ఇతని కృతులలో సుప్రసిద్ధమైనవి రెండింటిని–పేటా మరియు డేవిడ్ అనే శిల్పాలను–తన 30యేళ్ళ వయసులోపే సృజించాడు. పశ్చిమ దేశాలలో అత్యంత ప్రసిద్ధమైన రెండు ఫ్రెస్కో చిత్రాలు– రోమ్ నగరంలో సిస్టీన్ చాపెల్ పైకప్పుపై సృష్టి చిత్రాలు మరియు తుది తీర్పు. తరువాత అదే నగరంలో సెయింట్ పీటర్స్ బసిలికాకు రూపకల్పన చేసి భవన నిర్మాణ విధానంలో క్రొత్త మార్గాలకు ఆద్యుడయ్యాడు.

శ్రీరామకృష్ణ పరమహంస



శ్రీ రామకృష్ణ పరమహంస (వుట్టినప్పుడు పేరు గదాధర్ ఛటోపాధ్యాయ) ఫిబ్రవరి 18, 1836న బెంగాల్‌లోని కామూర్పుకూర్‌లో జన్మించి, ఆగష్టు 16, 1886న మరణించారు. భార్య శారదాదేవి. ఆయన ఒక ఆధ్యాత్మిక గురువు. విభిన్న మతాలు భగవంతుడిని చేరడానికి విభిన్న మార్గాలు అని అనుభవపూర్వకంగా మొట్ట మొదటిసారిగా ప్రపంచానికి చాటిచెప్పిన వ్యక్తి. 19వ శతాబ్దవు బెంగాల్ సాంస్కృతిక వునరు జ్జీవనంలో ఈయన ప్రభావము చాలా ఉంది. రామకృష్ణ పరమహంస కలకత్తాలోని కాళీమాత భక్తుడు. ఆ దేవితతో నిరంతరం సంభాషించేవాడు. రామకృష్ణుని జీవితములోని చాలా విషయాలకు ఎన్నో ఆధారాలు ఉన్నాయి. ఆయన ప్రియ శిష్యుడు స్వామి వివేకానంద. ఆయన బేలూరులో రామకృష్ణ మిషన్ అనే ఆధ్యాత్మిక సంస్థను స్థాపించాడు.

డా. దగ్గుబాటి రామానాయుడు



డాక్టర్ దగ్గుబాటి రామానాయుడు జూన్ 6, 1936న జన్మించి, ఫిబ్రవరి 18, 2015న మరణించారు. తెలుగు సినిమా నటుడు, ప్రముఖ నిర్మాత మరియు భారత పార్లమెంటు మాజీ సభ్యుడు. ఇతను 1936 జూన్ 6వ తేదీన ప్రకాశం జిల్లా కారంచేడులో జన్మించాడు. ఒకే వ్యక్తి శతాధిక చిత్రాలను నిర్మించి, ప్రపంచ రికార్డ్ సృష్టించిన నిర్మాతగా డి. రామానాయుడు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించాడు. మూవీ మొఘల్‌గా ఈయన్ని అభివర్ణిస్తారు. అంతటితో ఆగకుండా నేటికీ నిర్మాతగా ఆయన కొనసాగుతూ వర్ధమాన నిర్మాతలకు స్ఫూర్తిగా నిలిచాడాయన. అంతేగాక తన సంపాదనలో ప్రధానభాగం సినిమా రంగానికే వెచ్చిస్తూ, స్టూడియో, ల్యాబ్, రికార్డింగ్ సదుపాయాలు, డిస్ట్రిబ్యూషన్, గ్రాఫిక్ యూనిట్‌తో సహా సినిమా నిర్మాణానికి సంబం ధించిన అన్ని సదుపాయాలను సమ కూర్చడంతో పాటు ఎంపీగాను రాణించాడు. 1999లో బాపట్ల నుండి టీడీపీ అభ్యర్థిగా లోక్‌సభకు ఎన్నికయ్యాడు. 2004లో అదే స్థానం నుంచి పోటీచేసి ఓడిపోయాడు. భారత ప్రభుత్వం నాయుడికి దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు ప్రకటించింది. కాన్సర్ వ్యాధితో మరణించాడు.

ప్రపంచవ్యాప్తంగా ఐఫోన్లను క్రాష్ చేసిన తెలుగు అక్షరం 'జ్ఞా'

జ్ఞ




న్యూయార్క్: ఏడాదికో కొత్త మోడల్‌తో అత్యంత అధునాతన సాంకేతికతతో విడుదలయ్యే ఐఫోన్ ఎలా ఉంటుందో తెలియకముందే దాని కోసం స్టోర్ల ముందు క్యూ కడతారు. ఇప్పుడు ఆ ఐఫోన్లు కొద్ది రోజులుగా పెద్ద సమస్యను ఎదుర్కొంటున్నాయి. మెసెజింగ్ యాప్‌ల్లో నెటిజన్లు చేసే చర్చలు, అభిప్రాయాలు, కామెంట్లలో తెలియని పదం ఒకటి ఇప్పుడు ఫోన్ స్తంభించిపోవడానికి కారణమైంది. దీనికి గల కారణం ఏంటని కంపెనీ సైతం దర్యాప్తు ప్రారంభించింది. ఈ సమస్య ముఖ్యంగా తెలుగు పదాలను ఉపయోగించే వారి ఫోన్లలో తలెత్తింది. ఒక భారతీయ భాష ప్రపంచవ్యాప్తంగా వినియోగంలో ఉన్న ఐఫోన్లతో పాటు మిగతా ఉత్పత్తులను క్రాష్ చేస్తోందని యాపిల్ ప్రాథమికంగా అంచనాకు వచ్చింది. తెలుగు భాషలో వాడే ఒక అరుదైన అక్షరం 'జ్ఞా' ఐఫోన్లు స్తంభించిపోవడానికి కారణమని తెలిపింది. ఐమెసేజ్‌యాప్‌లో అక్షరాన్ని ఐఫోన్ ద్వారా పంపించినా లేదా టెక్స్ ఫీల్డ్‌లో దీన్ని టైప్ చేసిన వెంటనే ఫోన్లు పనిచేయకుండా ఆగిపోతున్నాయి. ఐఫోన్లు మాత్రమే కాదు మ్యాక్ బుక్స్, యాపిల్ వాచ్‌లపై కూడా ప్రభావం పడింది. ఈ సమస్యను గుర్తించామని..దీన్ని పరిష్కరించి సంబంధిత అక్షరాన్ని తిరిగి వాడుకలో తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని యాపిల్ సంస్థ పేర్కొంది. దీనికన్నా ముందుగా వచ్చిన ఐఓఎస్ వెర్షన్ ఉత్పత్తులు బాగానే పనిచేస్తున్నాయి. ఐమెసేజ్, వాట్సాప్, ఫేస్‌బుక్ మెసెంజర్, జీమెయిల్, ట్విటర్‌లో 'జ్ఞా' వాడకం వల్ల ఫోన్లు స్తంభించిపోయాయి.

బిజినెస్

16-2-2018 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్		నిఫ్టీ	
ఆరంభం	34,630.72	ఆరంభం	10,596.20
గరిష్ఠం	34,850.21	గరిష్ఠం	10,601.70
కనిష్ఠం	34,621.67	కనిష్ఠం	10,436.05
ముగింపు	**34,010.76**	ముగింపు	**10,452.30**
మార్పు (పా)	-286.71	మార్పు (పా)	-93.20
మార్పు (శా)	-0.84	మార్పు (శా)	-0.88

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,904.87	-98.79	-0.90
S&P BSE SENSEX Next 50	34,263.54	-338.41	-0.98
S&P BSE 100	10,837.84	-99.58	-0.91
S&P BSE Bharat 22 Index	3,624.78	-57.44	-1.56

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
PCJEWELLER	379.75	+23.35	+6.55
VAKRANGEE	245.45	+11.65	+4.98
BBTC	1519.90	+70.40	+4.86
RELIGARE	60.20	+2.55	+4.42
IPCALAB	625.25	+21.60	+3.58

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
WELCORP	158.75	-9.70	-5.76
APOLLOHOSP	1138.20	-69.45	-5.75
SUNTV	924.00	-52.95	-5.42
JINDALSTEL	251.70	-13.85	-5.22
MAXINDIA	99.35	-5.30	-5.06

టాప్ టర్నోవర్


కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
FORTIS	137.50	194.94	14659723
PNB	125.65	145.64	11728033
ICICIBANK	321.00	139.32	4329207
SBIN	271.75	106.36	3887817
FEDERALBNK	95.95	106.18	11057070

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	63.9222	యూరో	79.6790
యన్	60.0500	పౌండ్	89.5486

వజ్రాల ముసుగులో బురిడీ

- ఎగవేతదారులు మాల్యా, లలిత్ మోడీల జాబితాలో నీరవ్
- కనిష్ఠానికి మెహుల్ చోక్సీకి చెందిన గీతాంజలి జెమ్స్ షేర్లు
- పీఎన్బీ వ్యవహారంలో యూనియన్ బ్యాంక్, అలహాబాద్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్
- తొలుత రూ. 280 కోట్ల మోసం జరిగినట్టు ప్రకటన
- ఆపై అది రూ. 11,300 కోట్లకు పెరిగిన వైనం
- ఈ వ్యవహారంలో దాదాపు 30 బ్యాంకులు ఇరుక్కున్న వైనం
- వారిని రప్పించడం సులభం కాదంటున్న నిపుణులు
- ఈ కుంభకోణంలో పీఎన్‌బీకి దక్కే బీమా రెండు కోట్లేనట!
- తక్కువ బీమా కవర్ తీసుకున్న పీఎన్బీ
- ఇందులో మొత్తం స్కామ్ విలువ కవర్ కాదు
- ఇతర బ్యాంకులకు ఆయా మొత్తాలను పీఎన్బీనే చెల్లించాలని ఆర్బీఐ ఆదేశం



న్యూఢిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంక్ కుంభకోణం వెలుగు చూసినప్పటి నుంచి ప్రధాన నిందితుడు నీరవ్ మోడీ కనిపించటం లేదు. స్విట్జర్లాండ్ దేశం వెళ్లి ఉంటాడని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. గతంలో వివిధ బ్యాంకుల్లో వేల కోట్ల రూపాయల రుణాలు పొంది ఎగవేతకు పాల్పడిన లిక్కర్ కింగ్ విజయ్ మాల్యా కూడా కేసు నుంచి తప్పించుకునేందుకు లండన్‌లో తల దాచుకున్నాడు. ఇదే జాబితాలోకి వచ్చే 11వేల కోట్ల రూపాయల బ్యాంక్ కుంభకోణం ప్రధాన నిందితుడు నీరవ్ మోడీ కూడా లండన్‌లో ఉంటున్నాడు. తాజాగా నీరవ్ మోడీకి సన్నిహితుడైన మెహుల్ చెక్సీకి చెందిన గీతాంజలి జెమ్స్ శుక్రవారం ధమాల్ అంది. పీఎన్‌బీ మోగా స్కాం రేపిన ప్రకంపనలు జ్యుయలరీ షేర్లకు అశనిపాతంలా చుట్టుకున్నాయి. వేలకోట్ల స్కాంలో కీలకు నిందితుడైన మెహుల్ చెక్సీకి చెందిన గీతాంజలి జెమ్స్ శుక్రవారం కూడా ధమాల్ అంది. వరుసగా మూడో సెషన్‌లో అమ్మకాల వెల్లువ సాగడంతో 52వారాల కనిష్టాన్ని తాకింది. గీతాంజలి జెమ్స్ 20శాతం కుదేలైంది. ఇతర ఆభరణాల షేర్లలో తంగమైయిల్ జ్యువెలరీ 5 శాతం , త్రిభువన్ దాస్ భీంజీ జవేరి (టీబీజెడ్) 3శాతం, రాజేష్ ఎక్స్‌పోర్ట్ 1 శాతం నష్టపోయింది. పీసీ జ్యువెలర్స్ మాత్రం పాజిటివ్‌గా ట్రేడ్‌అయింది. కాగా ప్రభుత్వ రంగ దిగ్గజం పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ) ముంబై బ్రాంచీలో జరిగిన 177 కోట్ల డాలర్ల(సుమారు రూ. 11,400 కోట్లు) కుంభకోణంలో గీతాంజలి జెమ్స్‌పై కూడా కేసు నమోదుకావడంతో ఇన్వెస్టర్లు ఈ కౌంటర్లో మరోసారి భారీ అమ్మకాలకు తెరతీశారు. గీతాంజలి, గిన్ని, నక్షత్ర, నీరవ్‌మోదీ లాంటి అతిపెద్ద జ్యువెలర్స్‌నుపరిశీలిస్తున్నామని సీనియర్ అధికారి ఒకరు ప్రకటించారు. వివిధ బ్యాంకులతో వారి లావాదేవీలను సీబీఐ, ఈడీ పరిశీలిస్తోందని చెప్పారు. మరోవైపు ముంబై బ్రాంచీలో కుంభకోణం పీఎన్‌బీ షేరు సైతం వరుసగా మూడో రోజూ నష్టాలతోనే ముగిసింది. 2శాతం పతనమైంది. అటు ఈ భారీ స్కాం వెలుగు చూడటంలో మార్కెట్ రెగ్యులేటరీ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా సెబీ విచారణ ప్రారంభించింది. సెబీ, స్టాక్ ఎక్స్ఛేంజీలు ఇప్పటికే చోక్సీ తో సహా నీరవ్ మోదీకి మోడీకి అన్ని సంస్థల స్టాక్ మార్కెట్ ట్రేడింగ్, తదితర అంశాల విశ్లేషణ మొదలు పెట్టింది. సెక్యూరిటీ చట్టాలను ఉల్లంఘించిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని రెగ్యులేటరీ అధికారి తెలిపారు. పది రోజుల క్రితం తమ బ్యాంకులో రూ. 280 కోట్ల మేరకు మోసం జరిగిందని దేశంలో ఎస్బీఐ తరువాత రెండో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకుగా ఉన్న పంజాబ్ నేషనల్ బ్యాంకు సంచలన ప్రకటన చేసింది. రూ. 280 కోట్ల మోసం కాస్తా ఇప్పుడు రూ. 11,300 కోట్లకు పెరిగింది. ఈ మొత్తం మరింతగా పెరుగుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తుండగా, ఇప్పుడు మరో వార్త మరింత ఆందోళన కలిగిస్తోంది. ఈ మొత్తం వ్యవహారంలో పంజాబ్ నేషనల్ బ్యాంకుతో పాటు మరో 30 వరకూ బ్యాంకులు కూడా ఇరుక్కున్నట్టు భావిస్తున్నారు.

యూనియన్ బ్యాంకు, అలహాబాద్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు సహా పలు విదేశీ, స్వదేశీ బ్యాంకులకూ వందల కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని అంచనా వేస్తున్నారు. ఇక ఎవరో ఒకరిద్దరు ఉద్యోగులు రహస్యంగా నీరవ్ మోదీకి దోచిపెట్టినట్టుగా ఈ వ్యవహారం కనిపించడం లేదని కుంభకోణాన్ని విచారించేందుకు రంగంలోకి దిగిన అధికారులు భావిస్తున్నారు. లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్ విశ్వసనీయత ఏంటో తెలుసుకోకుండా పలు బ్యాంకులు రుణాలను మంజూరు చేయడంపైనా అనుమానాలు తలెత్తుతున్నాయి. నీరవ్ మోదీ వ్యవహారం 2010 నుంచి సాగుతోందని, 2015లో నరేంద్ర మోదీ కార్యాలయానికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, కుంభకోణం గురించి తొలిసారిగా వెల్లడించిన వ్యక్తి ఆరోపిస్తున్నాడు. ఇక ఇప్పటికే విదేశాలకు పారిపోయిన నీరవ్ ను అంత సులభంగా ఇండియాకు రప్పించలేమని విజయ్ మాల్యా, లలిత్ మోదీ వ్యవహారాలను చూసిన వారు అంటున్నారు. నీరవ్ భారత పౌరుడే అయినప్పటికీ, ఆయన భార్య అమీకి అమెరికా పౌరసత్వం, సోదరుడు నిషాల్ కు బెల్జియం పౌరసత్వం ఉన్నాయి. వీరిని ఇండియాకు రప్పించడం అంత సులభమేమీ కాదని అంచనా. కష్టపడి సంపాదించుకున్న డబ్బును బ్యాంకుల్లో దాచుకుంటుంటే, వాటినిలా మోసగాళ్లకు ధారాదత్తం చేయడం ఏంటని ప్రజలు బ్యాంకులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. జరిగింది వేల కోట్ల స్కాం.. అయితే బీమా ద్వారా వచ్చేది మాత్రం కేవలం రెండు కోట్లట! అవును, బ్యాంకింగ్ రంగంలోనే పెను సంచలనం రేపిన దాదాపు రూ. 11,300 కోట్ల పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) 'ఉద్యోగుల మోసం' ద్వారా ఏదైనా కుంభకోణం జరిగితే వచ్చే మొత్తానికి తీసుకున్న బీమా కవర్ మాత్రం చాలా తక్కువగా ఉందని ఉన్నతస్థాయి వర్గాలు తెలిపాయి. ఇది బ్యాంకు పరిస్థితిని మరింత దెబ్బతీసే విధంగా ఉందని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతానికి సుమారు రూ. 2 కోట్ల వరకు మాత్రమే నష్టపరిహార బీమా పాలసీని పీఎన్‌బీ కొనుగోలు చేసింది. ఇది వెలుగుచూసిన కోట్లాది రూపాయల మోసంలో 0.70 శాతం మాత్రమే కావడం గమనార్హం. ఇతర ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులు బీమా పాలసీ కింద వాణిజ్య, బిల్ డిస్కౌంటింగ్, సైబర్ బీమా కోసం ప్రత్యేకంగా ఈ సదుపాయాన్ని తీసుకున్నాయి. కానీ పీఎన్‌బీ మాత్రం అలా చేయలేదు. కొంతమంది ఖాతాదారులకు లబ్ధి చేకూర్చే దిశగా తమ సిబ్బంది తప్పుడు లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్ (ఎల్ఓయూ)ల ద్వారా కుట్ర పన్నినట్లు పీఎన్‌బీ చెప్పింది. ఈ కేసులో నిందితులు ఈ ఎల్ఓయూలను చూపించి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అలహాబాద్ తదితర 30 బ్యాంకుల నుంచి రుణాలు పొందినట్లు తెలిపింది. కాగా, పీఎన్‌బీ మధ్యవర్తిగా ఉండి ఇప్పించిన బ్యాంకులన్నింటికీ అంత మొత్తాన్ని పంజాబ్ నేషనల్ బ్యాంకే చెల్లించాలని రిజర్వు బ్యాంకు ఆదేశించినట్లు తెలుస్తోంది. బ్యాంకర్ల నష్టపరిహార పాలసీ కింద పీఎన్‌బీ దాదాపు రూ. 5 కోట్ల ప్రీమియంను చెల్లిస్తోందని యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ సంస్థ అధికారి ఒకరు తెలిపారు. అయితే, ఈ పాలసీ కింద స్కాం విలువ మొత్తం రాదనీ, ఆస్తి నష్టం, అగ్నిప్రమాదం, దోపిడీ, మోసాల కింద నిర్దిష్ట పరిమితులు మాత్రమే ఈ పాలసీ పరిధిలోకి వస్తాయని ఆయన చెప్పారు, ఆ విధంగా చూసుకుంటే ఈ మోసం వ్యవహారంలో కేవలం రెండు కోట్లు మాత్రమే అందుతుందని ఆయన చెప్పారు.

న్యూయార్క్‌లో తలదాచుకున్న నీరవ్

- మన్‌హట్టన్‌లోని లగ్జరీ సూట్‌లో నివాసం
- అక్కడికి దగ్గర్లోనే ఆయన నగల దుకాణం
- ఆయన్ను కలిసి వెళుతున్న చాలా మంది



న్యూఢిల్లీ: ఇండియాలోని రెండో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు పంజాబ్ నేషనల్ బ్యాంకు సహా, మరెన్నో బ్యాంకులను రూ. 11 వేల కోట్లకు పైగా మోసం చేసి విదేశాలకు చెక్కేసిన సెలబ్రిటీ జ్యూయెలర్ నీరవ్ మోదీ ఇప్పుడు ఎక్కడున్నాడో కనిపెట్టేశారు. ఆయన ప్రస్తుతం న్యూయార్క్, మన్‌హట్టన్ లోని జేడబ్ల్యూ మారియట్ ఎస్సెక్స్ హౌస్ లో ఉన్న ఓ సూట్ లో తన ఫ్యామిలీతో కలసి ఉంటున్నారు. అతను ఉంటున్న లగ్జరీ సూట్ కు నడిచి వెళ్లేంత దూరంలోనే ఆయన ఆధ్వర్యంలో నడుస్తున్న లూక్స్ మాడిసన్ అవెన్యూ జ్యూయెలరీ రిటైల్ స్టోర్ ఉండటం గమనార్హం. కాగా, భారత ప్రభుత్వం శుక్రవారం నాడు నీరవ్ మోదీ పాస్‌పోర్టును సీజ్ చేయాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. పంజాబ్ నేషనల్ బ్యాంకును మోసం చేసిన కేసులో నీరవ్ తో పాటు ఆయన భార్య, కుటుంబీకులు, వ్యాపార భాగస్వామి మెహుల్ చోక్సీలు నిందితులుగా ఉండగా, వారెవరూ ఇప్పుడు ఇండియాలో లేకపోవడం గమనార్హం. జనవరి 1న ఇండియాను వదిలిపోయిన ఆయన, చివరిగా జనవరి 23న దావోస్ లో జరిగిన వ్యాపారవేత్తల సదస్సులో పాల్గొని ప్రధాని నరేంద్ర మోదీతో కలసి ఓ ఫోటో దిగారు. కాగా, ప్రస్తుతం నీరవ్ ఉంటున్న లగ్జరీ సూట్ నుంచి న్యూయార్క్ సెంట్రల్ పార్కు కనిపిస్తుందని, అది 36వ అంతస్తులో ఉందని సమాచారం. ఇక కొన్ని మీడియా సంస్థలు ఆయన్ను కలిసేందుకు గురువారం నాడు ప్రయత్నించగా, నీరవ్ ఆయన భార్య బయటకు వెళ్లారని, పిల్లలు మాత్రమే ఇంట్లో ఉన్నారని అక్కడి ఉద్యోగులు వెల్లడించారని తెలుస్తోంది. బుధవారం రాత్రి ఆ సూట్ కు చాలా మంది వచ్చారని, నీరవ్ కుంభకోణం బయట పడ్డప్పటి నుంచీ అక్కడ చర్చలు సాగుతున్నాయని సమాచారం. రోజులో చాలాసార్లు నీరవ్ భార్య అమీ మోదీ బయటకూ, లోపలకూ తిరుగుతున్నట్టు కూడా మీడియా సంస్థలు గుర్తించాయి.

నీరవ్ మోడీని వదిలించుకోవడం ఎలా?
ఆలోచనలో పడిన ప్రియాంకా



న్యూఢిల్లీ: బ్యాంకులకు రూ. 11 వేల కోట్లకు పైగా ఎగ్గొట్టి, జనవరి 1న దేశాన్ని విడిచి పారిపోయిన నీరవ్ మోదీతో బ్రాండ్ అంబాసిడర్ డీల్ కుదుర్చుకుని, ఆయన సంస్థ 'నీరవ్ మోదీ' డిజైనర్ ఆభరణాల ప్రచారకర్తగా ఉన్న బాలీవుడ్ టాప్ హీరోయిన్ ప్రియాంకా చోప్రా, ఇప్పుడా డీల్ ను రద్దు చేసుకునే విషయంలో మల్లగుల్లాలు పడుతోంది. 'నీరవ్ మోదీ' సంస్థతో గతంలో తాను కుదుర్చుకున్న ఒప్పందాన్ని ఎలా రద్దు చేసుకోవాలన్న విషయంలో ప్రియాంక న్యాయ నిపుణుల సలహాలను కోరుతోందని, ఆమె తరఫు ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు.

నీరవ్ మోదీపై ప్రియాంకా చోప్రా దావా వేసిందని, కేసు పెట్టిందని వచ్చిన వార్తల్లో వాస్తవం లేదు. ఇదే సమయంలో ఆమె గతంలో కుదుర్చుకున్న కాంట్రాక్టును ఎలా వదిలించుకోవాలో ప్రయత్నిస్తున్నారు. లాయర్ల సలహాను ఇప్పటికే కోరారు. నీరవ్ పై ఆర్థిక కుంభకోణం ఆరోపణలు రావడమే ఇందుకు కారణం అని ఆ ప్రకటనలో ఉంది. కాగా, జనవరి 2017 నుంచి నీరవ్ మార్కెటింగ్ చేస్తున్న వివిధ రకాల ఆభరణాలకు ఈ 'క్వాంటికో' క్వీన్ ప్రచారం సాగిస్తోంది.

రైల్లో తత్కాల్ ప్రయాణికుల నిబంధనల సడలింపు
షరతులతో ఫుల్ రిఫండ్ కూడా

- టికెట్ రద్దు చేసుకుంటే షరతులకు లోబడి పూర్తి రిఫండ్
- రైలు మూడు గంటలు ఆలస్యమైతే పూర్తి చెల్లింపు
- దారి మళ్లించినా కూడా రిఫండ్

న్యూఢిల్లీ: భారతీయ రైల్వేల్లో ప్రయాణించాలని అప్పటికప్పుడు అనుకుని తత్కాల్ లో టికెట్లు బుక్ చేసుకునే వారికి ఇది శుభవార్తే. టికెట్ ను రద్దు చేసుకుంటే, కొన్ని షరతులకు లోబడి తత్కాల్ టికెట్లపైనా పూర్తి రిఫండ్ ఇస్తామని రైల్వే శాఖ వెల్లడించింది. ఈ-టికెట్లతో పాటు కౌంటర్ లో తీసుకున్న టికెట్లపైనా ఇది వర్తిస్తుందని రైల్వే శాఖ స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించిన షరతులను తెలువుతూ, టికెట్ తీసుకున్న స్టేషన్ కు రైలు మూడు గంటలు అంతకుమించి ఆలస్యమైతే పూర్తి రిఫండ్ లభిస్తుందని తెలిపింది. ఆ స్టేషన్ కు రాకుండా రైలును మరో దారిలో మళ్లించినప్పుడు తత్కాల్ టికెట్ పై పూర్తి రిఫండ్ లభిస్తుంది. ప్రయాణికులు ఎక్కాల్సిన కోచ్ ను అధికారులు అనుసంధానించకున్నా కూడా రిఫండ్ లభిస్తుంది. ఏసీ క్లాసులో రిజర్వేషన్ చేయించుకుని, లోయర్ క్లాసులో టికెట్ కన్ఫర్మ్ అయి, ప్రయాణించడం ఇష్టం లేకున్నా కూడా పూర్తి రిఫండ్ లభిస్తుంది. ఒకవేళ లోయర్ క్లాసులో ప్రయాణించేందుకు అంగీకరించిన ప్రయాణికుడికి ఆ వ్యత్యాసాన్ని రైల్వే శాఖ వెనక్కు తిరిగి ఇచ్చేస్తుంది.

15 ఏళ్లు నిండిన వాహనాలకు బ్రేక్?

న్యూఢిల్లీ: మీరు వాడుతున్న వాహనం వయసు 15 ఏళ్లు నిండిందా? అయితే ఇక రోడ్డెక్కడం కుదరదు. దేశంలో రోజురోజుకీ పెరిగిపోతున్న వాహన కాలుష్యాన్ని నివారించేందుకు కేంద్రం కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోంది. 15 ఏళ్లు నిండిన వాహనాలను రద్దు చేయాలని యోచిస్తున్నట్టు కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన విధానాన్ని రూపొందిస్తున్నామని, త్వరలోనే దీనికి తుది రూపు వస్తుందన్నారు. ఇందుకోసం నీతి ఆయోగ్‌తో కలిసి పనిచేస్తున్నట్టు చెప్పారు.

15 ఏళ్లు నిండిన వాహనాలను స్క్రాప్ (తుక్కు)గా మారుస్తామని మంత్రి తెలిపారు. దేశం ఆటోమొబైల్ రంగానికి ప్రధాన కేంద్రం కాబోతోందన్న గడ్కరీ.. వాహనాల తుక్కును వాహనాల విడిభాగాలు, ఇతర వస్తువుల తయారీకి ఉపయోగిస్తామని వివరించారు. ఫలితంగా ముడి సరుకులు మరింత చవగ్గా లభిస్తాయని, ఉత్పాదక వ్యయం గణనీయంగా తగ్గుతుందని అన్నారు.

అసెండస్- సింగ్‌బ్రిడ్జ్ కుక్ అవుట్ చాలెంజ్



హైదరాబాద్: ఆసియాలోనే అతి పెద్ద అర్బన్, బిజినెస్ స్పేస్ సొల్యూషన్స్ ప్రొవైడర్ అసెండస్- సింగ్‌బ్రిడ్జ్ వార్షిక పాన్ ఇండియా ఇంటర్ కార్పొరేట్ ఛాలెంజ్ గ్రాండ్ ఫైనల్‌ని హైదరాబాద్‌లో నిర్వహించింది. ఈ ఏడాది వార్షిక కార్పొరేట్ ఈవెంట్ థీమ్ కుక్ అవుట్ ఛాలెంజ్, ఫన్ కుకింగ్ ఈవెంట్‌లో బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, పూణేలలోని 8 అసెండస్- సింగ్‌బ్రిడ్జ్ ఐటి పార్కులు పాలుపంచుకున్నాయి. ఉద్యోగులు తమ రోజువారీ రొటీన్‌కు భిన్నంగా రోజంతా కూడా రుచికరమైన వంటల తయారీలో గడిపేందుకు కార్పొరేట్ కుక్అవుట్ ఛాలెంజ్ అవకాశం కల్పించింది. ఈ సందర్భంగా అసెండస్- సింగ్‌బ్రిడ్జ్ హైదరాబాద్ ఆపరేషన్స్, సీటీ హెడ్ సుబ్రతా కే సీ శర్మ మాట్లాడుతూ మా పార్కుల్లోని వారు వివిధ రంగాల్లో వారికి ఉన్న అసాధారణ నైపుణ్యాలను వెలికితెచ్చేందుకు మేం ఎల్లప్పుడు వేదికను అందించడానికి సిద్ధంగా ఉంటామన్నారు.

ప్రొటీన్ కాలిక్యులేటర్ ఆవిష్కరించిన ప్రొటినెక్స్



ముంబై: ప్రతీరోజూ ప్రొటీన్ ఫుడ్ తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించేందుకు ప్రముఖ పొటినెక్స్ తాజాగా ప్రొటీన్ కాలిక్యులేటర్‌ను ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆవిష్కరించింది. అండర్ -19 వరల్డ్ కప్ విన్నింగ్ ఇండియన్ క్రికెట్ కెప్టెన్ ప్రిథ్వి షా ఈ కాలిక్యులేటర్‌ను ఆవిష్కరించారు. ఈ కాలిక్యులేటర్ ఆధారంగా ప్రతీరోజూ తీసుకునే ప్రొటీన్ శాతాన్ని తెలుసుకోవచ్చు.అలాగే ప్రతీరోజూ డైట్‌లో ప్రొటీన్ ఎంత మోతాదులో తీసుకోవాలో దీని ద్వారా గ్రహించవచ్చు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ న్యూట్రిషనిస్టు రుబీ సౌండ్ మాట్లాడుతూ చాలామంది ప్రొటీన్ తీసుకోవడం గురించి సరైన అవగాహన లేదని అన్నారు. కాగా ఈ ప్రొటీన్ కాలిక్యులేటర్ ద్వారా మరింత అవగాహన పెంచుకోవచ్చన్నారు.

భారత్‌లో కాలుమోపిన డైసన్



న్యూఢిల్లీ: ప్రముఖ గ్లోబల్ టెక్నాలజీ సంస్థ డైసన్ భారత్‌లో తన వస్తూత్పత్తులతో కాలుమోపింది. దీనిలో భాగంగా ఢిల్లీలోని డిఎల్ఎఫ్ ప్రొమెనాడె మాల్‌లో తన డెమో స్టోర్‌ను ప్రారంభించింది. రాబోయే ఐదు సంవత్సరాల్లో భారత్‌లో వ్యాపార విస్తరణకు రూ. 1200 కోట్లను పెట్టుబడిగా పెట్టనున్నట్లు వెల్లడించింది. డైసన్ సంస్థను బ్రిటీస్ పారిశ్రామికవేత్త జేమ్స్ డైసన్ ఓం ప్రారంభించారు. సంస్థ భారత్‌లో ప్రోబ్లమ్ సాల్వింగ్ టెక్నాలజీని ప్రవేశపెట్టడంతోపాటు కోర్డ్ ఫ్రీ వాక్యూమ్ క్లీనర్స్, రివల్యూషనరీ హెయిర్ డ్రయర్, ఎయిర్ ప్యూరిఫయర్ మొదలైనవాటిని ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించింది. భారత్‌లో అత్యాధునిక సాంకేతికతను ప్రవేశపెడుతున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని డైసన్ బోర్డు చీఫ్ ఇంజనీర్, బోర్డు మెంబర్ జాక్ డైసన్ తెలిపారు.

క్రిప్టో కరెన్సీపై స్టేట్ బ్యాంక్ కీలక నిర్ణయం

- క్రిప్టో కరెన్సీ కొనుగోలుకు ఎస్‌బీఐ అడ్డుకట్ట
- క్రెడిట్, డెబిట్ కార్డులతో కొనుగోలుపై నిషేధం
- మాస్టర్, వీసా కార్డు సంస్థలతో చర్చలు



న్యూఢిల్లీ: క్రిప్టో కరెన్సీ కొనుగోలు విషయంలో భారతీయ స్టేట్ బ్యాంకు (ఎస్‌బీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. ఎస్‌బీఐ వీసా, మాస్టర్ కార్డులను ఉపయోగించి బిట్ కాయిన్లను కొనుగోలు చేయడంపై నిషేధం విధించేందుకు రెడీ అయింది. బిట్‌కాయిన్ సహా ఇతర క్రిప్టో కరెన్సీని కొనుగోలు చేయడానికి డెబిట్, క్రెడిట్ కార్డులను ఉపయోగించడంపై నిషేధం విధిస్తున్నట్టు సిటీబ్యాంకు ప్రకటించిన రెండు రోజులకే ఎస్‌బీఐ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

బిట్‌కాయిన్ లావాదేవీలపై ప్రభుత్వం, రిజర్వు బ్యాంకు ఆందోళన చెందుతున్నాయని, కాబట్టి ఇటువంటి వూహాజనిత కరెన్సీల లావాదేవీలకు అడ్డుకట్ట వేసేందుకు నిషేధం విధించాలని యోచిస్తున్నట్టు ఎస్‌బీఐ కార్డు ఎండీ, సీఈవో హర్‌దయాళ్ ప్రసాద్ పేర్కొన్నారు. క్రిప్టో కరెన్సీ లావాదేవీలను అడ్డుకునేందుకు వీసా, మాస్టర్ కార్డు నెట్‌వర్క్‌లతో చర్చలు జరువుతున్నట్టు హర్‌దయాళ్ తెలిపారు.

బిట్‌కాయిన్ లావాదేవీలు జరగకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇటీవల రిజర్వుబ్యాంకు అన్ని బ్యాంకులకు హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే ఎస్‌బీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇటీవల ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ బడ్జెట్ ప్రసంగంలోనూ క్రిప్టో కరెన్సీ గురించి ప్రస్తావించారు. భారత్‌లో ఇది చట్టబద్ధం కాదని, లావాదేవీలు జరిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మూడు రంగుల్లో నికా బ్లష్ ద్యూ



ముంబై: ప్రముఖ సౌందర్య సాధనాల ఉత్పత్తుల సంస్థ నికా రోజంతా మరింత అండంగా కనిపించేందుకు మరిన్ని ఉత్పత్తులను ప్రవేశపెట్టింది. రోజీ పింక్, బ్రైట్ కోరల్, రిచ్ పామ్ మొదలైన బ్లస్ ద్యూలను విడుదల చేసంది. వీటిలోని ప్రతీ ప్యట్రన్ లో రెండు షేడ్స్ ఉంటాయి. ఇవి అతివలు మరింత అందంగా, మృధువుగా కనిపించేందుకు దోహదపడతాయి. కాగా నికా సంస్థలను 2012లో పారిశ్రామికవేత్త ఫాల్గుని నాయర్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం దేశంలో ఆన్‌లైన్ బ్యూటీ రిటైలర్స్‌లో నికా ముందు వరుసలో ఉంది. నికా సంస్థ విస్తృత రీతిలో సౌందర్య ఉత్పత్తులను మార్కెట్‌లోకి తీసుకువచ్చింది. కాగా నికా మేకప్ ఆర్టిస్టులు, డెర్మటాలజిస్టులు, హెయిర్ స్టయిలిస్టుల సలహా సంప్రదింపులతో ఉత్పత్తులను మార్కెట్‌లోకి తీసుకువస్తుంటుంది.

అభివృద్ధి బాటన బోధ్ ట్రీ కన్సల్టింగ్

Bodhtree

హైదరాబాద్: ఐటీ కన్సల్టింగ్, సాఫ్ట్‌వేర్ సర్వీసులు అందించే ప్రముఖ బోద్‌ట్రీ కన్సల్టింగ్ లిమిటెడ్ తాజాగా డిసెంబరు 31, 2017తో అంతమైన మూడవ త్రైమాసిక ఫలితాలను వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో డిసెంబరుతో అంతమైన 9 నెలల కాలానికి బోధ్‌ట్రీ ఆదాయం రూ. 6.2 కోట్లు ఉన్నదని 2017లో ఇదే 9 నెలల కాలానికి రూ. 41.42 కోట్ల ఆదాయం సమకూరిందని సంస్థ తెలిపింది. గతంతో పోలిస్తే సంస్థ ప్రస్తుత ఆదాయం 55శాతం మేర పెరిగిందని పేర్కొంది. ఈ ఆదాయ వృద్ధి ఏటేటా పెరుగుదలను సూచిస్తున్నదని తెలిపింది. అలాగే గత డిసెంబరుతో అంతమైన 9 నెలల కాలానికి ఈబీఐటీడీ రూ. 7.74 వద్ద స్థిరపడిందని, 2017లో ఈడీబీఐ 3.31 కోట్లుగా నమోదైందని సంస్థ తెలిపింది.

ఉద్యోగ క్యాలెండర్‌ని వెంటనే ప్రకటించాలి

- రైతుల రుణాలను మొత్తం మాఫీ చేయాలి
- మేడ్చల్ టీ-జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో ప్రొఫెసర్ కోదండరాం

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిపోయిందని, దీనిని నిర్మూలించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని టీజేఏసీ ఛైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వివిధ శాఖలల్లో నెలకొన్న ఖాళీలను భర్తీ చే సేందుకు వెంటనే ఉద్యోగ క్యాలెండర్‌ను ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జవహర్ నగర్ లోని దళిత సంక్షేమ భవన్ లో టీ-జేఏసీ జవహర్ నగర్ ఛైర్మెన్ మేడ రవి అధ్యక్షతన నిరుద్యోగుల-రైతుల సదస్సు జరిగింది. ఈ యొక్క సదస్సుకు కోదండరాం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణలో ఉన్న ఊర్లల్లో వ్యవసాయం సరిగా లేక హైద్రాబాద్ నగరానికి వలస వస్తున్నారని, అందులో భాగంగానే మేడ్చల్ జిల్లాకు జవహర్ నగర్ ప్రాంతానికి చుట్టుముట్టు తెలంగాణ జిల్లాల నుండి ప్రజలు ఉపాది కోసం వచ్చారని, కానీ డంపింగ్ యార్డ్ కాలుష్యంతో ఇక్కడ వివిధ బస్తీలకు చెందిన ప్రజలు అనేక తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కుంటున్నారని చెప్పారు. డంపింగ్ యార్డ్ విష కాలుష్యం తో ఇక్కడి చెరువులు, కుంటలు కాలుష్యం బారిన పడ్డాయని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పి ఉపాధిని కల్పించాలని, ఇక్కడి పెద్ద కంపనిలల్లోని పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని, ఇండ్ల పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. మేడ్చల్ జిల్లాలో వ్యవసాయానికి అనువైన భూములు ఉన్నాయని కాబట్టి డంపింగ్ యార్డ్ ను మూసి వేసి వ్యవసాయానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.

సమస్యల పరిష్కార కోసం , పట్టాలు వచ్చేదాకా, డంపింగ్ యార్డ్ పోయే వరకు పోరాటం చేయడం కోసం కమిటీలను నెలకొల్పుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సధర్భంగా డంపింగ్ యార్డ్, పవర్ ప్లాంట్ , తాము ఎదుర్కుంటున్న వివిధ సమస్యలపై ఆయా కాలనీల నుండి పెద్ద ఎత్తులో వచ్చి కోదండరాంకు మెమోరాండం ఇచ్చారు.

ఉగ్రవాదం క్షమార్హం కాదు

- ఉగ్రవాదానికి ఇస్లాం వ్యతిరేకం ● దౌత్య సంబంధాలతోనే పొరుగు దేశాల సమస్యలు పరిష్కారం ● కుతుబ్‌షాహి టూంబ్స్‌ను పరిశీలించిన ఇరాన్ దేశాధ్యక్షుడు ● మక్కాలో ప్రార్థనలో పాల్గొన్న అనంతరం హసన్ రౌహానీ సందేశం ● రెండురోజుల పర్యటన ముగించుకుని ఢిల్లీకి పయనం ● బేగంపేటలో గవర్నర్ నరసింహన్ కేంద్ర మంత్రి ఆర్‌కె.సింగ్ ఘనంగా వీడ్కోలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రపంచంలోని ఉగ్రవాదానికి తాము వ్యతిరేకమని ఏ దేశంతోనూ శతృత్వాన్ని పెంచుకోమని, ఎల్లవేళలా శాంతినే కోరుకుంటామని ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాన్ అధ్యక్షుడు డాక్టర్ హసన్ రౌహాని తెలిపారు. ఇస్లామిక్ దేశాలతోపాటు, ప్రపంచంలో ఏ ఇతర దేశాలతోనూ తమకు శతృత్వం లేదని రౌహాని పేర్కొన్నారు. సమస్యలకు పొరుగుదేశాలతో ఘర్షణలు, ఉగ్రవాదం పరిష్కారంకావని, చర్చలు, దౌత్యసంబంధాలతోనే సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఇరాన్ అధ్యక్షుడు డా. హసన్ రౌహానీ నగరంలో రెండో రోజూ పర్యటించారు. అందులో భాగంగా శుక్రవారం ఉదయం షేక్‌పేట్‌లోని కుతుబ్‌షాహీ టూంబ్స్‌ను రౌహానీ సందర్శించారు. కుతుబ్‌షాహీ సమాధుల గురించి అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం మక్కామసీదుకు చేరుకొని అక్కడ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడైనా, ఎవరిపైనైనా వేధింపులు, అరాచకాలు జరుగుతుంటే వారిని కాపాడేందుకు ముస్లింలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. భూభాగంపై జరిగే అరాచకాలు, చెడును రూపుమాపేందుకే ఇస్లాం వచ్చిందని చెప్పారు. ఉగ్రవాద ఘటనలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆటంకంగా మారాయని రౌహాని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నగరం తనకు ఇష్టమైన ప్రదేశమని, ఇక్కడి ఇరానీ ఛాయ్, బిర్యానీ అంటే ఇష్టమని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం మక్కా మసీదును సందర్శించిన తొలి విదేశీ దేశాధినేత హసన్ రౌహానీయే కావడం విశేషం. కాగా.. అడిషనల్ సీపీ శివప్రసాద్, సౌత్‌జోన్ డీసీపీ సత్యనారాయణ బందోబస్తును పర్యవేక్షించారు. లాడ్‌బజార్, గుల్జార్‌హౌస్, జుల్లుఖానా, మోసాబౌలీ, హుస్సేనీ ఆలంలో రహదారులను పోలీసులు మూసివేయించి బందోబస్తు ఏర్పాటుచేశారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ పర్యటన ముగించుకుని రౌహాని ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఆయనకు బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ నరసింహన్, కేంద్రమంత్రి ఆర్‌కె.సింగ్ ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ, ఉన్నతాధికారలు అధర్ సిన్హా, మహేందర్ రెడ్డి, నవీన్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, వైసీపీలను కూడా పిలిచా... ఎందుకు రాలేదో

- న్యాయం జరగనప్పుడు ప్రభుత్వంపై కోపం
- ట్యాంక్ బండ్ సమీపంలో అంబేద్కర్‌కు పూలమాల వేసి నివాళి
- సమావేశానికి అధికార పక్షానికి కూడా ఆహ్వానం
- ప్రధాన ప్రతిపక్షం వైసీపీని కూడా పిలిచాను
- వారి పంథాలో వారు పోరాడుతున్నారు
- సమావేశాల తరువాత సబ్ కమిటీల ఏర్పాటు
- జనసేన అధినేత పవన్ కల్యాణ్

హైదరాబాద్,సూర్యబ్యూరో: ట్యాంక్ బండ్ సమీపంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి జనసేన అధినేత పవన్ కల్యాణ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. తాను చేపట్టిన జాయింట్ ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ సమావేశానికి తెలుగుదేశం, వైసీపీ కూడా ఆహ్వానించానని, కానీ వారు రాలేదని, అందుకు కారణాలు తనకు తెలియవని జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. శుక్రవారం హైదరాబాద్ లోని దస్ పల్లా హోటల్ కు వచ్చిన ఆయన, కమిటీ సమావేశం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ప్రమేయం లేకుండా రాష్ట్రాన్ని విభజించారని, న్యాయం జరగనప్పుడు ప్రభుత్వంపై కోపం వస్తుందని జనసేన అదినేత పవన్‌కల్యాణ్ అన్నారు. పాలకులు చేసిన తప్పులతో సామాన్యులు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రాంతాన్నైనా దీర్ఘకాలం వెనుకబాటుతనం పీడిస్తే దేశ సమగ్రతకే ప్రమాదం ఏర్పడుతుందని, దీంతో ప్రజల్లో తిరుగుబాటు తనం వస్తుందని పవన్‌కల్యాణ్ హెచ్చరించారు. ప్రత్యేకహోదా ఇవ్వలేమని కేంద్రం చెప్పాలని, ప్రజల్లో ఆశలు కల్పించి కాదంటే అశాంతి రగులుతుందన్నారు. రిజర్వేషన్ల విషయంలో ఉత్తరాంధ్రలో రెండు జాతుల మధ్య ప్రభుత్వమే చిచ్చుపెట్టిందని పవన్క్‌ల్యాణ్ ఆరోపించారు. ఏపీకి విభజన హామీల అమలు విషయంలో టీడీపీ, వైసీపీ నేతలు వాళ్ల పంథాలో పోరాడుతూనే ఉన్నారని అన్నారు.



జేఎఫ్సీ సమావేశాలు తరచుగా కొనసాగుతాయని, ఈ భేటీ తరువాత సబ్ కమిటీలను వేసే ఆలోచనలో ఉన్నామని కూడా పవన్ తెలియజేశారు. చాలామంది జేఎఫ్సీతో కలసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. కాగా, జేఎఫ్సీ తొలి సమావేశానికి నేతలు జయప్రకాశ్ నారాయణ, ఉండవల్లి అరుణ్ కుమార్, చలసాని శ్రీనివాస్, పద్మనాభయ్య, కొణతాల రామకృష్ణ, సీపీఐ నుంచి రామకృష్ణ, సీపీఎం నుంచి మధు, కాంగ్రెస్ నుంచి గిడుగు రుద్రరాజు, గౌతమ్ తదితరులు హాజరయ్యారు.

మొదటి పేజీ తరువాయి

జగన్ @1200



బహిరంగ సభలతో పాటు 5 చోట్ల ముఖాముఖి కార్యక్రాలలో పాల్గొన్నారు.

జగన్‌కు జననీరాజం

ప్రకాశం జిల్లా కందుకూరు నియోజకవర్గం లింగసముద్రం మండంలోని కొత్తపేట వద్ద ప్రకాశం జిల్లాలో ప్రవేశించిన వైఎస్ జగన్‌కు కందుకూరు ఇన్‌చార్జ్ తూమాటి మాధవరావు, జిల్లా పార్టీ అధ్యక్షులు బాలినేని శ్రీనివాసులరెడ్డి, ఎంపి వైవి సుబ్బారెడ్డి, పార్టీనేతలు, కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోఛ్చారణ తో ఆహ్వాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జగన్ కొత్తపేట నుండి పెంట్రాల, జంపాలవారిపాలెం గ్రామాల మీదుగా ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ యాత్ర ముందుకు సాగింది. నాలుగు ప్రాంతాల్లో జగన్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు.

రాళ్లపాడు ప్రాజెక్టు పరిశీలన

కందుకూరు నియోజకవర్గంలోని రైతులకు వరప్రదాయనిగా ఉన్న రాళ్లపాడు ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టు గత నాలుగేళ్లుగా సాగులోకి రావడంలేదు. ప్రాజెక్టులో నీటిని నిల్వ ఉంచేందుకు 2008లో ప్రతిపాదించిన సోమశిల కాలవ పనులు 600 మీటర్లు పూర్తి కాకపోవడం, వర్షాలు లేకపోవడంతో తాము పంటలను కోల్పోయామని రైతులు జగన్ దృష్టికి తెచ్చారు. దీంతో జగన్ రాళ్లపాడు డ్యామ్‌ను పరిశీలించి అక్కడ పరిస్థితులను ఆరా తీశారు. జగన్ మాట్లాడుతూ నాడు వైఎస్సార్ హయాంలో సోమశిల ప్రాజెక్టులో దాదాపు 80 శాతం పనులు పూర్తయ్యాయని కాని నాలుగేళ్లుగా 20 శాతం పనులను చంద్రబాబు పూర్తి చేయలేదని జగన్ తెలిపారు. పార్టీ అధికారం చేపడితే అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన రైతులకు హామి ఇచ్చారు.

జగన్‌ను కలిసిన బ్రాహ్మణల

ప్రజా సంకల్పయాత్రలో బ్రాహ్మణలు తమ సమస్యల గురించి జగన్‌కు వివరించారు. టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన బ్రాహ్మణ కార్పోరేషన్‌లో పెద్ద ఎత్తున నిదులు దుర్వినియోగం అవుతున్నాయని పేర్కొన్నారు. దీనిపై దృష్టి పెట్టాలని కోరారు. వైకాపా అధికారంలోకి వస్తే సమస్యలన్ని పరిష్కరం అవుతాయని బ్రాహ్మణలు విశ్వాసం వ్యక్తంచేశారు.

ముస్లీంలకు హామి

ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా లింగసముద్రంకు చేరుకున్న జగన్‌కు స్థానిక ముస్లీంలు, మహిళలు ఘన స్వాగతం పలికారు. జగన్‌తో ముస్లీంలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. అధికార తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అవుతున్న ముస్లీంలకు ఎలాంటి ప్రాధాన్యత లేకుండా పోయిందని జగన్ దృష్టికి తెచ్చారు. దుల్హన్ పథకం ప్రభుత్వం ప్రకటించిన దానికి దరఖాస్తు చేసిన నేటికి ప్రయోజనం లేదని పెళ్లినాడు దరఖాస్తుచేస్తే బిడ్డలు పుట్టిన తరువాత కూడా ఆ పథకం వచ్చే పరిస్థితి లేదని జగన్‌కు తెలిపారు. దీంతోపాటు డబ్బులు మంజూరు చేయాలంటే కోత విధిస్తున్నారని జగన్ దృష్టికి తెచ్చారు. దీంతో స్పందించిన జగన్ తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ముస్లీంలకు వివాహం రోజునే లక్ష రూపాయల అందేలా చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ప్రజాసంకల్ప యాత్ర బలిజపాలెం, రామకృష్ణపురంకు చేరుకుంది. ఇక్కడ 1200 కి. మీటర్లు పూర్తయిన సందర్భంగా జగన్ మొక్కను నాటారు. అక్కడ నుంచి యాత్ర బంగారక్కపాలెం వరకు కొనసాగింది.

నేడు జగన్ యాత్ర

90వ రోజు జగన్ ప్రజా సంకల్ప యాత్ర శనివారం బంగారక్కపాలెం నుంచి గాందీనగర్, వలేటివారిపాలెం, రాళ్లపాడు క్రాస్, పోలినేనిపాలెం క్రాస్‌రోడుడ, కూనిపాలెం క్రాస్‌రోడ్డు మీదుగా పోకూరు వరకు సాగనుంది.


పరీక్షపై చర్చ



ఎదుర్కోబోతున్నారో చెప్పాలని కోరాడు. అయితే, మోడీ మాత్రం ఆ ప్రశ్నకు ఆన్సర్ చెప్పకుండా 'నేను నీకు టీచర్‌ను అయి ఉన్నట్లయితే కచ్చితంగా నిన్ను జర్నలిజం వైపు వెళ్లాలని సలహా ఇస్తాను. ఎందుకంటే జర్నలిస్టులు మాత్రమే ఇలాంటి మెలిక ఉండే ప్రశ్నలు వేస్తారు' అని చెప్పారు. మరో విద్యార్థి టీచర్ విద్యార్థి మధ్య ఎలాంటి సంబంధాలు ఉండాలని ప్రశ్నించగా 'మన సమాజంలో టీచర్లంటే మన కుటుంబ సభ్యులే. వారితో ఎప్పటికీ చాలా దగ్గరి సంబంధాలను కొనసాగించాలి. మీ భవిష్యత్తును, వ్యక్తిత్వాన్ని మీ తల్లిదండ్రుల మాదిరిగా తీర్చిదిద్దేది వారే' అని మోడీ సమాధానం ఇచ్చారు. ప్రతి రోజు ఒక పరీక్ష వంటిదేనని, వాటన్నింటిని మనం ఎదుర్కోవాల్సిందేనని అన్నారు. ఇలా పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పి అందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పిన మోడీ వారి విలువైన సమయాన్ని వృథా చేసినందుకు సారీ అంటూ కార్యక్రమాన్ని ముగించారు.


విషయాన్ని విద్యార్థులు గుర్తు పెట్టుకోవాలని సూచించారు. సమయపాలన ఉండాలని చాలా మంది ప్రయత్నిస్తారని, దాని కోసం సామాజిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంటారని మోడీ చెప్పారు. అయితే, దాని వల్ల ఫలితాలను పొందలేరని, అందుకే డీఫోకస్ గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. దేవతలను పూజించాలని విద్యార్థులకు పెద్దలు సూచిస్తారని, అయితే, విద్యార్థులకు ఆత్మ విశ్వాసం లేకపోతే దేవతలు కూడా ఏమీ చేయలేరని అన్నారు. అంతే కాకుండా సోషల్ మీడియా ద్వారా వచ్చిన ప్రశ్నలకు కూడా మోడీ సమాధానం చెప్పారు. మంచి మార్కుల జాబితా రహస్యం ఉత్సాహంగా ఉండే మనసు మాత్రమే అని మోడీ చెప్పారు. ఎక్కువ ఉల్లాసంగా ఉండడం ద్వారా మెదడుపై ఒత్తిడి తగ్గుతుందని, దాంతో భారం తగ్గి తేలికగా పరీక్షలు రాసి విజయాలు అందుకోవచ్చని అన్నారు. ఎప్పుడూ ఏ దశలో కూడా నిరుత్సాహ పడవద్దని మోడీ కోరారు. అందుకు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంను ఉదాహరణగా చెప్పారు. ఏపీజే అబ్దుల్ కలాం ఎయిర్‌ఫోర్స్‌లో చేరాలని అనుకున్నారు. కానీ, అందులో విఫలం అయినా తన ప్రయత్నాన్ని ఆపకుండా మరో మార్గం ఎంచుకోవడంతో మంచి శాస్త్రవేత్త అయ్యారు అని కలాంను మోడీ గుర్తు చేశారు. అయితే, విద్యార్థుల నుంచి మోడీ ఊహించని ప్రశ్నలు కూడా వచ్చాయి. ఆ విద్యార్థుల్లో ఒక విద్యార్థి మోడీకి ఓ ప్రశ్న వేశారు. వచ్చే లోకసభ ఎన్నికల పరీక్షను మీరు ఎలా

నవ్యాంధ్రకు నవ బడ్జెట్



తగ్గిందని చెప్పారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఇంటర్నేషనల్ బెంచ్ మార్క్ చేరుకోవడానికి కృషి చేస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి– సీఐఐ భాగస్వామ్య సదస్సులో దీనిపై ప్రత్యేకంగా ఒక సెషన్ నిర్వహించి కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు. విభజన చట్టంలో ఇచ్చిన హామీల మేరకు కేంద్రం నుంచి సక్రమంగా సాయం అందడం లేదని చెప్పారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో అన్ని వనరులు ఉన్నప్పటికీ వృద్ధిలో మాత్రం వెనుకబడి వున్నాయని, సమగ్ర దృష్టి, సరైన దృక్పథం లేకపోవడమే ఈ జిల్లాల వెనుకబాటుకు కారణమని అన్నారు. అత్యుత్తమ విధానాలు అనుసరించడం ద్వారా ఈ జిల్లాలను అభివృద్ధిలో ముందువరుసలో నిలుపవచ్చని ముఖ్యమంత్రి చెప్పారు. వెనుకబడిన జిల్లాలపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామని తెలిపారు. విజ్ఞాన సముపార్జనతోనే వ్యక్తులు, సంస్థలు, సమాజాలు అభివృద్ధి చెందుతాయని ముఖ్యమంత్రి అన్నారు. ఏపీని విజ్ఞాన బాంఢాగారంగా మలచాలనేదే తన లక్ష్యమని, ఇందుకోసం ఎక్కడా రాజీ పడేది లేదన్నారు. సాంకేతికత వినియోగించుకోవడంలో రాష్ట్రం ముందంజలో ఉందని గుర్తుచేశారు. ఓడీఎఫ్ తరహాలో రాష్ట్రంలో పీహెచ్‌ఎఫ్ (పాట్ హోల్స్ ఫ్రీ)కి వెళ్లాలని నిర్దేశించుకున్నట్టు వెల్లడించారు. మార్చి తొలివారంలో బడ్జెట్ సమావేశాలు ప్రారంభించి 5న గవర్నర్ ప్రసంగం, 8న రాష్ట్ర వార్షిక బడ్జెట్ ప్రవేశపెడుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.పర్యటించారు. సమస్యను పరిశీలించారు. పేదల పక్షాన నిలబడే ముఖ్యమంత్రి కేసీఆర్ అని హరీశ్ రావు ప్రశంసించారు. తమది పేదల ప్రభుత్వమన్నారు. నిరుపేదల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలను చేపట్టామని గుర్తు చేశారు. కాంగ్రెస్ నేతల కబ్జా కుట్రలను సహించేది లేదని తేల్చిచెప్పారు. వీలైనంత త్వరగా శ్యామలకుంట బస్తీలో డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ ఆలోచనలకు తగ్గట్టుగా మంత్రి తలసాని పనిచేస్తున్నారని హరీశ్ రావు అభినందించారు. మంత్రులు హరీశ్ రావు,తలసాని పర్యటనకు మంచి స్పందన లభించింది. టీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున టూర్ లో పాల్గొన్నారు. హరీశ్ రావుకు అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. కాగా పాటిగడ్డ ఆధునిక రైతు బజార్ ను మంత్రులు హరీశ్ రావు, తలసాని ప్రారంభించారు. పాటిగడ్డలో మన కూరగాయలకు చెందిన 50వ ఔట్ లెట్ కు శ్రీకారం చుట్టారు. 100 మన కూరగాయల స్టాళ్ల ఏర్పాటే లక్ష్యమని హరీశ్ రావు చెప్పారు. రైతులు, వినియోగదారులకు మేలు చేసేందుకే ఈ వ్యవస్థను ప్రారంభించామని తెలిపారు. భవిష్యత్తులో ఆర్గానిక్ కూరగాయలను కూడా అందుబాటులోకి తెస్తామని ఆయన అన్నారు.అర్హులైన వారందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లను మంజూరు చేస్తామని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా... బండ రావిర్యాలలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి మహేందర్ రెడ్డి, జీహెచ్‌ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్, ఎంపీ బూర నర్సయ్య గౌడ్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. మొత్తం నాలుగు ఎకరాల్లో 828 ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ ఇండ్ల నిర్మాణానికి దాదాపు రూ. 71 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అనంతరం కేటీఆర్... పెద్ద అంబర్‌పేట్ నంచి బలిజగూడ మీదుగా కవాడిపల్లికి వెళ్లే మార్గంలో ఉన్న ఆర్‌అండ్‌బీ రోడ్డు వెడల్పు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

కేంద్ర పట్టణాభివృద్ధిమంత్రితో ఎంపీ వినోద్ భేటీ



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: కరీంనగర్ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేసేందుకు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరుతూ కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్దిప్ సింగ్‌ను టీఆర్‌ఎస్ ఎంపీ వినోద్ కలిశారు. ఈ విషయంపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని అనంతరం వినోద్ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. ఏడు మాసాల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ రాష్ట్ర ప్రభుత్వం సాయంతో స్పెషల్ పర్పస్ దక్కిందని అన్నారు. తర్వాత ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సాల్టెంట్ కూడా టెండర్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. దానికి సరిపడ నిధులు విడుదల చేయాలని కేంద్రమంత్రిని కలిసి కోరినట్లు వినోద్ వివరించారు. ఈ విషయమై ఆయన సానుకూలంగా స్పందించారని, పనులు ప్రారంభిస్తే నిధులు విడుదల చేస్తామని హర్దిప్ హామీ ఇచ్చారని వినోద్ పేర్కొన్నారు.


మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: రాష్ట్ర గృహ నిర్మాణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్ర కరణ్ రెడ్డికి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ బేగంపేటలోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం మంత్రి ఐకె రెడ్డికి కేటీఆర్ పుష్పగుచ్ఛం అందజేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదినోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. హౌజింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ మడుపు భూంరెడ్డి, ఎమ్మెల్యేలు ఎర్రబెల్లి దయాకర్ రావు, గువ్వల బాల రాజు, భాస్కరరావు, గృహ నిర్మాణ శాఖ స్పెషల్ సీఎస్ చిత్ర రామచంద్రన్, ఇతర ప్రముఖులు మంత్రికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

కన్నడిగులకు నీరు



విడుదల చేయాల్సిందేనని కోర్టు స్పష్టం చేసింది. బెంగళూరు నగరవాసుల తాగునీటి అవసరాలకు 4.75 టీఎంసీలు కేటాయిస్తున్నట్టు తీర్పు ఇచ్చిన సుప్రీం కోర్టు కేరళ, పుదుచ్చేరి వాటాలలో ఎటు వంటి మార్పూ లేదని పేర్కొంది. నదీ జలాలు జాతీయ సం పద అని, తాము ఇస్తున్న తీర్పు 15 సంవత్సరాల పాటు అమలులో ఉంటుందని, ఆ తరువాత మారిన పరిస్థితులను అనుసరించి, తీర్పును సమీక్షించాలని రాష్ట్రాలు కోరవచ్చని తెలిపింది. కావేరీ నదీ జలాల విషయంలో ఎగువన ఉన్న కర్నాటక, దిగువన ఉన్న తమిళనాడు కొన్ని దశాబ్దాల నుంచి గొడవలు పడుతుండగా, సుప్రీం కోర్టు తీర్పు తరువాత తమిళనాడులో ముఖ్యంగా చెన్నైలోని కన్నడిగుల ఆస్తులపై దాడులు జరగవచ్చని నిఘా వర్గాల నుంచి సమాచారం అందడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. చెన్నైలోని కర్నాటక విద్యా సంస్థలు, కర్నాటక బ్యాంకు శాఖలు, ఉడిపి హోటల్స్, భారీగా పోలీసు భద్రతను ఏర్పాటు చేశారు. కాగా, ఎగువన ఉన్న కర్నాటకకు కొంత వ్యతిరేకంగా తీర్పు ఉండవచ్చని, ఆపై దాన్ని ఆ రాష్ట్రం పాటించదని తమిళనాడు ప్రజలు భావిస్తుండగా, తమకు తాగేందుకే నీరు లేకుంటే, దిగువకు వాటా ఎందుకు ఇవ్వాలని కర్నాటక వాసులు ప్రశ్నిస్తున్న పరిస్థితి.

చిత్తూరు జిల్లాలో విషాదం



అందులోనే స్పృహ కోల్పోయారు. వాళ్లను పైకి లాగేందుకు ప్రయత్నించిన మరో ముగ్గురు కార్మికులు కూడా అపస్మారక స్థితికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు హుటాహుటిన అక్కడకు చేరుకుని మురుగు కాలువ పైకప్పును పెళ్లగించి వారిని వెలికితీశారు. వీరిని చికిత్స కోసం పలమనేరు ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా నలుగురు మార్గమధ్యలోనే మృతి చెందారు. మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మరో కార్మికుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనతో మొరం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా...

వెంకటేశ్వర హేచరీస్ ప్రమాద ఘటనలో మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ప్రభుత్వం రూ. 10లక్షలు, హేచరీస్ రూ. 15లక్షల పరిహారం చెల్లించనుంది. మృతుల కుటుంబాలను కలెక్టర్ ప్రద్యుమ్న, ఎమ్మెల్సీ దొరబాబు పరామర్శించారు. మృతుల భార్యలకు వితంతు పెన్షన్లు ఇస్తామని కలెక్టర్ ప్రద్యుమ్న హామీ ఇచ్చారు. హేచరీస్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. చిత్తూరు జిల్లా పలమనేరు మండలం మొరంలో డ్రైనేజీని శుభ్రం చేసేందుకు దిగి బురదలో కూలీలు కూరుకుపోవడంతో ఊపిరాడక ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిదే. మృతులు రెడ్డప్ప, రమేష్, రామచంద్ర, కేశవ, గోవిందస్వామి, బాబు, వెంకటరాజుగా గుర్తించారు. తీవ్ర అస్వస్థతకు గురైన శివ అనే వ్యక్తిని వెంటనే బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. మృతులను పోస్టుమార్టం నిమిత్తం పలనేరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బంధువుల ఆర్తనాదాలతో పలమనేరు ఆస్పత్రి వద్ద విషాదఛాయలు అలముకున్నాయి. యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

ఘటనపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి

చిత్తూరు జిల్లా పలమనేరు మండలం మొరంలోగల హెచరీస్ కంపెనీకి చెందిన డ్రైనేజీలోకి దిగి ఏడుగురు మృత్యువాత చెందడంపై ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలువుతున్నానన్నారు. అలాగే బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని జగన్ కోరారు. కాగా ప్రజాసంకల్పయాత్ర పేరిట జగన్ నిర్వహిస్తున్న పాదయాత్ర ప్రస్తుతం ప్రకాశం జిల్లాలోకి చేరిన సంగతి తెలిసిందే.

నాలుగేళ్లలో ప్రపంచ స్థాయి రాజధానా?


- అసెంబ్లీ తాత్కాలిక భవనాల కోసం రూ. 800 కోట్ల ఖర్చు అవసరమా?
- మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు

విజయవాడ,మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీరువల్లే రాష్ట్రానికి అన్యాయం జరిగిందని మాజీమంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మండిపడ్డారు. కేంద్ర నిధులపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వడ్డే శోభనాద్రీశ్వరరావు శుక్రవారమిక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు అనుభవాన్ని చూసి ఆనాడు ప్రజలు ఓటు వేశారు. కానీ అందుకు భిన్నంగా ప్రతిచోటా అవినీతి పెరిగింది. రాష్ట్రంలో బాధ్యతారహితంగా పాలన సాగుతోంది. ప్రజాధనంను మంచినీళ్ల ప్రాయంగా దుబారా చేస్తున్నారు. ప్రపంచస్థాయి రాజధానిని నాలుగేళ్లలో ఎలా నిర్మిస్తారు. ఏడాదికి నలభై నుంచి యాభై రోజులు వాడుకునే అసెంబ్లీ సమావేశాలకు తాత్కాలిక అసెంబ్లీ భవనాలు ఎందుకు? అసెంబ్లీ తాత్కాలిక భవనాల కోసం రూ.800 కోట్లు ఖర్చు అవసరమా? భోగాపురంలో విమానాశ్రయం నిర్మాణానికి ఎయిర్‌పోర్టు అథార్టీ ముందుకొస్తే టెండర్లు ఎందుకు రద్దు చేశారు? పోలవరం పనులను కేంద్రం నుంచి ఎందుకు లాక్కున్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబే తామే నిర్మిస్తామని బాధ్యత తీసుకున్నారు. ప్రాజెక్ట్ తొందరగా నిర్మాణం జరుగుతుందని అందరూ భావించారు. అరుణ్ జైట్లీ స్పెషల్ ప్యాకేజీ ప్రకటించే సమయంలోనూ ఇరిగేషన్ కాంపోనెంట్ మాత్రమే ఇస్తామని అన్నారు. రీ సెటిల్ మెంట్, రిహాబిలిటేషన్ గురించి మాట్లాడలేదు. సుమారు 21 వేల కోట్లు ఖర్చు అయ్యే అంశంపై స్పందించలేదు. దీనిపై ఆనాడే చంద్రబాబు ఎందుకు నోరు మెదపలేదు. ఆర్ ఆర్ ప్యాకేజీలు ఇవ్వకుండానే ఎలా ప్రాజెక్ట్ పూర్తవుతుంది. 9,10 షెడ్యూల్‌లోని సంస్థల విభజనపై తెలంగాణతో ఎందుకు లాలూచీ పడ్డారు. రెండు రాష్ట్రాల మధ్య సయోధ్య కుదరడం లేదని కేంద్రానికి ఎందుకు రిఫరెన్స్ పంపలేదు. మూడేళ్ల వరకు రాష్ట్రపతి జోక్యం చేసుకునే గడువును కూడా వృదా చేశారు.

ఎన్నోచోట్ల తెలంగాణ ప్రభుత్వంతో మోహమాటానికి పోతున్నారు. దీని వెనుక వున్న అసలు కారణాలు ఏమిటీ అంటూ వడ్డే శోభనాద్రీశ్వరరావు సూటిగా ప్రశ్నలు సంధించారు.

లకారం పాపం ఏవరిది?

- 180 ఎకరాల నుంచి ఎందుకు తగ్గింది
- దీనిలో ఏ పార్టీ బాధ్యత ఎంత ?
- ఇప్పుడు మాట్లాడుతున్న పెద్దలకు తెలియదా?
- ఎవరి కాలంలో అక్రమాలకు గురైంది?



(సూర్యబ్యూరో-ఖమ్మం) ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఉన్న లకారం చెరువు ఎందుకు తగ్గింది. ఏలా అక్రమణలకు గురైంది. అభివృద్ధి పేరుతో దీన్ని లీజుల కిచ్చింది ఏవరు? అప్పుడు అధికారంలో ఉన్న పార్టీ ఎవరిది? దానికి నాయకత్వం వహించిదేవరు? అసలు లకారం పాపం ఏవరిది? అనే చర్చ జరుగుతుంది. లకారం చెరువు చుట్టు 23 కోట్ల రూపాయలతో బండ్ నిర్మించారు.మధ్యలో ట్యాంకు కట్టి నీటితో నింపారు కనుక దీన్ని ట్యాంకు బండ్ అంటున్నారు. దీని చుట్టు వాకింగ్ ట్రాక్ తో పాటు, టైల్స్‌తో అందంగా అలంకరించారు. పర్యాటకులు వచ్చి కూర్చునేందుకు బల్లలు ఏర్పాటు చేశారు. వచ్చిన వారికి టీ, ఫలహారాల కోసం క్యాంటిన్ల ఏర్పాటు చేస్తున్నారు. ఈ లాంటి ట్యాంక్ బండ్ రాష్ట్రంలో హైద్రాబాద్ తరువాత ఇక్కడే ఉందని సంబరపడి పోతున్నారు. నిజానికి ట్యాంక్ బండ్ ఏర్పాటు మంచిదే కాని దీని పేరుతో జరుగుతున్న దుబారాకు ఎవరు బాధ్యత వహిస్తారు. ఇది ఎంతవరకు ఉపయోగపడుతుంది. కార్పొరేషన్ పరిధిలోని 4 లక్షలమందికి ఇది ఉపయోగమా ? దీనికి అసలు నిజంగా అంతా ఖర్చు అవుతుందా? మిషన్ కాకతీయ పరిదిలో ఇంత ఖర్చుచేసే సదుపాయం ఉందా? ఉంటే అన్ని జిల్లాలలో ఇదే విధంగా ఇంత ఖర్చు చేస్తున్నారా? అనే దానిపై అనేక అనుమానాలు ఉన్నాయి. గత మూడు సంవత్సరాలుగా దీని నిర్మాణం చేస్తునే ఉన్నారు. మిషన్ కాకతీయ ఫథకం నుంచి దీనికి 17 కోట్లు ఇచ్చినట్లు స్వయనా రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు చెప్పారు. మిగతా 6 కోట్లు ఇతర ఏజన్సీల నుంచి ఖర్చుచేశారు. ప్రారంబించిన వెంటనే రోడ్లు చెడిపోవటం తారు లేచిపోవటం ఫుట్‌పాత్‌కు వేసిన టైల్స్ పక్కకు జరగటం అక్కడ దర్శనమిస్తున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే దీని నిర్మాణం సరిగా లేదనే విమర్శలు వస్తున్నాయి. చివర రోజుల్లో నిర్మాణ పనులపై కాంట్రాక్టర్‌ను పరుగులు పెట్టించారు. ఆయన పూర్తి కాలేదు. పూర్తి కాకుండానే ప్రారంభం ఎందుకు చేయాల్సి వచ్చిందో ఎవరికి అర్థంకాని విషయం. దీని ప్రారంభ సందర్భంగా 5కె రన్ నిర్వహించారు. దీనికి సినీ కళాకారుల తళుకులు విదేశీ సోగసులు జోడించారు. ఖమ్మంలో ఉన్న కొంత మంది వ్యాపారులు ఇతర ప్రముఖులు 5కె రన్‌కు ఇతోదికంగా సహయం అందించారు. ఈ నెల 11న ఖమ్మంలో 5కె రన్ నిర్వహించారు. ఇందలో వేల సంఖ్యలో ప్రజలు ఉత్సహంగా పాల్గొన్నారు. ఖమ్మంలో ఈ లాంటి ఈవెంట్స్ జరగాలనే ప్రజల కోరికకు ఇది అద్దం పట్టింది. చాలా నగరాల్లో పెద్దపెద్ద పార్కులు ఉన్నాయి. కాని ఖమ్మంలో లేక పోవటంతో వెలితిగానే ఉంది. అసలు లకారం చెరువుకు వందల యేళ్ళ చరిత్ర ఉంది. ఖమ్మం పట్టణానికి గ్రౌండ్ వాటర్ పెంచటంతో పాటు చుట్టుపక్కల ఉన్న గ్రామాల రైతులు తమ భూములు సాగుచేసుకునే ఈ చెరువు ఏర్పాటు అయింది. ఈ చెరువు నిండితే గొల్ల గూడెం చెరువుకు నీరు అలుగు ద్వారా వెలుతుంది. దీనికి పై నుంచి నీరు వస్తుంది. వచ్చే నీరు రాకుండా బండ్ కట్టడంతో ఈ నీరు పోయొందుకు మార్గం లేకుండా పోయింది. ఇది ఇలాగే ఉంటే ఖమ్మంలోని చాలా ప్రాంతం నీట మునగటం ఖాయం అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అంతకు ముందు పై నుంచి వచ్చిన వరద చెరువులోకి నేరుగా వచ్చేది. కాని ఇప్పుడందుకు ఆవకాశం లేదు. ట్యాంకును నాగార్జున సాగర్ నీటితో నింపారు. అదే నీరు అలాగే నిల్వ ఉంటే వాసన రావటం ఖాయం. ఇప్పటికే చుట్టు ఉన్న మురుగు కాల్వ నీటి వల్ల ఇబ్బంది ఉంది. వర్షాకాలంలో మరింత ఇబ్బంది ఎర్పడటం తప్పదు. ఎన్నో సంవత్సరాలుగా ఉన్న లకారం చెరువు కాల క్రమేణా పట్టణం అభివృద్ధి చెందటంతో దాని చుట్టూ నిర్మాణాలు వెలిశాయి. ప్రధానంగా తెలుగుదేశం హయంలో దీని చుట్టు ఉన్న భూములను పట్టణ అభివృద్ధి పేరుతో పెద్ద పెద్ద రిక్రియేషన్ క్లబ్‌లకు,ఇతర పెద్దలకు అప్పనంగా అప్పగించారనే విమర్శలు ఉన్నాయి. అంతకు ముందు నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన కాలువలు ఉన్నాయి. వాటి ఎలైన్ మెంట్‌లు లేకుండా చేశారు. వాటిని ఆక్రమణ దారులు అక్రమించుకున్నారు. మల్టీస్టోరుడ్డు బిల్డింగ్‌లు వేలిశాయి. పేదలు ఆ ప్రాంతాలలో గుడిసెలు వేస్తే వారిని బలవంతగా అక్కడ నుంచి తరలించారు. ఇదేమిటంటే కోర్టు ఆదేశాలు అన్నారు. పేదల నుంచి తొలగించిన భూములు ఎక్కడ ఉన్నాయి ఎవరి ఆధినంలో ఉన్నాయనే వివరాలు అధికారులే చెప్పాలి. లకారం చెరువును అనేక మందికి అప్పగించారు. అదికూడా లీజు పేరుతో అతి తక్కువ ధరలకు భడాబాబులకు కట్టబెట్టారు. ఓయాసిస్ అన్నారు. సీక్వెల్ రిసార్ట్సు అన్నారు. పార్కు ఏర్పాటు చేశారు. కాని అందులోకి వెళ్లాలంటే సామాన్యులకు అందుబాటులో లేకుండా చేశారు. డబ్బులుంటేనే ఎంట్రన్సు పెట్టారు. ఇదేమంటే యూజర్ చార్జీలు అంటుజేబులు ఖాళీచేస్తున్నారు. ఇలాంటిది అమెరికాలోనే ఉండదని ఘనంగా చెప్పుకొచ్చారు. తీరా ఆ ప్రభుత్వం పోయింది. తరువాత వీటిని పట్టించుకున్న వారు లేకుండా పోయారు. లీజుల పేరుతో తీసుకున్న భూముల కన్నా ఎక్కువగా అక్రమించి నిర్మాణాలు చేపట్టారనే విమర్శలు ఉన్నాయి. దీనిపై విచారణ జరపాలని విపక్షాలు డిమాండ్ కూడా చేశాయి. కాని ఇంత వరకు ఏలాంటి విచారణలు జరగలేదు. అధికారులు ఏ ప్రభుత్వం వస్తే వారు చెప్పినట్లుగా నడుచుకోవటం షరా మాములైంది. లేక పోతే వారిని ఇబ్బందులకు గురిచేసే ఆవకాశం ఉండటంతో వారు కూడా తమకు ఇష్టం ఉన్నాలేక పోయినా అధికార పార్టీ చెప్పినట్లు నడుచుకోక తప్పటం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వ భూములను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్ ఉంది. ప్రధానంగా లకారం చుట్టుపక్కల ఉన్న కోట్లాది రూపాయాల విలువైన భూములను కోట్టేసేందుకు అనేక మంది అధికార పార్టీ అండతో సిద్దమౌతున్నట్లు తెలుస్తుంది. ఖమ్మంలో ఖాళీ జాగాలు కనపడితే చాలు వాటిని కొట్టేసేందుకు ఒక గ్యాంగ్ కన్నేసింది. ఇటీవల ఈ లాంటి సంఘటనే ఒకటి జరిగింది. బైపాస్ రోడ్డులో జర్నలిస్టులకు ఇచ్చిన స్థలం ఖాళీగా ఉండటంతో అధికారుల ద్వారా దాని గురించి తెలుసు కున్న ఆ గ్యాంగ్ తెల్లారే సరికి దాన్ని శుభ్రం చేయించేందుకు ఒక పోక్లైన్‌ను పంపింది. దాని అసలు యజమాని వచ్చి లబోదిబో మన్నాడు . రెవిన్యూ అధికారులను ఆశ్రయించాడు. నానా రకాలుగా బెదిరించిన అధికారులు వారిని ప్రసన్న చేసుకోవటంతోనే దాని జోలికి రాకుండా పోయారు. పట్టణంలో ఇలాంటి సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయనే విమర్శలు ఉన్నాయి. పేదవాడికి ఇంటో ఎవరన్న చనిపోతే డెత్ సర్టిఫికెట్ రావటానికి నెలల తరబడి నిబంధనల పేరుతో ఇబ్బందులు పెట్టే అధికారులు ప్రభుత్వ భూములను ఆక్రమించి వాటిని లీగలైజ్ చేసుకుంటుంటే ఇతోదికంగా వారికి సహకరించటం ప్రజల సహనాన్ని పరీక్షించటమే???

వివాదాల్లో రైతుల ఆసుపత్రి-కార్యక్రమానికి మంత్రుల దూరం



- రంగంలోకి దిగిన కేటీఆర్ : మంత్రులకు ఫోన్
- ఎంపి, ఎమ్మెల్యే వైఖరిపై తుమ్మల ఆగ్రహం
- జిల్లా టిఆర్‌యస్‌లో విభేదాలు
- బహిరంగ సభకు అనుమతి నిరాకరణ
- అవినీతి ఆరోపణలతో సర్కార్ ఆగ్రహం
- జిల్లా మంత్రి తుమ్మల పాల్గొనే ఆవకాశం

(ఖమ్మం,సూర్యబ్యూరో) : ఖమ్మంజిల్లా కేంద్రసహకార బ్యాంకు రైతుల పేరుతో ప్రారంభించనున్న ఆస్పత్రి వివాదాల్లో చిక్కుకుంది. ఖమ్మంజిల్లా టిఆర్ యస్‌లో ఇప్పటి వరకు దాగి ఉన్న అంతర్గత పోరు బహిర్గతమైంది. జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే అజయ్‌కుమార్‌ల మధ్య యుద్దానికి దారి తీసింది. ఎంపి, ఎమ్మెల్యేలు రేపు జరిగే కార్యక్రమాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు అత్యంత విశ్వసనీయ సమా చారం. వీరే స్వయంగా మంత్రి కేటీఆర్ దగ్గర కూర్చొని ఆస్పత్రి ప్రారంబోత్స వానికి వెళ్లవద్దని మంత్రులకు చెప్పించినట్టు తెలుస్తుంది. కేటీఆర్ జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు పోన్ చేయగా ఆయన ఎంపి, ఎమ్మెల్యేల తీరుపై భగ్గుమన్నట్లు సమాచారం. ఆస్పత్రి ప్రారంభం గూరించి ఎంపి, ఎమ్మెల్యేలకు సమాచారం లేదని మంత్రి కేటీఆర్ చెప్పటంతో లకారం ప్రారంబోత్సవానికి లోకల్ ఎమ్మెల్యే ఏవరిని పిలిచారని నిగ్గతీసినట్లు తెలుస్తుంది. పిడమర్తిరవి, కొండబాల కోటేశ్వరరావు, బేగ్‌లను ఎందుకు పిలకవలేదని అన్నట్లు తెలు స్తుంది. దీంతొ ఆస్పత్రి ప్రారంభం కాకుండా పార్టీలోని పెద్దలే అడ్డుపడు తున్నారనే అభిప్రాయాలు ఉన్నాయి. దీని ప్రారంబోత్సవానికి ఆరడజను మంది మంత్రులు వస్తారని స్వయంగా విజయ్‌బాబే చెప్పినప్పటికి కార్యక్రమానికి దూరంగా ఉండాలని పార్టీ ఆదేశించిందనే విషయాలు గుప్పుమన్నాయి. కేటీ ఆర్ రంగంలోకి దిగటంతో టిఆర్‌యస్‌లో నెలకొన్న గందరగోళ ఎటుదారి తీస్తుందోననే చర్చకు దారితీసింది. ఖమ్మం డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్ బాబు రైతు సంక్షేమ ట్రస్టుపేరుతో ఏర్పాటు చేసిన ఈ ఆస్పత్రి సహకార చట్టా నికి విరుద్దమని ఆశాఖ అధికారులు తేల్చిచెప్పారు. రైతుల ఖాతాల నుంచి దీని కోసం నిధులు వసూల్ చేయటం అక్రమమేనని నిర్దారించారు. అసలు ఖమ్మం జిల్లా కేంద్రసహకార బ్యాంక్ పాలక వర్గాన్ని రద్దుచేయాలని సిపార్సుచేశారు. అయినప్పటికి దీన్ని ఎట్టి పరిస్థితుల్లో ప్రారంభించి తీరాలనే పట్టుదలతో ఉన్న బ్యాంకు చైర్మన్ ఈనెల 17 వతేదీన అట్టహసంగా ప్రారంభించేందుకు ముహర్తం ఖరారు చేసుకుని ఆహ్వానపత్రాలు పంపిణిచేశారు. కాని మంత్రులు రావట ంలే దని తెలియటంతో కార్యక్రమాన్ని కుదించారు. ప్రారంబోత్సవానికి మంత్రి తు మ్మల నాగేశ్వరరావు ఒక్కరు మాత్రమే హాజరౌతున్నట్లు సమాచారం. అయితే అది అధికారిక కార్యక్రమం కాక పోవటంతో ఆయన జిల్లా పర్యటన విడుదలైనప్పటికి అందులో ఆస్పత్రి ప్రారంబోత్సవం లేదు. అయినప్పటికి ఆయన తానుకు వెళ్లక తప్పదని మంత్రి కేటీఆర్‌కు స్పష్టచేసినట్లు సమాచారం. జిల్లా కేంద్రసహకార బ్యాంకు అధికారులు కూడా ఏవరు వెళ్లటంలేదని తెలుస్తుంది. వెళ్లితే వారికి ఇబ్బందులు ఉంటాయనే అభిప్రాయాలు వక్తం అవుతున్నాయి.

అనేక అపోహలు, అవినీతి, నిధుల దుర్వినియోగం , చట్ట విరుద్దం అని ఆశాఖ అధికా రులే పేర్కొనటంపై పెద్ద ఆస్పత్రి ప్రారంబోత్సవంపై విమర్శలు వెల్లువేత్తుతు న్నా యి. ఇప్పటికే రాష్ట్ర అధికారులు దీనిపై నివేధిక సమర్పించినప్పటికి ఏలాం టి నిర్ణయం తీసుకోలేదని తెలుస్తుంది. పెద్ద ఎత్తున అక్రమాలు జరిగి రైతుల పేరు తో నిధులు వసూల్ చేయటం నేరంగా పరిగణిస్తున్నారు. దీని ప్రకారం సంబ ందిత అధికారులు పాలక వర్గంపై చర్యలు తీసుకునే ఆవకాశం ఉంది. అయితే డిసిసిబిలో ఏలాంటి నిధుల దుర్వినియోగం జరగలేదని డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్‌బాబు చెబుతున్నారు. రైతులు పెద్దపెద్ద జబ్బులు చేస్తే ఖరీదైన వైద్యం చే యించుకోలేక పోతున్నారనే ఉద్దేశ్యంతోనే ఆస్పత్రి ఏర్పాటు చేసేందు కు ముం దుకు వచ్చినట్లు చెప్పారు. వైద్య ఖర్చులో 50శాతం రైతులకు తక్కువ ఖ ర్చు తోనే వైద్యం అందించనున్నట్లు చెబుతున్నారు. దీనిపై వివాదం నేపద్యంలో ఆస్ప త్రి ప్రారంబోత్సంకు మంత్రులు దూరంగా ఉండటంతో హట్ టాపిక్‌గా మారింది.

డబుల్‌కు తక్కువ ధరకే స్టీల్


- స్టీల్ కంపెనీలతో కుదిరిన ఒప్పందం
- రూ.43,660కే మెట్రిక్ టన్ను ఉక్కు
- అంగీకరించిన ఉక్కు కంపెనీలు
- గృహ నిర్మాణ శాఖ పై తగ్గిన రూ.264.60 కోట్ల భారం
- ఫలించిన మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, కేటీఆర్ ప్రయత్నాలు డబుల్ నిర్మాణం ఇక వేగవంతం



హైద్రాబాద్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి తక్కువ ధరకు ఉక్కును విక్రయించేలా మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, కేటీఆర్ చేసిన ప్రయత్నాలు ఫలించాయి. టన్ను ఉక్కును రూ. కే విక్రయించేందుకు స్టీల్ కంపెనీల యజమానులు అంగీకరించారు. బేగంపేట్ మంత్రి క్యాంప్ కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ మడుపు భూంరెడ్డి, గృహ నిర్మాణశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చిత్ర రామచంద్రన్ స్టీల్ కంపెనీల యాజమన్యులతో సమావేశమయ్యారు.డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి అవసరమైన స్టీలును నిర్దిష్టమైన (బేస్ రేట్) ధరకు అందించాలని స్టీల్ కంపెనీలను రాష్ట్ర మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, కేటీఆర్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా నిరుపేదలకు నాణ్యతతో విశాలమైన డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మిస్తున్నదని, ఇటువంటి ఉన్నత కార్యక్రమానికి.. లాభాపేక్షతో కాకుండా సానుకూల దృక్పథంతో సరసమైన ధరకు ఉక్కును విక్రయించాలని సూచించారు. గ్రామాల్లో లక్ష ఇండ్లకు 1.45 లక్షల మెట్రిక్ టన్నులు, పట్టణాల్లో 60 వేల ఇండ్లకు 1.04 లక్షల మెట్రిక్ టన్నులు, జీహెచ్ఎంసీ పరిధిలో లక్ష ఇండ్లకు 2.78 లక్షల మెట్రిక్ టన్నుల స్టీల్ అవసరమని వివరించారు. ఈ మేరకు రెండు నెలల కాలానికి (లాక్ ఇన్ పీరియేడ్ ఫిబ్రవరి 16- ఎప్రిల్ 16 వరకు) గానూ రూ. 43,660కే ఉక్కును అమ్మేందుకు ఉక్కు కంపెనీలు అంగీకరించాయి. ఉక్కు కంపెనీల యాజమాన్యులతో ఫలు దఫాలు చర్చించి నిర్దష్టమైన ధర(బేస్ రేట్)ను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషించిన గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి చిత్ర రామచంద్రను ఈ సందర్భంగా మంత్రులు అభినందించారు.

పొట్ట... ఎట్టెట్టా....

- పోలీసుల్లో కనిపించని ఫిట్‌నెస్
- బందోబస్తులతో ఫిట్‌నెస్ కోల్పోతున్న పోలీసులు





కరీంనగర్-సూర్యప్రతినిధి : పోలీసు సిబ్బందికి షిఫ్ట్‌లు.... ప్రతి వారం వీక్లి ఆఫ్‌లు...ఏళ్లుగా వినిపిస్తున్న ఈ మాటలు నీటి మూటలుగా మారాయి. ఇది చాలదన్నట్లు ఇటీవల కేంద్రం తీసుకున్న నిర్ణయం ఈ గోరు చుట్టుపై రోకటి పోటులా మారిందని అధికారులు, సిబ్బంది వాపోతున్నారు. పొట్ట ఉన్న వారితో పాటు ఫిట్‌నెస్ లేని వారు కేంద్రం అందించే వివిధ పథకాలు పొందడానికి అనర్హులుగా పేర్కొంటు కేంద్ర హోమ్‌శాఖ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన ఉత్తర్వులను అన్ని రాష్ట్రాలకు పంపింది. పోలీసు విభాగం ఇటివల నిర్వహించిన పరిక్షల నేపథ్యంలో 30 శాతం మంది పూర్తి ఫిట్‌నెస్‌తో లేరని తేలింది. పోలీసు సిబ్బంది ఈ పరిస్థితి నెలకొనడానికి అనేక కారణాలున్నాయని అధికారులు పేర్కోంటున్నారు. ఉమ్మడి జిల్లాలోని ఇతర శాఖలతో పోలిస్తే ఫిట్‌నెస్ అనేది పోలీసు వారికి అత్యంత కీలకమైన అంశం. ఎంపిక, శిక్షన, విధి నిర్వహణ ఇలా అన్ని స్థాయిల్లోను దీనిని పరిగణలోకి తీసుకుంటారు. ఎంపిక, శిక్షణ దశల్లో ఉన్న దారుడ్యం ప్రస్తుతం 15శాతం మందిలోను కనిపించట్లేదు. అప్పట్లో ఉన్న శ్రద్ధ, సమయం, లేక పోవడంతో పాటు పని తీరు కూడా ఇందుకు దోహదం చేస్తోంది.

30 శాతం మందికి వర్తించని బీఎంఐ...

ఎంత ఎత్తు ఉన్న వ్యక్తి ఎంత బరువు ఉండాలనే దానికి సంబంధించి అంతర్జాతీయ గణాంకాలు ఉన్నాయి. దీనినే సాంకేతికంగా బాడీ మాస్ ఇండెక్స్ అంటారు. పోలీసు విభాగంలో కానిస్టేబుల్‌గా దరఖాస్తు చేసుకునే వారు పురుషులైతే కనిష్టంగా 167.6సెం.మి, మహిళలైతే 152.5 సెంమీ ఎత్తు ఉండాలి. రిజర్వేషన్ ప్రకారం కొందరికి మినహాయింపు ఉంటాయి. దీని ప్రకారం చూస్తే 58.3-68.2 కేజిల మధ్య మాత్రమే బరువు కలిగిఉండాలి. ఎంపికయ్యే వారి గరిష్ట ఎత్తు 182.8 సెంమి. అనుకున్నా 63.6-79.5 కేజిల మధ్య మాత్రమే ఉండడం బీఎంఐ ప్రకారం తప్పని సరి. అయితే ప్రస్తుతం నగర కమిషనరేట్ పరిధిలో పని చేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బందిలో కనిష్టంగా 30శాతం మంది కూడా బీఎంఐ ప్రకారం ఎత్తుకు తగ్గ బరువుతో ఫిట్‌గా ఉండరన్నది అధికారలే అంగీకరిస్తున్న వాస్తవం. 60శాతం మంది అధిక బరువు, మరో పది మంది ఒబెసిటితో భాధపడుతుం టారని వారే చెబుతున్నారు. వీరి నుంచి కేంద్రం పేర్కోన్న షేఫ్-1 ఫిట్‌నెస్ ఆశించలేమని స్పష్టం చేస్తున్నారు.

బందోబస్తుల భారం...

సిటిలో పని చేసే సిబ్బంది బందోబస్తులతో మరింత భారంగా మారుతున్నారు. నగరంలో పని చేసే వారిలో సగం కంటే ఎక్కువ మంది దాదాపు 160 నుంచి 180 రోజుల వరకు ఈ విధుల్లో గడపాల్సిందే. ఇందులో భాగంగా కొన్ని ప్రత్యేక సందర్భాలో మినహాయిస్తే ఒకే ప్రాంతంలో గంటల తరమడి కూర్చోవడం, ఎక్కువగా బయట తయారు చేసిన నూనే ఉత్పత్తులు తీసుకోవడం అనివార్యంగా మారుతుంది. ఈ కారణంగానే సిబ్బంది తమ బరువుపై అదుపుకోల్పోవాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. వీటన్నింటికి మించి ఇతర విభాగాలతో పోలిస్తే పోలీసుల చాలా తొందరగా, తేలిగ్గా దురలవాట్లకు బానిసలు అవుతుండడం కూడా ఒబెసిటికి మరో కారణంగా కనిపిస్తోంది.

కనిపించని డ్రిల్స్...

పోలిసు విభాగంలో పని చేసే సిబ్బంది ఖచ్చితంగా ఫిట్‌నెస్‌తో ఉండాలన్న ఉద్దేశంతో డ్రిల్స్‌ను ప్రవేశపెట్టారు. గతంలో ఇవి పోలీసు స్టేషన్లు, డివిజన్ల వారికి ప్రతివారం జరిగేవి. ఇందులో దాదాపు మూడునాలుగు గంటల పాటు వ్యాయామం, ఇతర కసరత్తులు చేయించే వారు. అయితే ప్రస్తుతం బందోబస్తులు, ఇతర పనులకే సమయం చాలాక పోవడంతో డ్రిల్స్ మూలన పడ్డాయి. ఎవరికి వారు సొంతంగా చేసుకోవడానికి అవకాశం చిక్కట్లేదు. మిలటరీ విభాగాల్లో ఉన్నట్లు పోలీసు సిబ్బందికి నిత్యం ఫిట్‌నెస్ పరిక్షలు, వ్యాయమాలు లేక పోవడం, ఉన్నతాధికారుల మాదిరి మిడ్‌కెరియర్ శిక్షణలు కరువు కావడం వీరికి శాపంగా మారుతుంది. ఇటివలే పోలీసుస్టేషన్లలో జిమ్స్ అందుబాటులోకి వచ్చినా వాటిని వినియోగించుకునే సమయం సిబ్బందికి దొరకట్లెదు. కేంద్రం ఫిట్‌నెస్ పతకాలు నిర్ణయం తీసుకునే ముందు పోలీసులకు అవసరం అయిన సమయం, సదుపాయాలు కల్పించాలని సిబ్బంది స్పష్టం చేస్తున్నారు.

సీఎం సహా అసెంబ్లీలో అంతా క్రిమినల్సే

ఏపీ వైసీపీ నేత తమ్మినేని సీతారాం



హైదరాబాద్,సూర్యబ్యూరో: ముఖ్యమంత్రి సహ అసెంబ్లీలో అంతా క్రిమినల్సే ఉన్నారంటూ ఏపీ వైసీపీ నేత తమ్మినేని సీతారాం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, ఇసుక మాఫియా, ల్యాండ్ మాఫియా దందాలు చేస్తున్న ప్రజాప్రతినిధులను ప్రజలు ఎలా గౌరవిస్తారని ప్రశ్నించారు. అసెంబ్లీ లో మంత్రి అచ్చెన్నాయుడు తన ఇష్టానుసారం మాట్లాడతారని, అదే కనుక, తాను అసెంబ్లీలో ఉంటే ఆయన ఆ విధంగా మాట్లాడలేరని తమ్మినేని అన్నారు. నేను కనుక అసెంబ్లీలో ఉంటే అచ్చెన్నాయుడు మాట్లాడడు. ఇది భగవద్గీత ప్రవచనం.. రాసుకోండి. నా మీద గౌరవంతో అచ్చెన్నాయుడు మాట్లాడకపోవచ్చు. ఒకవేళ ఆయన బాగా మాట్లాడితే ప్రశంసిస్తాం. పనికిమాలిన మాటలు కనుక మాట్లాడితే సభలోనే కడిగిపారేస్తా అని అన్నారు.

నేడు సిపిఐ 21 వ జిల్లా మహాసభ-బహిరంగసభ సుధాకర్‌రెడ్డి, చాడ రాక



(ఖమ్మం-సూర్యబ్యూరో) : సిపిఐ ఖమ్మం జిల్లా 21 వ మహసభలు శనివారం నుంచి మూడు రోజుల పాటు ఖమ్మం రూరల్ మండలం నాయడుపేట క్రాస్‌రోడ్‌లో ప్రారంభం కానున్నాయి. జిల్లాలో , రాష్ట్రంలో వచ్చిన రాజకీయ మార్పులు, కేంద్రంలో మోడి సర్కార్ అమలు చేసున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సభల్లో చర్చించి తీర్మానాలు చేయనున్నారు. ప్రతినిధుల సభకు ముందు శనివారం సాయంత్ర బహిరంగ సభ జరుగుతుంది. ఈ సభలో సిపిఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చాడా వెంకటరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు , సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు పాల్గొంటారు. ఈ సందర్భంగా వరంగల్ క్రాస్ రోడ్‌నుంచి నాయుడు పేట క్రాస్ రోడు వరకు భారీ ప్రదర్శన నిర్వహించనున్నారు. కమ్యూనిస్టులు ప్రభావం తగ్గటం, ఉద్యమకారులపై పాలకులు కేసులు , నిరుద్యోగం, కార్మికసమస్యలను పరిష్కరించటంలో సర్కార్ మొండి వైఖరి , శాంతి భద్రతలు, మతోన్మాదం, తదితర విషయాలపై మహసభల్లో చర్చించి కార్యాచరణ రూపొందించు కోనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి భాగం హేమంత రావు తెలిపారు. ఈ సందర్భంగా అమర వీరుల జ్యోతి యాత్రను ఆయన ఖమ్మం బస్‌స్టాండ్ సెంటర్‌లో ప్రారంభించారు. ప్రతిమహసభ సందర్భంగా అమరజ్యోతి యాత్ర నిర్వహిస్తామని గత మహసభలు జరిగిన ప్రదేశం నుంచి ప్రారంభమై మహసభలు జరిగే ప్రాంతం వరకు వస్తుందని అన్నారు. ఈ జ్యోతిని అగ్రనాయకులకు అందజేయటం జరుగుతుందని తెలిపారు.

ఓటుకు నోటు కేసు నుంచి బయటపడేందుకే



కడప,సూర్యబ్యూరో: ఓటుకు నోటు కేసు నుంచి బయటపడేందుకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కేంద్రానికి రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టాడని మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత సి. రామచంద్రయ్య ఆరోపించారు. బడ్జెట్ కేటాయింపు, విభజన హామీల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరశనగా రాయచోటిలో కాంగ్రెస్ పార్టీ ర్యాలీ తీసింది. ఈ ర్యాలీలో రామచంద్రయ్య పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ బడ్జెట్ కేటాయింపు, ప్రత్యేక హోదా, విభజన హామీల అమలుపై బాబు నోరు ఎందుకు మెదపటం లేదని ప్రశ్నించారు. చంద్రబాబు నిర్లక్ష్యంతో రాష్ట్రాకి తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. 16 నెలల పాటు చంద్రబాబు నాయుడికి మోడీ అపాయింట్ మెంట్ ఇవ్వకపోవడం సిగ్గుచేటని, ఇది చంద్రబాబు అసమర్థతకు నిదర్శనమన్నారు. బీజేపీతో తెగదెంపులు చేసుకునేందుకు చంద్రబాబు డ్రామాలు ఆడుతున్నాడని విమర్శించారు. బీజేపీతో జగన్ చెలిమి కి తహతహలాడున్నాడని చంద్రబాబు విష ప్రచారం మొదలుపెట్టాడని అన్నారు. బాబు నిజాయతీ పరుడైతే నాలుగేళ్లుగా మతతత్వ బీజేపీ ప్రభుత్వంలో భాగస్వామి గా ఎలా కొనసాగుతున్నాడని సూటిగా అడిగారు.?

ఇంద్రకీలాద్రిపై ఎర్రముక్కల చీరలు కొనుగోలు చేసి మోసపోవద్దని భక్తులకు విన్నపం



విజయవాడ, సూర్య బ్యూరో : ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత కనకదుర్గమ్మను దర్శించుకునేందుకు వచ్చే భక్తులు కొండపైన, దిగువున ఉన్న దుకాణా ల్లో ఎర్రముక్కల చీరలు కొనుగోలు చేస్తూ మోసపోతున్నారు. ఈ క్రమంలో శీదుర్గామల్లేశ్వం స్వామి వార్ల దేవస్థానంలో చీరల విభాగాన్ని దుర్గగుడి ఈవో పద్మ, ధర్మకర్తల మండలి సభ్యులు పరిశీలించారు. ఈ సంద ర్భంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. భక్తులు అమ్మవారికి సమర్పించే చీర లు కౌంటరులో సమర్పించిన సమయంలోనే చీరతో పాటు బిల్లు అందజే యాలని, బిల్లు ప్రకారం రశీదు రాయాలని, ఆ చీరలను అమ్మవారికి సమర్పిం చిన అనతరం చీరల ప్రసాద విక్రయశాలలో రశీదుపై ఉన్న రేటుకు మ్త్రామే భక్తులకు విక్రయించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఈవోతో పాటు ధర్మకర్తల మండలి సభ్యులు తొలివిడతగా పట్టు చీరల ధరలను భక్తులు సమర్పించిన బిల్లు ప్రకారం లోటుపాట్లు సరిదిద్ది భక్తులకు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా దేవస్థానంలో సారె కౌంటర్‌లో విక్రయించే నాణ్యమైన చీరలు కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా వారు భక్తులకు సూచించారు.

ప్రోటోకాల్ ప్రముఖులకు నిబంధనల ప్రకారం శ్రీవారి దర్శనం, వసతి కల్పించాలి



తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : తిరుమలకు వచ్చే ప్రోటోకాల్ ప్రముఖుల కు నిబంధనల ప్రకారం శ్రీవారి దర్శనం, వసతి కల్పించాలని, ఆయా విభాగాల అధికారులు ఈ విషయంలో పూర్తి సమన్వ యంతో పని చేయాలని టిటిడి తిరుమల జెఈవో కె.ఎస్.శ్రీనివాసరాజు ఆదేశిం చారు. తిరుమలలోని అన్నమయ్య భవనం లో శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జెఈవో మాట్లాడుతూ రాజ్యాంగపర మైన కార్యనిర్వాహక, శాసన, న్యాయ విభాగాలకు చెందిన ముఖ్యమైన ప్రము ఖులు తిరుమలకు వచ్చినవుడు చేపట్టాల్సిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశా రు. ప్రోటోకాల్ ప్రముఖులకు నిర్దేశించిన విధివిధానాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. దర్శన టికెట్ల కొనుగోలు, ఆలయ మర్యాదలు విషయంలో నిబంధనలను అనుసరించాలని సూచించారు.

ఈ సమావేశంలో టిటిడి డెప్యూటీ ఈవోలు హరీంద్రనాథ్, బాలాజి, వెంకటయ్య, దామోదరం, వరలక్ష్మి, సిపివో రవిప్రసాదు, ఓఎస్‌డి లక్ష్మీనారాయణ యాదవ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

సూర్య
హైదరాబాద్
శనివారం
17 ఫిబ్రవరి 2018

వర్గీకరణ విషయంలో చేతులెత్తేసిన జగన్, మోసగించిన సీఎంపి ఎంఆర్‌పిఎస్

విజయవాడ, సూర్య బ్యూరో : ఎస్సీ వర్గీకరణ విషయంలో తాను ఏమీ చేయ్యలేనని చేతులెత్తేసిన వైఎస్ జగన్‌కన్నా వర్గీకరణ చేసే బాధ్యత నాదేనని నాలుగేళ్ళుగా నమ్మించి మోసగించిన చంద్రబాబు వల్లే మాదిగలు ఎక్కువ నష్టపోయారని ఎపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు, తెలుగు రాష్ట్రాల ఛైర్మన్ పేరుపోగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నాయకులు మేదర సురేష్‌లు విమర్శించారు. శుక్రవారం నగరంలో రాష్ట్ర నేత మేదర సురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిధిగా పేరుపోగు వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో పేరుపోగు వెంకటేశ్వరరావు, మేదర సురేష్‌లు మాట్లాడుతూ సంక్షేమరంగాలలో జీవో 25 ప్రకారం ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులలో మాలలు, మాదిగలకు చెరిసగం రావలసి వుండగా ఆ జీవో ఎక్కడా అమలు జరగలేదని భూమి కొనుగోలు పథకంలో 13 జిల్లాలలో ఒక్క ఎకరం భూమి మాదిగలకు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన భజన పరుల చేత డబ్బులిచ్చి సభలు పెట్టి ఎందుకూ పనికిరాని ఆ జీవోని ప్రకటించి మాదిగలకు తాను ఏదో చేశానని ప్రగల్భాలు చెవ్పుకునేందుకే చంద్రబాబు కుట్రలు పన్నుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని ఒప్పించే విషయంలో నిర్లక్ష్యం చేస్తే చంద్రబాబు తగిన మూల్యం చెల్లించు కుంటారని హెచ్చరించారు. వర్గీకరణతోపాటు మాదిగలకు ప్రత్యేక కార్పొరేషన్ వెంటనే ఏర్పాటుచేసి 1000 కోట్ల నిధులతో లిడ్‌క్యాప్‌ను వునరుద్ధరించాలన్నారు. డా॥ బాబూజగ్జీవన్‌రామ్ స్మృతివనం రాజధానిలో ఏర్పాటుచేయాలని డిమాండ్ల చేశారు. ఈ సమావేశంలో నాయకులు మంగలపూడి నాగేశ్వరరావు మాదిగ, శింగంపల్లి శ్రీను మాదిగ, జమ్మలమూడి మార్కు, బూదాల శ్రీను, పూనూరి జార్జి తదితరులు పాల్గొన్నారు.



నాయకత్వ లక్షణాలతో


పార్టీ అభివృద్ధికి బాటలు వేయాలి

- గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి
- పార్టీ పటిష్ఠతకు ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచాలి
- కార్యకర్తల సంక్షేమానికి ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యత
- పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయి శిక్షణ తరగతుల్లో మంత్రులు శిద్ధా రాఘవరావు, పత్తిపాటి పుల్లారావు



నరసరావుపేట, మేజర్‌న్యూస్ : నాయకత్వ లక్షణాలతో గ్రామ స్థాయి నుంచి పార్టీ అభివృద్ధికి బాటలు వేయాలని పార్టీ శ్రేణులకు రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు పిలుపునిచ్చారు. నరసరావుపేటలోని జమీంధార్ పంక్షన్ హాల్లో శుక్రవారం పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయి అధ్యక్ష, కార్యదర్శుల శిక్షణ తరగతుల సమావేశంలో మంత్రి శిద్ధా రాఘవరావుతో పాటు మంత్రి పత్తిపాటి పుల్లారావు, ఎంపీ రాయపాటి సాంబశివరావు, ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి శిద్ధా రాఘవరావు మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలు నాయకత్వ లక్షాలు అలమర్చుకోవాలన్నారు. నాయకత్వ లక్షాలు ఉన్నప్పుడే పార్టీ కోసం కష్టపడే తత్వం వస్తుందన్నారు. ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీని బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ స్థాయిలో సమస్యలు, సలహాలు సూచనలకు సరైన వేదిక అన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతం కోసం ప్రత్యేక కృషి చేయాలని అధ్యక్ష, కార్యదర్శులకు సూచించారు. ఇతర రాష్ట్రాలకు ధీటుగా ఆంధ్రప్రదేశ్ శర వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లోటు బడ్జెట్‌లోనూ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు అదర్శంగా నిలిస్తున్నారన్నారు. ప్రజల సంక్షేమ కోసం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. పూర్తి స్థాయిలో పార్టీ శ్రేణులు సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వంపై విశ్వాసం కల్పించాలన్నారు. ముఖ్యమంత్రి చద్రబాబు నాయుడు కష్టానికి ప్రతిఫలంగా కార్యకర్తలు కష్టించి పని చేయాలన్నారు. కార్యకర్తల సంక్షేమానికి ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. పార్టీ ఆదేశాల మేరకు పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం చేయాలని మంత్రులు శిద్ధా రాఘవరావు పత్తిపాటి పుల్లారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని కలిసిన సుప్రీంకోర్ట్ న్యాయవాది



విజయవాడ, మేజర్ న్యూస్ : నేటి మధ్యాహ్నం 2 గం॥లకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిని సుప్రీం కోర్టు న్యాయవాది డా॥ డి.వి.రావ్. సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి, దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలు మీ నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్‌ను ప్రతిరోజు గమనిస్తూ, మీ పథకాలను అన్ని రాష్ట్రాలో అమలు పరచటానికి ప్రయత్నిస్తున్నారని, మీ నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రపంచానికే తలమానికమైందని కొనియా డారు. ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు క్రమశిక్షణ, మంచి ఫలితాల కోసం కష్టపడి పనిచేసే తత్వం గురించి మిమ్మల్ని ఆదర్శంగా తీసుకోవాలని, వ్యాపారస్తులు కేవలం వ్యాపారమేకాక సామాజిక, బాధ్యత మీనుంచి నేర్చుకోవాలని లేదంటే రాష్ట్రంలోని "నేరస్తులు" రాష్ట్రాన్ని చేజిక్కించుకోనున్నారని, అదేవిధంగా ప్రొఫెషనల్స్, అంకితభావాన్ని మీ నుంచి నేర్చుకోవాలని తెలిపారు. మీ నాయకత్వాన్ని బలపరిచే దిశగా జరగబోయే యుద్ధంలో ఎవరైనా పౌరుడు మరణిస్తే, అది దేశ రక్షణ కోసం జరిగే కొనియాడారు. మీరు ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం ఆంధ్రప్రదేశ్‌లోని నిదీవశ్రీశీష వీఱుసశ్రీవ శ్రీంయ వారికి ఉచితంగా సుప్రీంకోర్టులో పూర్తిగా న్యాయ సహాయం డి.వి.రావ్ అడ్వకేట్స్ తరవున అందించనున్నట్లు ప్రకటించారు. దీనిపై ముఖ్యమంత్రి గారు సంతోషాన్ని వెల్లబుచ్చారు.

త్వరలో ఎజెయు ఉత్తమ జర్నలిస్ట్సులకు అవార్డుల పురస్కారాలు



విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఎజెయు) ఫర్ ప్రింట్ అండ్ల ఎలక్ట్రానిక్ మీడియా (ట్రేడ్ల యూనియన్) శుక్రవారం నిర్వహించిన రాష్ట్ర సంఘ కార్యవర్గ సమావేశంలో సంయుక్తంగా 'ఉత్తమ జర్నలిస్ట్సుకు అవార్డుల పురస్కారాలు' నగరంలో నిర్వహిస్తున్నట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జాలె వాసుదేవ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా జాలె వాసుదేవనాయుడు మాట్లాడుతూ నగరంలో త్వరలో మా యూనియన్ ద్వారా తోటి జర్నలిస్టలను ప్రోత్సహించేందుకు చిరుసత్కారంగా రాష్ట్ర వ్యాప్తంగా 'ఉత్తమ జర్నలిస్ట్సు అవార్డుల పురస్కారాలు' నిర్వహిస్తున్నామన్నారు. దీని ద్వారా 24 గంటలకు రాత్రి, పగలు తేడా లేకుండా కష్టపడే జర్నలిస్టలను కొంత ఊరట కలిగించి వారిని ఉత్తేజపరచడంతోపాటు మిగతా జర్నలిస్టలను కూడా ఉత్తేజానికి గురిచేసి మరింత పనిలో ప్రావీణ్యంతో అటు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా వుంటూ మరింత భవిష్యత్ వురోగతి సాధించేందుకు చేసే కృషిలో భాగంగానే ఈ ప్రయత్నానికి శ్రీకారం చుట్టామన్నారు. గతంలో జంట తెలుగు రాష్ట్రాలుగా వున్నప్పుడు అనేక చోట్ల ఈ కార్యక్రమం నిర్వహించామని చాలా మంది ఇప్పటికి అత్యున్నత స్థానాలను అధిరోహించి వున్న వారికి ఈ అవార్డులు ఇచ్చివున్నామన్నారు. నవ్యాంధ్రప్రదేశ్‌లో తొలి ఈ కార్యక్రమానికి యూనియన్‌లతో సంబంధం లేకుండా ప్రతి జర్నలిస్ట్ సహకరించాలని కోరుతున్నామన్నారు. ఈ అవార్డులకు ప్రతి పాత్రికేయుడు అర్హులేనన్నారు. సామాజిక స్పృహ కలిగిన అంశాలతో ఏదైనా మంచి వార్తలను ప్రింట్ మీడియా అయితే ఐటమ్ కటింగ్‌లు, ఎలక్ట్రానిక్ మీడియా అయితే సిడిలు జతచేసి అప్లికేషన్ పూర్తిచేసి ఆన్‌లైన్ ద్వారాని పోస్ట్‌ద్వారాగాని, ప్రత్యక్షంగా గాని ఎవరి సౌలభ్యాన్ని బట్టి వారు మా విజయవాడ, గుంటూరులోని మా కార్యాలయాలలో అందజేయగలరన్నారు. మరిన్ని వివరాలకు 9885096265, 9490843343 ఫోన్‌లో సంప్రదించగలరని తెలిపారు. అంతేకాకుండా వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన వారికి అవార్డుల పురస్కారాలు, మరిన్ని సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు చేసే భవిష్యత్ కార్యాచరణలో వున్నట్లు తెలిపారు. తాము నిర్వహించే ఈ అవార్డుల పురస్కారాల కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పలువురు రాష్ట్రమంత్రులు, ఉన్నతాధికారులు, సీనియర్ పాత్రికేయులు తదితరులు పాల్గొననున్నారన్నారు. ఎపిలోని 13 జిల్లాల నుండి పాత్రికేయుల ఎంపిక జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆహ్వానితులు, 13 జిల్లాల ఎజెయు సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ అందరూ ఆహ్వానితులేనని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.శ్రీకాంత్‌బాబు, సభ్యులు చల్లా.సుబ్బారెడ్డి, యన్.హేమంత్ బాబు, వివిధ జిల్లాల నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో బౌద్ధ విహారం ఏర్పాటుకు కృషి : మంత్రి భూమా అఖిల ప్రియ



విజయవాడ, సూర్య బ్యూరో : విజయ వాడ నగరంలో బౌద్ధ విహారానికి పర్యాట క శాఖ కషి చేస్తుందని మంత్రి భూమా అఖిల ప్రియ హామీ ఇచ్చారు. బుద్ధుడి శాంతి బోధనలు మానవాళికి ఎంతో అవ సరమన్నారు. విజయవాడ నగరంతో పాటు అమరావతి, భట్టిప్రోలు, ఘంటశా ల వంటి క్షేత్రాలకు బౌద్ధుల రాక పెరుగు తోందని మంత్రి పేర్కొన్నారు. అమరావతి సచివాలయంలో మంత్రి భూమా అఖిల ప్రియతో బౌద్ధ గురువు ధమ్మధజ భంతేజీ, విజయవాడ బుద్ధ విహార ప్రతినిధి గోళ్ళ నారాయణరావు తదితరులు సమావేశమయ్యారు. దుష్ట శిక్షణ, సంహారం కన్నా, దుష్టాల్లో పరివర్తన తేవడం మిన్న అని, అదే బౌద్ధ ధర్మం అని ధమ్మధజ భంతేజీ పేర్కొన్నారు. విజయవాడలో బౌద్ధ ధర్మానికి విస్తరించడానికి బుద్ధ విహారం ఏర్పాటు చేయాలని, దీనికి కావాల్సిన స్థలాన్నిపర్యాటకశాఖ తరవున కేటాయించాలని ధమ్మధజ భంతేజీ, గోళ్ల నారాయణరావు మంత్రి అఖిల ప్రియను కోరారు. బుద్ధుడి బోధనలతో ముద్రించిన సద్ధర్మ ఉపోస్త క్యాలండర్ ను మంత్రి అఖిల ప్రియ ఆవిష్కరించారు. బుద్ధ ధర్మ సంఘం తరవున నరేంద్ర నాథ్ మంత్రికి కాలమ సూక్తం, ధర్మావరణం, సమ్మావాచ వుస్తకాలను బహూకరించారు.

ఒంగోలులో ప్రజా సంకల్ప యాత్ర

- తొమ్మిది సెగ్మెంట్లలో కార్యక్రమం
- ప్రాధాన్యం ఉన్న ప్రాంతాల్లో సభలు
- వైసీపీ నేతల ముమ్మర ఏర్పాట్లు



(అమరావతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి):ప్రశాశం జిల్లాలో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న వైసీపీకి ఆ పార్టీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి పాదయాత్ర జీవం పోస్తుందా? ఆయన సంకల్పం నెరవేరుతుందా? ఇవే ప్రస్తుతం జిల్లాలోని రాజకీయ వర్గాల్లో ప్రధాన చర్చగా మారాయి. ఆ పార్టీ నాయకులైతే పాదయాత్రతో పూర్వ వైభవం వస్తుందన్న ఆశాభావంతో ఉన్నారు. తదనుగుణంగా జగన్ నిర్వహిస్తున్న సంకల్ప యాత్ర ఎక్కువ నియోజకవర్గాల్లో జరిగేలా రూట్ మ్యాప్‌ను రూపొందించుకుని విజయవంతానికి కసరత్తు చేస్తున్నారు. ప్రకాశం జిల్లాలో శుక్రవారం నుంచి జగన్ పాదయాత్ర ప్రారంభం కానుంది. ఒంగోలు, గిద్దలూరు, ఎర్రగొండపాలెం మినహా మిగిలిన కందుకూరు, కనిగిరి, మార్కాపురం, సంతనూతలపాడు, అద్దంకి, పర్చూరు, చీరాల నియోజకవర్గాల్లోని కీలకమైన ప్రాంతాల్లో ఆయన పాదయాత్ర సాగనుంది. కొండపి నియోజకవర్గంలో పొన్నలూరు మండలలో కొన్ని గ్రామాలకు, దర్శి సెగ్మెంట్‌లోని తాళ్లూరు మండలంలోని కొన్ని గ్రామాల్లో మాత్రమే ఆయన పర్యటించనున్నారు. నియోజకవర్గ కేంద్రాలైన కందుకూరు, కనిగిరి, అద్దంకి, చీరాలల్లో జరిగే బహిరంగ సభల్లో ఆయన పాల్గొననున్నారు. మార్కాపురం నియోజకవర్గానికి సంబంధించి పొదిలిలోనూ, సంతనూతలపాడు నియోజకవంలో కీలకమైన చీమకుర్తిలోనూ, పర్చూరు నియోజకవర్గంలో ప్రాధాన్యం ఉన్న ఇంకొల్లులోనూ బహిరంగ సభలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అన్ని జిల్లా కేంద్రాల్లోనూ ఈ పాదయాత్ర పూర్తయిన తర్వాత ఆయన కార్యక్రమాలు నిర్వహించనుడంటంతో పాదయాత్ర నుంచి జిల్లా కేంద్రాలను మినహాయించారు. అందువలన ఒంగోలు పర్యటనను షెడ్యూల్‌లో చేర్చలేదు. గిద్దలూరు, ఎర్రగొండపాలెం సెగ్మెంట్‌లు, దూరంగా ఉండటంతోపాటు, పార్టీకి బలమైనవిగా భావించి పక్కనపెట్టారు. 2004 నుంచి అప్పట్లో కాంగ్రెస్ పార్టీకి, ఆ తర్వాత వైసీపీకి జిల్లాలో అధిక్యం కన్పించింది. గత ఎన్నికల్లోనూ జిల్లాలో ఆ పార్టీ ఆరు స్థానాలు గెలుచుకోగా, టీడీపీ ఐదు, చీరాలలో స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. అయితే మారిన రాజకీయ పరిణామాల్లో వైసీపీకి ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే మిగిలారు. ప్రస్తుతం జిల్లా లోని సగం అసెంబ్లీ నియోజకవర్గాల్లో దీటైన అభ్యర్థుల కొరతను ఆ పార్టీ ఎదుర్కొంటోంది. ప్రజాబలం ఉన్నప్పటికీ మిగిలిన విషయాల్లో సత్తా చూపే అభ్యర్థులు లేకపోతే ఎదురయ్యే ప్రమాదం జగమెరిగిన సత్యం. తదనుగుణంగానే ఆ పార్టీ అన్ని రకాల బలమైన అభ్యర్థుల కోసం కుస్తీ పడుతోంది. వారు ఆశించిన కొంత మంది నాయకులు ఆ పార్టీలో చేరేందుకు అంతగా ఆసక్తి చూపడం లేదు. దీనికి తోడు నిర్మాణపరమైన సమస్యలు, నాయకుల మధ్య సమన్వయ లోపం, అన్నింటికీ మించి అధినేత జగన్ వ్యవహార శైలి కూడా జిల్లాలో ఆ పార్టీకి శాపంగా మారాయి. అయితే నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణ అవకాశాలు సన్నగిల్లడం, నాయకులు ఎక్కువగా ఉండటం టీడీపీ ఇబ్బందికరంగా మారి కొందరు వైసీపీలోకి దూకవచ్చన్న ఊహాగానాలూ లేకపోలేదు. ఆ మేరకు వైసీపీ నాయకులు కూడా కొందరు టీడీపీ నేతలపై దవష్టి కేంద్రీకరించారు. అయితే ఆర్థిక, అంగ బలం ఉన్న ప్రముఖులు, టీడీపీలో అసంతఎప్తివాదులైన కొందరు నాయకులు ముందుకురా వాలంటే పార్టీకి ప్రజల్లో పూర్తి విశ్వాసం ఉందన్న విషయాన్ని నిరూపించుకోవాల్సి ఉంది. అదే ఆలోచనలో వైసీపీ నాయకత్వం కూడా ఉంది. అందుకు జగన్ పాదయాత్రను అవకాశంగా భావించి జయప్రదం చేసుకునేందుకు కసరత్తు ప్రారంభించారు. ఇప్పటికే పార్టీ జిల్లా పరిశీలకుడు సజ్జల రామకృష్ణారెడ్డి, ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు బాలినేని శ్రీనివాసరెడ్డి ఆ పనిలో నిమగ్నమయ్యారు. నియోజకవర్గ సమన్వయకర్తలతో ముందుగానే సమావేశం నిర్వహించి అప్రమత్తం చేశారు. కార్యక్రమం ఖరారైన తర్వాత నిత్యం వారితో సంప్రదింపులు జరువుతున్నారు. వచ్చే ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్న మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని కూడా జగన్ పాదయాత్రకు సహకరించాలని బాలినేని కోరడంతో ఆయన కూడా అధినేతను కలిసి వచ్చారు. మిగిలిన నియోజకవర్గాల్లో సమన్వయకర్తలు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. సహజంగానే పాదయాత్రలో జగన్ తో కలిసి నడిచేందుకు ఆ పార్టీ కార్యకర్తలు సమాయత్తమవు తుండగా, బహిరంగ సభలకు జన సమీకరణ ద్వారా సత్తా చాటేందుకు ఇన్‌చార్జిలు పోటీపడుతున్నారు. చివరికి ఆపార్టీ నేతలు ఆశించిన సంకల్పం నెరవేరుతుందో లేదో చూడాల్సి ఉంది.

కేంద్రంపై దశలవారీగా ఒత్తిడి పెంచుతున్నాం

ఏపీ సమాచార శాఖ మంత్రి కాల్వ శ్రీనివాస్

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : కేంద్రంపై దశలవారీగా ఒత్తిడి పెంచుతున్నామని మంత్రి కాల్వ శ్రీనివాస్ చెప్పారు. బడ్జెట్లో ఏపీకి జరిగిన అన్యాయానికి నిరసనగా పోరాడుతున్నామని, ఏపీకి లబ్ది చేకూరేలా ఎవరు పోరాడినా స్వాగతిస్తామన్నారు. ప్రత్యేకహోదా కోసం అందరూ కలిసిరావాలని ప్రతిపక్ష నేత జగన్ అంటున్నారు. ఆర్థిక నేరాల్లో ఉన్న జగన్‌తో టీడీపీ కలిసి పనిచేయాలా అని కాల్వ ప్రశ్నించారు. ప్రత్యేక హోదా కోసం అసెంబ్లీలో తీర్మానాలు చేసి పంపామని,14వ ఆర్థిక సంఘం సిఫార్సుల నేపథ్యంలో ప్రత్యేక హోదా సాధ్యం కాదని కేంద్రం చెప్పిందని ఆయన తెలిపారు. ప్రత్యేకహోదా ప్రయోజనాలను ప్యాకేజీగా ఇస్తామన్నారని కాల్వ శ్రీనివాస్ చెప్పారు.

మంత్రి అఖిల ప్రియకు తెలంగాణా టూరిజం కాన్‌క్లేవ్-2018 ఆహ్వానం




విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిల ప్రియను తెలంగాణా ఫ్యాప్సీ ప్రతినిధులు హైదరాబాదుకు ఆహ్వానించారు. ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణా ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న టూరిజం కాంక్లేవ్ -2018 కు అతిథిగా రావాలని కోరారు. ఫ్యాప్సీ డైరెక్టర్ పి. వైదేహి, టూరిజం కాంక్లేవ్-2018 ఛైర్మన్ వాల్మీకి హరికష్ణ అమరావతి సచివాలయంలో మంత్రి అఖిల ప్రియను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానాన్ని అందించారు. హైదరాబాదులోని హోటల్ మారియట్‌లో జూన్ 28 నుంచి 30 వరకు నిర్వహించే టూరిజం కాంక్లేవ్ -2018కు ఏపీ నుంచి అతిథిగా ఆహ్వానిస్తున్నట్లు వివరించారు. తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య పర్యాటకం అభివద్ధికి పరస్పర సహకారాన్ని కోరుతున్నామని డైరెక్టర్ వైదేహి వివరించారు. వచ్చే సెప్టెంబరులో నిర్వహించే ఏపీ టూరిజం కాంక్లేవ్‌కు తెలంగాణా నుంచి తాము పూర్తి సహకారాన్ని అందిస్తామని చెప్పారు. దీనిపై స్పందించిన మంత్రి అఖిల ప్రియ పర్యాటక అభివ ద్ధికి ఇరు రాష్ట్రాల సమైక్య ప్రాజెక్టులపై అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. తెలంగాణా టూరిజం కాంక్లేవ్ -2018కు ఏపీ నుంచి ప్రతినిధి బందం హాజరవుతుందని పేర్కొన్నారు.

హజ్ కమిటీ కార్యాలయంలో 11వ కమిటీ సమావేశం

విజయవాడ, సూర్య బ్యూరో : హజ్ కమిటీ కార్యాలయంలో 11వ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ మహ్మద్ అహ్మద్ షరీఫ్‌కి ఎపి స్టేట్ హజ్ కమిటీ ఛైర్మన్ మోమిన్ అహ్మద్ హుస్సేన్ ఘనంగా సన్మానించారు. 2018 హజ్‌కు సంబంధించి పలు అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మన రాష్ట్ర హజ్ యాత్రికుల సౌలభ్యం కోసం ప్రతి సంవత్సరం 15 కోట్ల రూపాయల భారీ బడ్జెట్ కేటాయించడం హర్షించదగ్గ విషయమన్నారు. కడపలో రూ.12 కోట్ల రూపాయలతో ఇప్పటికే హజ్ హౌస్ నిర్మాణం జరుగుతోందన్నారు. విజయవాడలో కూడా హజ్ హౌస్ నిర్మించడానికి స్థల సేకరణ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. స్థలం ఫైనల్ కాగానే ఇప్పటికే విడుదల చేసిన రూ. 24 కోట్ల రూపాయలతో వెంటనే అధునాతన హజ్ హౌస్ నిర్మాణం చేపడతామని హుస్సేన్ తెలిపారు.


మైనార్టీల జీవితాలలో చంద్రబాబునాయుడు వారి ఆశయాలకు నెరవేరుస్తూ విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడానికి ఎన్నో అభివద్ధి కార్యక్రమాలను ప్రవేశ పెట్టి అమలుచేస్తున్నారు. చంద్రబాబునాయుడు మైనారిటీ వర్గాల సర్వతోముఖాభివద్ధికి చేస్తున్న కషి చేస్తున్నారని హజ్ కమిటీ ఛైర్మన్ మోమిన్ అహ్మద్ హుస్సేన్ తెలిపారు.

రైల్వే జోన్‌పై త్వరలోనే నిర్ణయం



న్యూఢిల్లీ, సూర్య ప్రధాన ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టడం తోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతోం దని ఏపీ బీజేపీ అధ్యక్షుడు, విశాఖ ఎంపీ హరిబాబు ఉద్ఘాటించారు. ఏపీకి కేంద్ర సాయంపై మరో 18 పేజీల నోట్ శుక్రవారం దిల్లీలో విడుదల చేశారు. పవన్‌కల్యాణ్ ఏర్పాటు చేసిన నిజ నిర్ధారణ కమిటీపై తమకు నమ్మకం లేదన్నారు. రాష్ట్రంలో సంస్థల ఏర్పాటుకు కమిటీలు వేసి నివేదికల ఆధారంగా కేంద్రం వాటిని ఏర్పాటు చేస్తూ వస్తోందని హరిబాబు తెలిపారు. సాధ్యంకాని వాటి విషయంలో ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నట్లు చెప్పారు. రైల్వేజోన్‌పై త్వరలోనే ప్రకటన వెలువడుతుందన్న ఆయన ఏపీలో టీడీపీ, వైసీపీ ఎంపీల రాజీనామా అంశాన్ని అధిష్ఠానమే చూసుకుంటుం దన్నారు.

కేంద్ర నిధులపై శ్వేతపత్రమిచ్చే ఆలోచన



వెలగపూడి, సూర్య సచివాలయ ప్రతినిధి : నేటి వరకూ రాష్ట్రానికి కేంద్రమిచ్చిన నిధులపై శ్వేతపత్రమిచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉందని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. కేంద్రమిచ్చిన నిధులపై బీజేపీ నేతలతో ఎక్కడయినా, ఎప్పుడయినా చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. సచివాలయంలోని నాలుగో బ్లాక్ పబ్లిసిటీ సెల్‌లో ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ కుటుంబ రావతో కలిసి శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏపీ బీజేపీ శాఖ అధ్యక్షులు, ఎంపి హరిబాబు ఢిల్లీలో మరోసారి నిర్వహించిన విలేకరుల సమావేశంలో గతంలో ప్రకటించిన వివరాలనే తెలిపారని మంత్రి గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. తిరుపతి ఎన్నికల బహిరంగ సమావేశంలో సీఎం చంద్రబాబునాయుడుతో కలిసి పాల్గొన్న ప్రధాని నరేంద్రమోడీ ఢిల్లీని తలదన్నె రాజధానిని నిర్మిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఆ హామీకి ప్రధాన మంత్రి కట్టుబడి ఉండాలని మంత్రి కోరారు. 7 ఇనిస్ట్యూట్లకుగానూ అయిదు మాత్రమే ప్రారంభమయ్యాయన్నారు. వాటి తరగతులు సొంత భవనాల్లో జరగడంలేదన్నారు. కర్నూలుకు కేటాయించిన తరగతులు తమిళనాడులోని కాంచీపురంలో నిర్వహిస్తున్నారన్నారు. గిరిజన విశ్వవిద్యాలయం, సెంట్రల్ యూనివర్శిటీకి ఇంత వరకూ కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలపలేదన్నారు. 7 ఇనిస్ట్యూట్లకు 2015-16లో రూ.103 కోట్లు, 2016-17లో రూ.158 కోట్లు, 17-18లో రూ.260 కోట్లు, రాబోయే 18-19 బడ్జెట్ లో రూ.245 కోట్లు మాత్రమే కేటాయించారని మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఈ విద్యా సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు విలువ చేసే 2,401 ఎకరాలు కేటాయించిందన్నారు. అదే సమయంలో ఈ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం రూ.72 కోట్ల వరకూ వెచ్చించిందన్నారు. ఏపీకి ఎయిర్ పోర్టు, దూరదర్శన్, పాస్ పోర్టు కేంద్రాలు ఇచ్చినట్లు బీజేపీ నేతలు చెబుతున్నారన్నారు. ఏ రాష్ట్రానికయినా దూరదర్శన్, పాస్ పోర్టు కార్యాయాలు మంజూరు చేయడం సాధారణ విషయమన్నారు. ఆంధ్రప్రదేశ్ కు కేంద్రమిచ్చిన నిధులపై ఎక్కడయినా, ఎప్పుడయినా బీజేపీ నేతలతో చర్చకు సిద్ధంగా ఉన్నామని మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రకటించారు. నేటి వరకూ రాష్ట్రానికి కేంద్రమిచ్చిన నిధులపై త్వరలో 4, 5 శ్వేతపత్రాలు ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉందన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడుతున్న మిత్ర పక్షంగా గుర్తించి, తమకు అధిక సాయం చేయాలని ఆయన కోరారు. తామేమీ అదనంగా కోరడంలేదని, వునర్విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను అమలుచేయాలని మాత్రమే కోరుతున్నామని మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు.


వెనుకబడిన ప్రాంతాలకిచ్చే రూ.350 కోట్లు కేంద్రం ఆపేసింది...

బీజేపీ ఎంపి హరిబాబు మరోసారి పాత లెక్కలనే వల్లివేశారని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ కుటుంబరావు తెలిపారు. గతంలో 27 పేజీల డాక్యూమెంట్ చదివారని, నేడు అవే వివరాలను 17 పేజీలతో మరోసారి చెప్పారని అన్నారు. 27 పేజీలు సినిమా స్క్రిప్ట్ లా ఉండగా, దానికి కొనసాగింపుగా 17 పేజీలు సీరియల్ స్క్రిప్ట్ ను తలపించిందన్నారు. కొత్తగా ప్రకటించిన 17 పేజీల్లో ప్రత్యేక హోదాపైనగాని, ప్రత్యేక ప్యాకేజీపైన గాని ఎటువంటి ప్రస్తావనా లేదన్నారు. గతంలో కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ హామీ ఇస్తూ ప్రత్యేక ప్యాకేజీల్లో ఉన్న రాయితీలు, ఇతర అవకాశాలను ప్రత్యేక ప్యాకేజీ పేరుతో అందిస్తామన్నారు. ఏ పేరు అయితేనేమీ రాష్ట్రాభివృద్ధికి కావాల్సింది నిధులని భావించి, సీఎం చంద్రబాబునాయుడు సరేనన్నారన్నారు. నిధులు అదిగో ఇదిగో కాలాయాపన చేస్తూ వచ్చిన కేంద్ర ప్రభుత్వం చివరి బడ్జెట్ లోనూ రాష్ట్రానికి రావాల్సిన హక్కులపై స్పందించలేదన్నారు.

ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పి, నిధులు ఇవ్వకపోతే ఫర్వాలేదా..? అని బీజేపీ నేతలు అనడం సరికాదన్నారు. ఆర్థిక లోటుపై కేంద్రంతో రాష్ట్రానికి చెందిన అధికారులు చర్చిస్తున్నారన్నారు.

గతంలో వెనుకబడిన ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం రూ.1050 కోట్లు ఇచ్చిందన్నారు. ఈ ఏడాదికి కోసం తొలుత రూ.350 కోట్లు ఇస్తున్నట్లు ప్రటించిన కేంద్ర ప్రభుత్వం తరవాత ఆ నిధులను వెనక్కి తీసుకుందన్నారు. ఇదే విషయమై కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. ప్రజాస్వామ్యంలో ఇచ్చి పుచ్చుకునే ధోరణి ఉండాలన్నారు. యూసీలు ఇవ్వడంలేదని అనడం సరికాదన్నారు. దేశంలో యూసీలు అందజేయడంలో ముందున్న మూడు రాష్ట్రాల్లో ఏపీ ఒక్కటన్నారు. రాజధానికి సంబంధించి డీపీఆర్ లు కూడా అందించామన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు కష్టపడడంలో ఎప్పుడూ ముందుంటారన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో మరోసారి ఏపీ అగ్రస్థానంలో నిలిచిందన్నారు.

మొరం విషాద ఘటనపై రఘువీరారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి



విజయవాడ, సూర్య బ్యూరో : చిత్తూరు జిల్లా పలమనేరు మండలం మొరం లో గల హెచరీస్ కంపెనీకి చెందిన డ్రైనేజీలోకి దిగి ఏడుగురు మృత్యువాత చెందడంపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఏపిసిసి రాష్ట్ర కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ల చేశారు.

సూర్య ఆరాధన

సూర్య
హైదరాబాద్
శనివారం
17 ఫిబ్రవరి 2018



గాయత్రీం ఆవాహయామి... సావిత్రీం ఆవాహయామి... సరస్వతీం ఆవాహయామి
ఈ మంత్ర సాయంతో ఆకర్షించి గ్రహించే సాధన సంధ్యావందనం.
ఈ మంత్రాన్ని మూడుసార్లు భక్తిగా స్మరించి, నమస్కరించుకోవాలి



భక్తుల తలపులు తీర్చే తలుపులమ్మ
లోవలో వెలసిన లలితాంబిక

అగస్త్యుడికి దర్శనమిచ్చిన దివ్యశక్తి, తలుపులమ్మగా పూజలందుకుంటోంది.
పచ్చని ప్రకృతి ఒడిలో...రెండు కొండల మధ్య వెలసిన కొండంత దేవతను దర్శించుకోవడం దివ్యానుభూతి. తలుపులమ్మ లోవ... తూర్పు గోదావరి జిల్లా, తుని పట్టణానికి సమీపాన దట్టమైన అరణ్య ప్రాంతంలో తీగ కొండ, ధార కొండ...అనే రెండు గిరుల నడుమ.
'తలుపులమ్మ' అమ్మవారు దర్శనమిస్తూ వుంటుంది.
తలపులను నెరవేర్చు అమ్మవారు కనుక తలుపులమ్మగా ప్రసిద్ధి చెందినట్టు స్థల పురాణం చెబుతోంది.
రాతినే ఆలయంగా చేసుకుని అమ్మ కొలువైన ప్రాచీన దేవస్థానం తలుపులమ్మ ఆలయం,
ఒకవైపు సోదరుడు పోతురాజు...మరో వైపు అమ్మవారి ప్రతిరూపం! దర్శన మిస్తాయి మనకి.
భక్తులు చెల్లించే ముడుపులూ మొక్కుబడులతో తూర్పు గోదావరి జిల్లాలో
అత్యధిక ఆదాయాన్ని ఆర్జిస్తున్న దేవస్థానంగా ఈ క్షేత్రం వాసికెక్కింది

తలుపులమ్మను ప్రయాణ అధిదేవతగా భావిస్తారు. ఆలయానికి కిలోమీటరు దూరం నుంచే వాహనాల రిజిస్ట్రేషన్ నంబర్లు రాళ్ల మీదా పరిసర నిర్మాణాల గోడల మీదా కనిపి స్తూ ఉంటాయి. ఎవరైనా కొత్త వాహనం కొంటే అమ్మవారి సన్నిధిలో బండి పూజ చేయించాల్సిందే. లారీ డ్రైవర్లకైతే మరింత నమ్మకం. పలు లారీలమీద అమ్మవారి పేరు కనిపిస్తూం ది. ప్రమాదాల నుంచి వాహనాల్నీ వాహన చోదకుల్నీ తలుపులమ్మ తల్లి కంటికి రెప్పలా కాపాడుతుందని ఓ నమ్మకం

జగజ్జనని లలితాంబికా అమ్మవారు 'తలుపులమ్మ'గా ఆవిర్భవించిన క్షేత్రమే 'లోవ'. అత్యంత ప్రాచీనమైన ఈ క్షేత్రం తూర్పు గోదావరి జిల్లాలో తుని సమీపంలో ఉంది. తలవులను నెరవేర్చు అమ్మవారు కనుక తలువులమ్మగా ప్రసిద్ధి చెందినట్టు స్థల వురాణం చెబుతోంది. అందువల్లే ఈ ప్రదేశం తలువులమ్మ లోవగా ప్రసిద్ధి చెందింది.

వురాణ గాథ :

కృతయుగంలో వింధ్యా పర్వత రూవుడైన మేరువు తన శరీరాన్ని పెంచుకుంటూ పోతుండటంతో అది కాస్త సూర్యభగవానుడి రథ మార్గానికి అడ్డు తగులుంది. మరింత పెరిగితే రేయింబవళ్లుకు ఆటకం ఏర్పడి సృష్టిలో అల్లకల్లోలమే అవుతుందని భావించిన మహర్షులూ దేవతలూ వింధ్యపర్వతరాజు మేరువును వెనక్కి తగ్గించేందుకు మార్గాలు అన్వేషిస్తారు. మేరువు అత్యంతంగా గౌరవించే వ్యక్తులలో అగస్త్యుడుగా గుర్తించి, కాశీలో శివలింగా దీక్షలో ఉన్న ఆతని దగ్గరకి వెళ్లి ఎలాగైనా మేరువు రూపాన్ని తగ్గించచేలా చేయ మని మొరపెట్టుకుంటారు. సృష్టి అతలాకుతలం కాబోతోందని గ్రహించిన అగస్త్యుడు, కాశీని వదిలి వెళ్లడి ఇష్టం లేకున్నా, లోక సుభిక్షం కోసం వారి కోరికను మన్నించి, మేరువు దగ్గరకి ప్రయాణమవుతాడు. ఈ ప్రయాణంలో అగస్త్యుడు అనేక లింగాలను ప్రతిషించాడు. వింధ్య పర్వతీ శుడైన మేరువును చేరగానే గురువుంగవులకు ప్రణామమని అంటూ వింధ్యపర్వతాధీసుడు క్రింద కూర్చొని, శిరసు వంచి పాదప్రమాణం చేస్తాడు. దీంతో ఆనందభరితుడైన అగస్త్యుడు.. ఓ మేరుధీరుడా! నేను దక్షిణాది వైపు తీర్థయాత్రలకు వెళ్తున్నా. తిరిగి వచ్చేంతవరకూ అలానే శిరసు వంచుకుని ఉండమని, ఆదేశించి ముందుకు సాగుతాడు. అలా వింధ్య పర్వతాధీశుడి తలదించేలా తీర్థయాత్ర లు ప్రారంభించిన ఆ మహర్షి తిరిగి వెనుదిరగక పోవటం వల్ల నేటికీ మేరుపర్వతుడి ఎదుగుదల ఆగిపోవటంతో దైవ తలు, మహర్షులు ఊపిరి పీల్చుకున్నారు.
ఇలా తన తీర్థయాత్రలను సాగిస్తున్న అగస్త్య మహర్షి మార్గ శిర బహుళ అమావాస్యనాడు లోవా కీకారణ్యం చేరుకుంటాడు. పూర్తి సాయంసమయం కావటంతో ఆ మహర్షికి సంధ్యా వందనం చేసుకునే సమయం ఆసన్నమవుతుంది. సంధ్య వార్చుకునేందుకు ఆ కొండకోనల్లో ఎక్కడా నీటిజాడ కనిపించలేదు. వెంటనే గంగను ప్రార్థిస్తాడు. పర్వత శిఖరాల మీద గంగ పెల్లుబికి ఒక లోయగుండా ప్రవహించి అగస్త్యుడుని చేరుతుంది. పరమానందభరితుడై తన సంధ్యావందనాన్ని నిర్విఘ్నంగా పూర్తిచేసుకునేందుకు గంగకు కృతజ్ఞత చెప్పి, అటవీ ఫలాదులు ఆరగిస్తాడు. తిరిగి ప్రయాణం సాగించాలని ఆయన అనుకున్నా అప్పటికే అమావాస్య చీకట్లు ముసురుకోవటంతొ దారి కానరాక ఆ రాత్రి అక్కడే విశ్రమిస్తాడు.గాఢనిద్రలో ఉండగా కొండలోయలో దివ్యకాంతి ప్రసరిస్తుంది. వెనువెంటనే, జగజ్జనని లలితాంబికాదేవి ప్రత్యక్షం అవుతుంది. శిష్ట రక్షణే ధ్యేయంగా తానీ ప్రాంతంలో సంచరిస్తున్నానని చెబుతుంది. ఆయు రారోగ్యాలు ప్రసాదించే తల్లిగా ఈ ప్రాంతంలోనే కొలువై ఉండమని అమ్మ వారిని కోరడంతో, ఆయన అభ్యర్ధనమేరకు అమ్మవారు ఇక్కడి కొండగుహలో కొలువు దీరింది. కాలక్రమంలో లోయ అన్నమాట లోవగా మారింది. తలంవులను తీర్చే తల్లిగా, తలువులమ్మగా అమ్మవారు పేరుతెచ్చుకున్నారు.
ఇదీ స్థల వురా ణం.
మరో కథనం ప్రకారం – ఎన్నో సంవత్సరాల క్రితం... ఈ ప్రాంతంలో ఓ యువతి సంచరించేది. తలుచుకోగానే...ప్రత్యక్షమయ్యేది. ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకునేది. ఆమె పేరేమిటో ఎవరికీ తెలియదు. అంతా తలువులమ్మ అనే పిలిచేవారు. కొన్నాళ్లకు ఆ దైవస్వరూవురాలు శిలారూపం దాల్చిందట!
తలచిన వెంటనే ప్రత్యక్షమయ్యే అమ్మవారుగా, భక్తుల కోరికలను నెరవే రుస్తూ తలువులమ్మగా వూజాభిషేకాలు అందుకుంటోంది. ఇక్కడి అమ్మవారు సకల శుభాలను ప్రసాదిస్తుందని భక్తులు విశ్వసిస్తుంటారు. పచ్చని ప్రకృతి ఒడిలో ఆహ్లాదకరమైన వాతావరణంలో కొలువైన ఇక్కడి అమ్మవారిని దర్శించడం ఒక అనిర్వచనీయమైన అనుభూతిని కలిగిస్తుంది. వెలమ కొత్తూరు గ్రామం దగ్గరలో ఉంటుంది. పూజ మరియు పండగలు ప్రతి ఏటా చైత్ర మాసం (ఏప్రియల్/ మార్చ్), ఆషాఢ మాసం (జూన్/జులై) లో దేవాల యంలో వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. బహుళ విదియ, తదియ రోజులలో ప్రత్యేక వూజలు జరువుతారు. ఇక్కడ వేడుకలు సుమారు 15 రోజులపాటు వైభవంగా జరుగుతాయి.
ఈ ఆలయాన్ని సందర్శించుకునేందుక సాయంత్రం ఆరు గంటల వరకే గుడి అనుమతిస్తారు. ఎట్టి పరిస్థితిలోనూ ఆరుగంటల తదుపరి భక్తులను ఇక్కడ ఉంచేందుకు అనుమతించరు.
కోస్తా జిల్లాల ప్రజల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న ఈ ఆలయంలో వాహనాలకు వూజలు చేయించడంతో ప్రమాదాలు జరగవని భక్తుల విశ్వాసం. దీంతో బంధుమిత్ర పరివారంతో ఈ ఆలయానికి వచ్చిన భక్తులు వంటావార్పు చేసుకొని సామూహిక భోజనాలు చేయడం ఆచారంగా వస్తోంది. ప్రధానంగా ఆషాఢమాసం, అమ్మవారి జాతర సందర్భంలో, దసరా సమయంలో భారీ సంఖ్యలో భక్తులు తరలి రావడంతో దేవస్థానానికి ఏటా సుమారు రూ.5 కోట్లకు పైగా ఆదాయం సమకూరుతోంది.



వసతి

తలువులమ్మ తల్లి దేవి ఆలయాన్ని దర్శించే భక్తులకు దేవస్థానం వసతి సదుపాయాలను కల్పించింది. ఇక్కడ సుమారు 28 కాటేజీలు కలవు . నామమాత్రవు ధరల్లో ఇవి లభిస్తాయి. ఉత్సవాలు, పండుగల సీజన్లో గదులు దొరకడం కష్టం. గెస్ట్ హౌస్ లు లేవు కనుక అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు ఉదయాన్నే వచ్చి సాయంత్రం తిరుగుప్రయాణం అవుతారు.
దేవస్థానం ప్రాంగణంలో కేవలం 110 వసతి గదులు మాత్రమే ఉండడంతో ఇక్కడికి నిత్యం వేలల్లో వచ్చే భక్తులకు వసతి సౌకర్యాం కల్పించే పరిస్థితి లేదు. రూ.2,500 అద్దె కలిగిన డోనర్ కాటేజీలు నాలుగు మాత్రమే ఉండగా రూ.200, 250, 400, 1,500 అద్దె కలిగిన వసతి గృ్రఎహాలు మరో వంద వరకు ఉన్నాయి. దేవస్థానానికి ఆది, మంగళ, బుధ, గురు వారాల్లో వేల సంఖ్యలో వచ్చే భక్తులకు వసతి కల్పించే పరిస్థితి లేకుండా పోయింది. ఉన్న వసతి గదులు సైతం సిఫార్సు ఉంటేనే అందే అవకాశం ఉండటంతో సామాన్య భక్తులు చెట్ల నీడను ఆశ్రయించక తప్పడం లేదు.




పర్యాటక కేంద్రంగా...

ఈ ఆలయానికి సమీపంలో అన్నవరం వీరవెంటక సత్యనారాయణ స్వామి ఆలయంతో పాటు పలు ఆలయాలు ఉండటం, అటవీ ప్రాంతం కావటంతో పర్యాటక ప్రాంతంగా పెరిగే అవకాశాలు ఉన్నాయి. వృక్షశాస్త్రం చదివే విద్యార్థులు తరచు ఇక్కడకి విహారయాత్రకి వచ్చి ఇక్కడ దొరికే విశేష మొక్కలపై పరిశోధనలు చేస్తూ ఉంటారు. పూర్వం కాలినడకన వెళ్ళేవారు. ఇప్పుడు బస్సులు ఉన్నాయి

వాహనదారుల నమ్మకాలు...

. కొందరైతే కొండ మీద ఎత్తయిన ప్రాంతాల్లో వాహనాల నంబర్లు రాయిస్తుంటారు. ఎంత ఎత్తున రాస్తే, తల్లి అంత ఎత్తుకు తీసుకెళ్తుందని విశ్వాసం. తీగ కొండ–ధార కొండల మధ్య నిత్యం పాతాళం నుంచి వచ్చే నీరే భక్తుల దాహార్తిని తీరుస్తుంది. ఇందుకు దేవస్థానం లక్షల లీటర్ల నిల్వ సామర్థ్యం ఉన్న ట్యాంకుల్ని ఏర్పాటు చేసింది. ఏటా పది నుంచి పదిహేను లక్షల మంది ఈ క్షేత్రాన్ని దర్శించుకుంటారు. దేవస్థానం దగ్గర ఏర్పాటు చేసిన సుమారు 50 అడుగుల అమ్మవారి విగ్రహం భక్తుల్ని ఆకర్షిస్తుంది. ప్రధాన ఆలయం దగ్గరున్న సుమారు 40 అడుగుల ఈశ్వరుని విగ్రహమూ చూవు తిప్పుకోనివ్వదు. ప్రసాదంగా ఇచ్చే గోధుమ రవ్వ లడ్డూ ఇక్కడి ప్రత్యేకత.



ప్రత్యేక వూజలు

అమ్మవారి జన్మ నక్షత్రమైన స్వాతి రోజున పంచామృతాభిషేకాలు జరుగుతాయి. ప్రతి పౌర్ణమినాడూ వేద మహాచండీ హోమం జరుగుతుంది. ఆషాఢ మాసంలో లక్ష కుంకుమా ర్చన చేస్తారు. ఒక ఆదివారం శాకాంబరిగా అలంకరిస్తారు. చివరి రెండజులు సహస్ర ఘటాభిషేకం నిర్వహిస్తారు.

ఇలా వెళ్లాలి

లోవ క్షేత్రం అన్నవరానికి పద్దెనిమిది కిలోమీటర్ల దూరంలో ఉంది. తుని వెళ్లే మార్గంలో జగన్నాథగిరి గ్రామ కూడలి వద్ద దిగి, ఆరు కిలోమీటర్లు ప్రయాణిస్తే తలువులమ్మ లోవ చేరుకోవచ్చు. తుని ఆర్టీసీ కాంప్లెక్సుకు సరిగ్గా ఎనిమిది కిలోమీటర్ల దూరంలో అమ్మవారి ఆలయం ఉంది. పచ్చని ప్రకృతి ఒడిలో ఆహ్లాదకరమైన వాతావరణంలో కొలువైన ఇక్కడి అమ్మవారిని దర్శించడం ఒక అనిర్వచనీయమైన అనుభూతిని కలిగిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మరెందుకు ఆలస్యం ఈ సెలవుల్లో అమ్మని దర్శించుకోండి

– సత్యగోపాల్, హైదరాబాద్





ఇది నాకు మూడో గిఫ్ట్



ఐరా క్రియేషన్స్ బ్యానర్లో శంకర్ ప్రసాద్, ఉషా నిర్మాతలుగా నాగశౌర్య, రష్మిక జంటగా వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం ఛలో. ఈ సినిమా బ్లాక్‌బస్టర్ హిట్‌తో దూసుకెళ్తోంది. రెండు వారాలకి 23.31 కోట్ల గ్రాస్ వసూలు చేయటమే కాకుండా శాటిలైట్, రీమెక్ రైట్స్‌తో మరో 6 కోట్ల వరకూ బిజినెస్ ఆఫర్‌తో 2018 బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా తెలుగు చిత్ర పరిశ్రమలో నిలిచిపోతుంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత ఉష ముల్పూరి ఈ చిత్రానికి పనిచేసి 24 క్రాఫ్ట్ వాళ్ళని సత్కరించుకున్నారు. దర్శకుడు వెంకి కుడుములకి కారు గిఫ్ట్‌గా ఇచ్చారు.

నిర్మాత ఉష మాట్లాడుతూ.. గతంలో మేము మా ఫ్యామిలీతో సినిమాలు చూసేవాళ్ళం. సినిమా తీయాలంటే హీరో, హీరోయిన్, దర్శకుడు వుంటే చాలు అనుకునేవాళ్ళం కాని మా ఐరా క్రియేషన్స్ ప్రారంభించాక తెలిసింది. తెర మీద కనిపించే వారి వెనుక వందలాది శ్రామికుల కష్టం వుంటుందని. మా ఐరా క్రియేషన్స్‌లో ఛలో చిత్రం ప్రారంభం అయిన రోజునే మా ఛలో చిత్రం విజయం సాధిస్తే తప్పకుండా 24 క్రాఫ్ట్‌లోని ప్రతి ఒక్కరిని మనం సత్కరించుకోవాలని నిర్ణయించుకున్నాము. మా దర్శకుడు వెంకి కుడుముల మాకు కథ చెప్పటం అది మాకు నచ్చటం వెంటనే మేము ప్రొడక్షన్ స్టార్ట్ చేయ్యటం జరిగింది. ప్రత్యక్షంగా, పరోక్షంగా మా ఐరా క్రియేషన్స్ మెదలు పెట్టడానికి మా దర్శకుడు కారణం కావటమే కాకుండా మా బ్యానర్‌లో ఇంత మంచి చిత్రం దర్శకత్వం వహించినందుకు కృతజ్ఞతగా కారు గిఫ్ట్‌గా ఇచ్చాము. మొదటి చిత్రంతో విజయ యాత్ర మొదలుపెట్టిన మా వెంకి మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము' అని అన్నారు. దర్శకుడు వెంకి కుడుముల మాట్లాడుతూ.. నా తల్లిదండ్రులు సినిమాకి వెళ్తానంటే డబ్బులిచ్చారు. నాగశౌర్య తల్లిదండ్రులు డబ్బులిచ్చి సినిమా తీసారు. వారి రుణం ఏనాటికి మర్చిపోలేను. ఈ చిత్రం చేసే అవకాశం ఇవ్వటమే నాకు గిఫ్ట్, ప్రేక్షకులు బ్లాక్‌బస్టర్ హిట్ చేయటం డబుల్ గిఫ్ట్ అయితే ఇప్పుడు నాకు కారు గిఫ్ట్ ఇవ్వటం అనేది నేను జీవితంలో మర్చిపోలేని గిఫ్ట్‌గా ఫీలవుతున్నాను. నాగశౌర్య అనే వ్యక్తి నాకు పరిచయం కాకపోతే నాకు ఈ జీవితం లేదు. ఎప్పటికి నేను గుర్తుపెట్టుకునే నా హీరోకి నా ధన్యవాదాలు. అలానే ఛలో చిత్రానికి పనిచేసిన కెమెరామన్ సాయి శ్రీరామ్ గారికి , ఎడిటర్స్ చంటి గారికి, తమ్మిరాజు గారికి, మ్యూజిక్ డైరక్టర్ స్వర సాగర మహతికి నా ప్రత్యేక ధన్యవాదాలు. నా చిత్రానికి పనిచేసిన ప్రతి ఒక్కరికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు.



రేటు పెంచేసిన రాశి ఖన్నా?

తొలిప్రేమ చిత్రంతో రాశిఖన్నా ఇమేజ్ అమాంతం పెరిగిపోయింది. ఈ భామకు అవకాశాలు వెల్లువెత్తుతున్నాయి. తాజా సమాచారం మేరకు 'చల్ మోహన్ రంగ' అనంతరం నితిన్ నటించే సినిమా కోసం రాశీ ఖన్నాను ఎంపిక చేశారని తెలుస్తోంది. తనకొస్తున్న ఆఫర్స్ దృష్ట్యా రాశి ఖన్నా తన రేట్ కూడా భారీగా పెంచేసిందని సమాచారం.

రకుల్‌కి అక్కడ చుక్కెదురు?



తన అందాల సామ్రాజ్యాన్ని ఉత్తరాదికి విస్తరించాలని కలలు కన్న రకుల్ ప్రీత్ సింగ్‌కి ఎదురు దెబ్బ తగిలిందని తెలుస్తోంది. రకుల్ నటించిన 'ఐయారి' చిత్రం నిన్న విడుదలైంది. అయితే ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర నిలబడడం కష్టమేనని తెలుస్తోంది. నీరజ్ పాండే దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని బాలీవుడ్ క్రిటిక్స్ చీల్చిచెండాడుతున్నారు. ఈ చిత్రం హిట్టయితే హిందీలో వచ్చే అవకాశాలు మిస్సవ్వకుండా ఇటు తెలుగులో కానీ, అటు తమిళంలో కానీ సినిమాలకు సంతకాలు చేసేందుకు రకుల్ తాత్సారం చేస్తూ వచ్చింది. మరి అక్కడ చుక్కెదురు కావడంతో మళ్ళీ దక్షిణాదిపై రకుల్ దృష్టి పెట్టే అవకాశం ఉంది!

మావాడు మేము గర్వపడేలా చేశాడు





మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, రాశీఖన్నా జంటగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ నిర్మించిన 'తొలిప్రేమ' చిత్రం ఇటీవల విడుదలై ఘన విజయం సాధిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి చిత్ర యూనిట్ సభ్యులు హీరో వరుణ్ తేజ్, దర్శకుడు వెంకీ, నిర్మాత బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్, బాపినీడులను హైదరాబాద్‌లోని తన ఇంటికి ఆహ్వానించి అభినందించారు.

మెగాస్టార్ మాట్లాడుతూ, ఈ సినిమా చూసి చాలా ఇన్‌స్పైర్ అయ్యాను. తెలుగు పరిశ్రమ గర్వపడే సినిమా ఇది. పాత్రలన్నీ చాలా కొత్తగా కనిపించాయి. వరుణ్ తేజ్ చాలా మెచ్యూర్డ్‌గా నటించాడు. ప్రేమ సన్నివేశాలు... ఇగో క్లాషెస్ సన్నివేశాల్లో వరుణ్, రాశీఖన్నా చాలా ఇన్వాల్వ్ అయి చేశారు. వరుణ్ పెర్ఫార్మెన్స్ చూసి మా ఫ్యామిలీ అంతా గర్వపడుతోంది. వరుణ్ ఎత్తుకు డాన్సులు ఎంత వరకు కుదురుతాయని లోలోపల అనుమానం ఉండేది. కానీ ప్రతీ స్టెప్‌ను బాగా అడాప్ట్ చేసుకుని చేశాడు. థమన్ సంగీతం చాలా బాగుంది.. కెమెరామన్ జార్జ్ వర్క్ ప్రశంసనీయం. వరుణ్‌ను మరింత అందంగా, రాశీ ఖన్నాను గ్లామర్‌గా చూపించారు. నిర్మాత బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్, చరణ్ అభిమానించే నిర్మాత. ఈ సక్సెస్ నాగబాబుకి ప్రైడ్ మూమెంట్. వరుణ్ వాళ్ల నాన్నకి మంచి బహుమతి ఇచ్చాడు' అని అన్నారు.

దర్శకుడు మాట్లాడుతూ, చిన్నప్పుడు స్టువర్ట్‌పురం పోలీస్ స్టేషన్ సినిమా టైమ్‌లో చిరంజీగారిని చూశాను. మళ్లీ ఇన్నాళ్లకు చిరంజీవి గారి పక్కన కూర్చుని మాట్లాడే అవకాశం కలిగింది. చిరంజీవి గారు సినిమా చూసి నచ్చి మమ్మల్ని ఇలా పిలిపించి మాట్లాడటం చాలా సంతోషంగా.. గర్వంగా ఉంది అని అన్నారు.

నిర్మాత బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ మాట్లాడుతూ, '33 ఏళ్ల క్రితం సినిమాలు చేద్దామని మద్రాస్ వెళ్లాను. ఆ సమయంలో పసువులేటి రామారావు గారి ద్వారా చిరంజీవిగారి ఇంటికి వెళ్లాను. నిర్మాతకన్నా... అక్కడ ఓ అభిమానిగానే చిరంజీవిగారితో పరిచయం జరిగింది. ఇన్నేళ్లకు రామ్ చరణ్, పవన్ కల్యాణ్, బన్నీ ఇప్పుడు వరుణ్‌తో సినిమా చేసే అవకాశం లభించింది. అన్ని పెద్ద హిట్ అయ్యాయి. చాలా సంతోషంగా ఉంది' అని అన్నారు.

వరుణ్ తేజ్ మాట్లాడుతూ, 'నాకు యాక్టర్ అవ్వాలన్న ఆలోచన చిరంజీవి గారిని చూసే వచ్చింది. ఈ రోజు డాడి వచ్చి మంచి మాటలు చెబుతుంటే చాలా సంతోషంగా ఉంది' అని అన్నారు. థమన్ మాట్లాడుతూ, 'నేను చిరంజీవి గారికి పెద్ద ఫ్యాన్‌ని. ఆయన మమ్మల్ని పిలిపించి ప్రశంసించడం మాకు ఆనందకరం. ఇంటర్ పాస్ అయి డిగ్రీకి వెళ్తున్న ఫీలింగ్ కలుగుతోంది' అన్నారు.

సామాజిక స్పృహను పెంపొందిస్తూ...

మేము సైతం మరొకసారి!



అందాల రాక్షసి అనుష్క ఓ పెట్రోల్ బంక్‌లో నిలబడి పెట్రోల్ పోసే పని చేస్తోందంటే.. రకుల్ ప్రీత్ సింగ్ ఓ మొబైల్ హోటల్ దగ్గర ఐటమ్స్ సర్వ్ చేస్తోందంటే.. పరిస్థితి ఎలా ఉంటుంది? అయితే వీళ్లిద్దరు ఈ పనులు తమ సినిమాలకు ప్రచారం కల్పించడం కోసం చేయడంలేదు. మంచు లక్ష్మి నిర్వహిస్తున్న 'మేము సైతం-సీజన్ 2' కోసం చేస్తున్నారు.

సమాజంలోని ఏ కొందరికైనా సాయం చేయాలనే సత్సంకల్పంతో జెమిని టీవీ కోసం మంచు లక్ష్మి నిర్వహించిన 'మేము సైతం' ఎంతటి ఆదరణ పొందిందో తెలిసిందే. ఇప్పుడు తాజాగా ఈ ఉదాత్తమైన కార్యక్రమాన్ని 'మేము సైతం-సీజన్-2'పేరుతో మంచు లక్ష్మి కొనసాగిస్తున్నారు.

ఫిబ్రవరి 18, ఆదివారం రాత్రి 8.30 కి ప్రసారమయ్యే ఈ కార్యక్రమం ద్వారా 50 లక్షల సాయం అందజేసేందుకు జెమిని టీవీ ముందుకు రావడం ముదావహమని మంచు లక్ష్మి తెలిపారు. అనుష్క, రకుల్ ప్రీత్ సింగ్‌లతో పాటు తమన్నా, జయసుధ, బాలకృష్ణ, మోహన్ బాబు తదితర సినీ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాలు పంచుకుంటారని, వీరితోపాటు వి.వి.ఎస్.లక్ష్మణ్, పీవీ సింధు వంటి క్రీడా దిగ్గజాలు కూడా పాల్గొనేందుకు అంగీకరించారని ఆమె వివరించారు.

చెన్నై చిన్నోడు పాటల విడుదల



జి.వి. ప్రకాష్ కుమార్ హీరోగా నటిస్తూ సంగీతాన్ని సమకూర్చిన ఓ తమిళ చిత్రాన్ని 'చెన్నై చిన్నోడు' (వీడి లవ్‌లో అన్నీ చిక్కులే ట్యాగ్‌లైన్) పేరుతో శూలిని దుర్గా ప్రొడక్షన్స్ పతాకంపై తెలుగులోకి అనువదిస్తున్నారు వి.జయంత్ కుమార్. నిక్కీ గల్రానీ, రక్షిత హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రానికి ఎం.రాజేష్ దర్శకుడు. ఈ చిత్రంలోని పాటలను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టిఎఫ్ సిసి ఛైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్ సీడీలను ఆవిష్కరించారు.

నిర్మాత వి.జయంత్ కుమార్ మాట్లాడుతూ.. "మా తాత గారి దగ్గర నుంచి మాకు సినిమా రంగంతో మంచి అనుబంధం ఉంది. అలా నాకు కూడా సినిమాలపై ఆసక్తి ఏర్పడింది. తొలిసారిగా తమిళ చిత్రాన్ని చెన్నై చిన్నోడు పేరుతో తెలుగులోకి అనువదిస్తున్నాం. ఎక్కడా రాజీ పడకుండా తెలుగు స్ట్రెయిట్ సినిమాలా డబ్బింగ్ కార్యక్రమాలు చేయించాము. పూర్ణాచారి గారు పాటలన్నింటికీ అర్థవంతమైన సాహిత్యాన్ని సమకూర్చారు. ఆద్యంతం కడుపుబ్బ నవ్వించే చక్కని కామెడీ ఎంటర్‌టైనర్. ప్రకాష్ రాజ్ పోలీస్ పాత్ర సినిమాకు హైలైట్‌గా నిలుస్తుంది. అలాగే హీరో జీవా గెస్ట్ రోల్‌లో కనిపిస్తారు. జి.వి.ప్రకాష్ నటనతో పాటు, సినిమాకు మంచి సంగీతాన్ని కూడా అందించారు. అందమైన ఫారెన్ లోకేషన్లలో పాటలు చిత్రీకరించారు. అతి త్వరలో సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం' అన్నారు. పాటల రచయిత పూర్ణాచారి మాట్లాడుతూ... 'తెలుగు నేటివిటీకి తగ్గట్టుగా ఇందులో నాలుగు పాటలు రాశాను. సింగర్స్ కూడా చాలా బాగా పాడారు. జీవీ గారి సంగీతంతో పాటు నటన కూడా సినిమాకు ప్రధాన ఆకర్షణగా ఉంటుంది' అన్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పసువులేటి రామారావు, సింగర్స్ సంపత్, సాయి మాధవ్, మౌనికా రెడ్డి, మ్యూజిక్ కో-ఆర్డినేటర్ మాల్య కందుకూరి తదితరులు పాల్గొన్నారు. ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ నిర్మాత: ఎన్.కృష్ణ, నిర్మాత వి.జయంత్ కుమార్ (బి.టెక్). దర్శకత్వం: ఎం.రాజేష్.

ఈ క్రేజీ కాంబినేషన్‌లో

ముచ్చటగా మరో మూడు సినిమాలు!

రణవీర్‌సింగ్‌కి 120 కోట్లు.. దీపికకి 60 కోట్లు చెల్లించేందుకు ఒప్పందం కుదుర్చుకున్న భన్సాలీ





రణ్వీర్ సింగ్-దీపికా పదుకొనె జంటగా స్వీయ నిర్మాణంలో సంజయ్ భన్సాలీ దర్శకత్వం వహించిన 'పద్మావతి' కాసుల వర్షం కురిపిస్తోంది. ఈ చిత్ర దర్శక నిర్మాత సంజయ్ లీలా భన్సాలీకి ఈ చిత్రం ద్వారా సుమారు 150 కోట్ల లాభం వస్తుందని బాలీవుడ్ ట్రేడ్ పండిట్స్ అంచనా వేస్తున్నారు. కాగా.. 'పద్మావతి'లో విలన్ కమ్ హీరోగా నటించిన రణ్వీర్ సింగ్, హీరోయిన్ దీపికతో వరసగా మూడు సినిమాలు రూపొందించేందుకు సంజయ్ లీలా భన్సాలీ ఒప్పందం కుదుర్చుకున్నాడని తెలుస్తోంది.

రణ్వీర్ సింగ్-దీపికలతో భన్సాలీ ఇప్పటికే మూడు సినిమాలు తీసి ఉన్నాడు. రణ్వీర్-దీపికలతో సంజయ్ తీసిన మొదటి చిత్రం 'గోలియోంకి రాసలీల.. రామ్ లీల' కాగా, రెండోది 'బాజీరావు మస్తానీ'. మూడోది 'పద్మావత్'. గత కొంతకాలంగా సహజీవనం చేస్తున్న ఈ జంటకు గల క్రేజ్‌ని దృష్టిలో ఉంచుకొని వీరిద్దరితో భన్సాలీ మూడు సినిమాల కాంట్రాక్ట్ చేసుకున్నాడని బాలీవుడ్ వర్గాల సమాచారం. ఈ మూడు సినిమాలకు హీరో రణ్వీర్‌కి సినిమాకి 40 కోట్ల చొప్పున.. దీపికకి 20 కోట్ల చొప్పున చెల్లించనున్నాడని తెలుస్తోంది. ఈ మూడు సినిమాల్లో ఒక సినిమాకి మాత్రమే భన్సాలీ దర్శకత్వం వహిస్తాడని.. మిగతా రెండు సినిమాలకు తాను నిర్మాతగా ఉండి.. వేరే దర్శకులతో చేయిస్తాడని భోగట్టా!!



ప్రతిభావంతులకు గ్రీన్ కార్డులు మరింత సులభతరం

వాషింగ్టన్ : అమెరికా సెనేట్‌లో ప్రవేశపెట్టిన ఇమిగ్రేషన్ బిల్లుకు అధికార పార్టీ రిపబ్లికన్ సెనేటర్ ఒర్రిన్ హ్యాచ్ పలు సవరణలు సూచించారు. ఆయన ప్రతిపాదించిన సవరణలు ప్రధానంగా భారత్, చైనా దేశాల్లోని ప్రతిభావంతులు గ్రీన్ కార్డులను మరింత సులభతరంగా పొందేందుకు ఎంతగానో దోహదం చేస్తాయి. దేశాల జనాభా, లాటరీ పద్ధతి ఆధారంగా కాకుండా ప్రతిభ ఆధారంగానే గ్రీన్ కార్డులను జారీ చేయాలనే లక్ష్యంతో అమెరికా ప్రభుత్వం ఈ బిల్లును తీసుకువచ్చిన సంగతి తెలిసిందే.

ఇందుకు సెనేటర్ హ్యాచ్ తనకు తోచిన కొన్ని ముఖ్యమైన సవరణలను సూచించారు. గ్రీన్ కార్డు జారీకి హెచ్1బీ వీసాల జారీ సంఖ్య పరిమితి విధానం నుంచి అమెరికా మాస్టర్ డిగ్రీ అంత కంటే ఎక్కువ విద్యార్హత కలిగిన వారిని మినహాయించడం ఈ సవరణల్లో ఒకటి. మరో వైపు వీసాల జారీకి ఇప్పటి వరకు ఉన్న 60 వేల డాలర్ల వార్షికాదాయ పరిమితిని లక్ష డాలర్లకు పెంచాలని కూడా ఆయన సూచించారు. అంతే కాక హెచ్1బీ వీసాలపై ఆధారపడి ఉద్యోగాలు ఇచ్చే కంపెనీలకు మేలు చేసేలా ఈ చట్టానికి కొన్ని మార్పులను ఆయన ప్రతిపాదించారు. తాను సూచించిన ఈ సవరణలకు విస్తృతమైన మద్దతు లభిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సవరణలు అమెరికా ఆర్థిక వ్యవస్థలో వాస్తవికమైన మార్పు తీసుకురావడానికి దోహదం చేస్తాయని ఆయన అన్నారు. ప్రతిభావంతులకు సులభతరమైన రీతిలో గ్రీన్ కార్డుల జారీకి అవసరమైన సూచనలు చేసేందుకు లభించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని హ్యాచ్ చెప్పారు.

దక్షిణాఫ్రికా అధ్యక్షుడి అవినీతి వెనుక ఉత్తరప్రదేశ్ బ్రదర్స్

- రేషన్ షాపు నుంచి మహా వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన గుప్తా బ్రదర్స్
- అధ్యక్షుడికి అత్యంత సన్నిహితంగా మారిన వైనం
- ప్రభుత్వ నిర్ణయాల్లో వీరిదే పైచేయి

న్యూఢిల్లీ : దక్షిణాఫ్రికా అధ్యక్షుడు జాకోబ్ జుమా రాజీనామాకు కారణమైన అవినీతి వెనుక ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ముగ్గురు అన్నదమ్ములు ఉన్నారన్న విషయం తెలిసిన ప్రపంచం నోరెళ్లబెట్టింది. గుప్తా బ్రదర్స్‌గా దక్షిణాఫ్రికాకు పరిచయమైన అజయ్, అతుల్, రాజేశ్ ఏకంగా ఓ దేశాధ్యక్షుడిని ఓ ఆట ఆడించారని తెలిసి ప్రపంచం నివ్వెరపోయింది. జుమా పదవిని అడ్డు పెట్టుకుని ఏకంగా ఓ పెద్ద వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించుకున్న గుప్తా బ్రదర్స్ రాజకీయాల్లోనూ తమ హవా కొనసాగించారు. అధ్యక్షుడితో సత్సంబంధాలు పెంచుకున్న వీరు కేబినెట్‌లో ఎవరు ఉండాలి? ఎవరికి ఎటువంటి బాధ్యతలు అప్పగించాలి? అన్న విషయాలను కూడా డిసైడ్ చేసే స్థాయికి చేరుకున్నారు. ఫలితంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా జుమా అవినీతికి కారణమయ్యారు. దక్షిణాఫ్రికా అధ్యక్షుడి రాజీనామాకు కారణమైన ఈ గుప్తా బ్రదర్స్ ఎవరన్న ప్రశ్న అటు సౌతాఫ్రికా, ఇటు ఇండియన్ల మెదళ్లను తొలిచేస్తోంది. గుప్తా బ్రదర్స్‌ది యూపీలోని షహరాన్‌పూర్. స్థానిక రాణి బజార్‌లో వీరి తండ్రి శివకుమార్‌కు రేషన్ షాపు ఉండేది. మొన్న శివరాత్రి రోజున వీరు రాణి బజార్‌కు వచ్చినట్టు తెలుస్తోంది. వీరిని స్థానికులు ఇప్పటికీ రేషన్ షాపోళ్లుగానే పిలుస్తుంటారు. తండ్రి స్మారకార్థం ఓ దేవాలయాన్ని నిర్మించిన గుప్తా బ్రదర్స్ ప్రతి ఏడాది క్రమం తప్పకుండా శివరాత్రి ఉత్సవాలకు హాజరవుతుంటారు. మొన్న శివరాత్రి రోజు వచ్చి అదే రోజు వెళ్లిపోయారు. 1985లో గుప్తా కుటుంబం రాణి బజార్ నుంచి తన మకాంను ఢిల్లీకి మార్చింది. 1993లో అక్కడి నుంచి దక్షిణాఫ్రికాలోని ప్రధాన నగరమైన జొహన్నెస్‌బర్గ్‌కు వలస వెళ్లారు. అక్కడ వ్యాపారం ప్రారంభించిన గుప్తా బ్రదర్స్ అచిర కాలంలోనే మహా సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారు. మైనింగ్, మీడియా, ఇంజనీరింగ్ ప్రాజెక్టులు.. ఇలా ప్రతి రంగంలోనూ పెట్టుబడులు పెట్టారు. వీరికి జాకోబ్ జుమా కుటుంబం అండగా నిలిచింది. 2009లో జుమా అధ్యక్ష బాధ్యతలు స్వీకరించడంతో గుప్తా బ్రదర్స్‌కు అడ్డూ అదుపు లేకుండా పోయింది. చివరికి జుమాకు వీరు ఎంతలా మారారంటే వీరు ఎంత చెబితే అంత అన్నట్టుగా. అధ్యక్షుడు తీసుకునే నిర్ణయాలన్నీ వీళ్లకు అనుకూలంగా ఉండేవి. ఆయన అండతో కోట్లాది రూపాయలు పోగేసుకున్నారు. ఫలితంగా దక్షిణాఫ్రికాలోనే అత్యంత సంపన్న కుటుంబంగా గుప్తా ఫ్యామిలీ ఖ్యాతికెక్కింది. గుప్తా ఫ్యామిలీ కుంభకోణాలు, అరాచకాలు ఒక్కొక్కటిగా బయటకు రావడంతో అది జుమా మెడకు చుట్టుకుంది. సొంత పార్టీ నుంచే వ్యతిరేకత వ్యక్తం కావడంతో తప్పనిసరి పరిస్థితుల్లో జుమా తన అధ్యక్ష పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది.



చైనా మమ్మల్నే లేపేద్దామనుకుంటే ఊరుకోం

ట్రంప్ పాలక వర్గంలో సీనియర్ అధికారి సుసాన్ థార్న్‌టన్



వాషింగ్టన్ : ఆసియా దేశాల నుంచి తమనే లేకుండా చేయాలనుకుంటే సహించేది లేదని అమెరికా స్పష్టం చేసింది. ఆసియా దేశాలపై చైనా పెత్తనాన్ని తాము అంగీకరించబోమని పేర్కొంది. తన బలాన్ని, ఉద్దేశాలను బలవంతంగా ఆసియా దేశాలపై చైనా ప్రదర్శించడాన్ని తాము వ్యతిరేకిస్తామని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పాలక వర్గంలోని సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. ట్రంప్ పాలక వర్గం చైనాతో ఉత్పాదక సంబంధాలను కోరుకుంటున్నదని, వివిధ సమస్యల పరిష్కారంపై, నిర్వహణలపై తాము కలసి పని చేయాలనుకుంటున్నామని ట్రంప్ సీనియర్ అధికారి సుసాన్ థార్న్‌టన్ తెలిపారు. ఆసియా నుంచి తమను పూర్తిగా పక్కన పెట్టాలని చైనా భావిస్తే ఆ విషయాన్ని తాము అంత తేలికగా పక్కన పెట్టబోమని, సీరియస్‌గానే తీసుకుంటామని చెప్పారు. తమ దేశాన్ని పక్కన పెట్టించే ఉద్దేశంతో ఆసియాలోని దేశాలను చైనా ఒత్తిడి చేయాలని భావించినా తాము అంగీకరించబోమని, ఆ విషయాన్ని అస్సలు సహించబోమని అన్నారు. మరింత ఎత్తుకు ఎదగడానికి అంతర్జాతీయ సమాజం అంగీకరించినా నిబంధనలు, విలువలను చైనా మరచిపోకూడదని, వీటిని దృష్టిలో పెట్టుకొనే ఆ దేశం ముందుకు వెళ్లాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.



సుప్రీం తీర్పును వ్యతిరేకిస్తున్నాం

- నీటి వాటాలో కోత్పై తమిళ సంఘాల స్పందన
- ఉన్న వాటా తగ్గించడంపై విమర్శలు
- 15 టీఎంసీలను తగ్గించిన సుప్రీం కోర్టు
- వాటా తగ్గిపోవడం్పై నేనూ ఆశ్చర్యపోయా: కమలహాసన్

చెన్నై : శుక్రవారం ఉదయం కావేరీ నదీ జలాలపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును తాము వ్యతిరేకిస్తున్నట్టు తమిళ సంఘాలు వెల్లడించాయి. ఎన్నో దశాబ్దాలుగా తమిళనాడు అనుభవిస్తున్న నీటి వాటాలో కోత పెట్టడం ఏమిటని ప్రశ్నిస్తున్న తమిళులు, రాష్ట్రంలో జనాభా సంఖ్య పెరుగుతుంటే అదనంగా నీరు కేటాయించాల్సిన స్థితిలో ఉన్న వాటాను తగ్గించడం ఏమిటని మండిపడుతున్నారు. సుప్రీం కోర్టు కేటాయించిన 177.25 టీఎంసీల నీరు వచ్చే పరిస్థితి కావేరీ నదిలో గత నాలుగేళ్లుగా లేదని చెబుతూ, ఎగువన ఉన్న కర్నాటకకు నీటిలో వాటాను పెంచడం వల్ల వస్తున్న ఆ కొద్ది నీరు కూడా ఆగిపోయే ప్రమాదం ఏర్పడిందని వ్యాఖ్యానిస్తున్నారు. 2007లో అప్పటి ట్రిబ్యునల్ తమిళనాడుకు 192 టీఎంసీలు, కర్నాటకకు 184.75 టీఎంసీల నీటిని కేటాయించిన సంగతి తెలిసిందే. కాగా, తమిళనాడు సర్కార్ తమకు నాటి ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు 192 టీఎంసీల నీరు కావాలని సుప్రీంలో కోరితే, అందులో సుమారు 15 టీఎంసీలు తక్కువగా కేటాయిస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇది ఇలా ఉండగా, సుప్రీం తీర్పును తాము స్వాగతిస్తున్నట్టు కర్నాటక సీఎం సిద్దరామయ్య చెప్పారు. కావేరీ నదీ జలాల వివాదం విషయంలో శుక్రవారం వెలువడిన సుప్రీం తీర్పుపై ప్రముఖ నటుడు కమలహాసన్ స్పందించారు. ఈ మేరకు ఆంగ్ల మీడియాతో ఆయన మాట్లాడుతూ, తమిళనాడుకు రావాల్సిన కావేరీ జలాల వాటాను తగ్గించడంపై తాను కూడా ఆశ్చర్యపోయానని, ఇందుకు సంబంధించిన సుప్రీం కోర్టు తీర్పు ద్వారా మరిన్ని వివరాలు తెలుసుకుంటానని అన్నారు. కాగా, తమిళనాడుకు న్యాయబద్ధంగా ఏటా 177.25 టీఎంసీలు కేటాయిస్తూ, కర్నాటకలో పెరుగుతున్న అవసరాల దృష్ట్యా మరో 14.75 టీఎంసీల నీటిని ఆ రాష్ట్రం వాడుకోవచ్చని సుప్రీం కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది.

ప్రియా పాటను తొలగించండి



న్యూఢిల్లీ : కంటిబాసతో ఇంటర్‌నెట్ సంచలనంగా మారిన ప్రియా ప్రకాష్ వారియర్ వార్తల్లో నానుతూనే ఉంది. ప్రియా హల్‌చల్ చేసిన వైరల్ సాంగ్ 'మాణిక్య మలరయ పూవి' ట్రాక్‌ను నిషేధించాలని రజా అకాడమీ తాజాగా కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి స్మృతీ ఇరానీకి లేఖ రాసింది. ప్రియా ప్రకాష్ తొలి మూవీ 'ఒరు ఆదార్ లవ్' లోని ఈ పాట వివాదాస్పదమైనన సంగతి తెలిసిందే. ఈ మళయాళీ పాట మహ్మద్ ప్రవక్తను అవమానించేలా ఉందని మంత్రికి రాసిన లేఖలో రజా అకాడమీ అభ్యంతరం వ్యక్తం చేసింది. సినిమా నుంచి ఈ సాంగ్‌ను తొలగించేలా సెన్సార్ బోర్డుకు, చిత్ర బృందానికి సూచించాలని రెహ్మానీ గ్రూప్ అధ్యక్షుడు అసిఫ్ సర్దార్ మంత్రిని కోరారు. మరో వైపు ఈ పాటను వ్యతిరేకిస్తూ రజా అకాడమీ మినరా మసీదు ఎదుట నిరసన తెలిపింది. పవిత్ర వ్యక్తులను అవమానించడం మానుకోవాలని రాసిన ప్లకార్డులను నిరసనకారులు ప్రదర్శించారు. మళయాళ మూవీ 'ఒరు ఆదార్ లవ్' నుంచి విడుదలైన చిన్న క్లిప్‌లో ప్రదర్శించిన హావభావాలతో ప్రియా ప్రకాష్ రాత్రికి రాత్రి సెలబ్రిటీగా మారిన విషయం తెలిసిందే.

తెలుగు టెకీ్పై అత్యాచారం



చెన్నై : చెన్నైలో మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. వారం రోజుల క్రితం 30 ఏళ్ల మహిళపై జరిగిన దారుణం మరచిపోక ముందే మరో దారుణ ఘటన చోటు చేసుకుంది. ఈసారి తెలుగు అమ్మాయి ఆకతాయిల అకృత్యాలకు బలి అయింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మహిళా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అత్యాచారానికి గురైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే, విజయవాడకు చెందిన యువతి కామచివు జిల్లా తాళంబూరులోని ఓ ఐటీ ప్రముఖ కంపెనీలో పని చేస్తోంది. సోమవారం రాత్రి విధులు ముగించుకొని తన రూమ్‌కు వెళుతుండగా శేమంచ్చేరి ప్రాంతంలో మలుపు తిరుగుతుండగా ఆమెపై గుర్తు తెలియని కొందరు వ్యక్తులు ఐరన్ రాడ్‌తో దాడి చేశారు. అనంతరం అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలి వద్ద ఉన్న ఐఫోన్, బంగారం, నగదును దోచుకువెళ్లారు. అయితే ఆమె స్కూటీని మాత్రం అక్కడే వదిలేసి వెళ్లిపోయారు. దుండగులు పారిపోయిన తరువాత రోడ్డు మీదకు వచ్చి స్పృహ తప్పి పడిపోయింది. దారిలో వెళుతున్న వారు ఆమెను చూసి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకొన్న పోలీసులు బాధితురాలిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే, ఆమె పరిస్థితి విషమించడంతో గ్లోబల్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మంగళవారం విజయవాడ పోలీసులకు సమాచారం అందించారు. విజయవాడ పోలీసులు యువతి తల్లిదండ్రులను ఫోన్‌లో సంప్రదించడానికి ప్రయత్నించగా అందుబాటులో లేరని తెలిసింది. దీంతో బాధితురాలి సోదరికి సమాచారం అందించినట్లు విజయవాడ పోలీసులు తెలిపారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పాక్ నన్ను ఇష్టపడుతుంటే భారత్ ద్వేషిస్తోందన్న

మణి శంకర్ అయ్యర్‌పై దేశద్రోహం కేసు



జైపూర్ : పాకిస్తాన్ అనుకూల వ్యాఖ్యలు చేసిన కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురైన సీనియర్ నేత మణి శంకర్ అయ్యర్‌పై రాజస్థాన్ కోటాలోని అదనపు చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ (ఏసీజేఎం) కోర్టులో దేశద్రోహం, పరువునష్టం కేసు నమోదైంది. తొమ్మిదో కరాచీ సాహితీ మహోత్సవం సందర్భంగా అయ్యర్ పాకిస్తాన్ అంటే ఇష్టమని చెప్పడం, ఆ దేశాన్ని ప్రశంసించడమే కాక భారత్‌ను కించపరిచారని ఆరోపిస్తూ బీజేపీ కోటా జిల్లా ఓబీసీ విభాగం అధ్యక్షుడు అశోక్ చౌదరి ఐపీసీలోని సెక్షన్ 124 (ఏ), సెక్షన్ 500, సెక్షన్ 504 కింద కేసు దాఖలు చేశారు. పాకిస్తాన్ అంటే తనకు ఇష్టమని, ఆ దేశానికి కూడా తానంటే అంతే ఇష్టముందని, భారత్ మాత్రం అంతే స్థాయిలో ద్వేషిస్తోందని అంటూ అయ్యర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని చౌదరి తన పిటిషన్‌లో ఆరోపించారు. పాకిస్తాన్‌తో చర్చల ద్వారా సమస్యల పరిష్కారానికి భారత్ ఆసక్తి చూపించడం లేదంటూ తన వ్యాఖ్యల ద్వారా భారత్‌ను కించపరిచారని కూడా పిటిషనర్ పేర్కొన్నారు. 'పాకిస్తాన్‌కు అనుకూలంగా అయ్యర్ చేసిన వ్యాఖ్యలు నా దేశభక్తిని, భారతీయుల మనోభావాలను గాయపరిచాయి' అని చౌదరి మండిపడ్డారు. 'పాకిస్తాన్ సహకారంతో భారత సైన్యంపై ఉగ్రవాదులు ఓ వైపు దాడులు చేస్తున్నారు. మరో వైపు ఉగ్రవాదానికి పాకిస్తాన్ చేయూత అందిస్తోందన్న విషయాన్ని ప్రపంచానికి స్పష్టంగా తెలిపేందుకు దేశ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇలాంటి తరుణంలో అయ్యర్ ఈ తరహా వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదు' అని పిటిషనర్ అభిప్రాయపడ్డారు. ఈ నెల 20న కేసు విచారణ జరగనుంది.

ఉన్మాది తాపీగా మెక్‌డొనాల్డ్స్‌కు వెళ్లి మెక్కాడు

- వాల్‌మార్ట్, మెక్‌డొనాల్డ్స్ రెస్టారెంట్ల వద్ద ఆగిన నిందితుడు
- కాల్పులు జరపగానే స్టూడెంట్లతో కలసి పరుగులు
- ప్రొఫెషనల్ షూటర్ అవుతానని గతంలోనే యూట్యూబ్‌లో ఓ కామెంట్?



ఫ్లోరిడా : ఫ్లోరిడాలోని ఓ హైస్కూల్‌పై ఉన్మాదంతో విచక్షణారహితంగా కాల్పులు జరిపి 17 మందిని పొట్టన పెట్టుకున్న నిందితుడు నికోలస్ క్రూజ్ ఆ తరువాత సమీపంలోని రెండు ఫాస్ట్ ఫుడ్ రెస్టారెంట్లను సందర్శించాడు. ఈ మారణకాండ జరిగిన రెండు గంటల్లోపే అతన్ని పట్టుకున్న అధికారులు ఈ విషయాన్ని వెల్లడించారు. తొలుత ఓ వాల్‌మార్ట్ సబ్‌వే రెస్టారెంటుకు, ఆ తరువాత మెక్‌డొనాల్డ్స్ రెస్టారెంట్‌లోకి వెళ్లాడని వారు చెప్పారు. అతను కాల్పులు జరిపిన తరువాత భయకంపితులై పరుగులు తీస్తున్న విద్యార్థుల సమూహంలో కలసిపోయాడని వారు తెలిపారు. అనుమానితుడు కాల్పులు జరిపిన తరువాత భయంతో పరుగులు తీస్తున్న వారితో కలసి పరుగెత్తాడు. ప్రాణాలను కాపాడుకునేందుకు పరుగులు తీస్తున్న వారితో కలసిపోయేందుకు అతను ప్రయత్నించాడు అని బ్రోవార్డ్ కంట్రీ షరీఫ్ స్కాట్ ఇజ్రాయెల్ మీడియాకు తెలిపారు. నిందితుడు క్రూజ్ బుధవారం అనుమతి పొందిన ఎఆర్– 15 స్టైల్ తుపాకీతో మియామీ వెలుపల ఉన్న పార్క్‌ల్యాండ్‌లోని మార్జొరీ స్టోన్‌మ్యాన్ డౌగ్లాస్ హైస్కూల్ విద్యార్థులపై కాల్పులకు తెగబడ్డాడు. అతను అదే స్కూలకు చెందిన పూర్వ విద్యార్థి కావడం గమనార్హం. అయితే, అతనిని స్కూల్ యాజమాన్యం బహిష్కరించింది. నిందితుడు క్రూజ్ 'నేనొక ప్రొఫెషనల్ స్కూల్ షూటర్‌ను' అవుతానని యూట్యూబ్ వీడియోలో ఇది వరకే హెచ్చరిక సంకేతాలను పంపాడట. గత సెప్టెంబర్‌లో ఆ కామెంట్ వీడియోను ఓ యూట్యూబ్ యూజర్ అమెరికా దర్యాప్తు సంస్థ ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ)కి పంపాడు. కానీ, ఆ కామెంట్ క్రూజ్‌కు సంబంధించినదిగా దర్యాప్తు సంస్థ భావించలేదు. కాగా, ఈ ఏడాదిలో ఓ అమెరికా స్కూల్‌లో ఇలాంటి కాల్పులు జరగడం ఇది 18వ సారి కావడం ఆందోళన కలిగించే విషయం. తాజా కాల్పుల నేపథ్యంలో అమెరికాలో తుపాకీ సంస్కృతిపై చర్చ మరోసారి తెరపైకి వచ్చింది.

ఆదాయ వనరులూ చెప్పాల్సిందే

న్యూఢిల్లీ : ఎంఎల్ఏలు, ఎంపీల ఆదాయం వారి పదవీ కాలంలో అమాంతం పెరిగిపోతున్న నేపథ్యంలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఇకపై తమ ఆస్తులు మాత్రమే కాక ఆదాయ వనరులను కూడా అఫిడవిట్‌లో పొందుపరచాలని సుప్రీం కోర్టు తాజాగా తీరుప ఇచ్చింది. తమతో పాటు తమ జీవిత భాగస్వాములు, పిల్లల ఆదాయ వనరులను కూడా వారు తెలియజేయాలని జస్టిస్ జాస్తి చలమేశ్వర్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. అఫిడవిట్‌లు దాఖలు చేసేటప్పుడు ఆస్తుల చిట్టానే కాక అభ్యర్థులు తమ ఆదాయ వనరులను కూడా తప్పనిసరిగా తెలిపేలా ఆదేశాలు ఇవ్వాలని లక్నో కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న 'లోక్ ప్రహరి' అనే స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు విచారించింది. అభ్యర్థులు ఇలా తమ ఆదాయ వనరులను కూడా అఫిడవిట్‌లలో పేర్కొనడం ద్వారా వారి ఆస్తులు సక్రమమైనవా? లేక అక్రమమైనవా? అనే విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోగలరని పిటిషన్ వేసిన సదరు సంస్థ అభిప్రాయపడింది. కాగా, ఆస్తులు అమాంతం పెరిగిన ఏడుగురు లోక్‌సభ సభ్యులు, 98 మంది ఎంఎల్ఏల ఆస్తులపై దర్యాప్తు కొనసాగుతోందని సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సీబీడీటీ) ఇది వరకే సుప్రీం కోర్టుకు తెలిపింది. లోక్‌సభ ఎంపీల ఆస్తులు భారీగా పెరిగాయని, ఎంఎల్ఏల ఆస్తులు కూడా పెరిగినట్లు గుర్తించామని తెలియజేశారు.

విద్యార్థిని్పై స్నేహితుల సామూహిక అత్యాచారం



కోలకతా : బర్త్‌డే పార్టీకి వెళ్లిన విద్యార్థినిపై ఆమె స్నేహితులే అత్యాచారానికి పాల్పడ్డారు. పశ్చిమ బెంగాల్‌లోని దక్షిణ 24 పరగణాల జిల్లా రత్తాలలో ఈ దారుణం చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురు విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరొకరి కోసం గాలిస్తున్నారు. విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన తరువాత ఆమెను చంపేందుకు ప్రయత్నించారని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. తీవ్ర గాయాల పాలైన బాలిక ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. పోలీసుల కథనం ప్రకారం, తన అంకుల్ ఇంట్లో బర్త్‌డే పార్టీ చేసుకుంటున్నానని, రావాల్సిందిగా 12వ తరగతి చదువుతున్న తన స్నేహితురాలైన బాలికను నిందితుడు ఆహ్వానించాడు. ఆ ఇంటి కుటుంబ సభ్యులు వేరే కార్యక్రమంలో పాల్గొనేందుకు బయటకు వెళ్లడంతో ఆ ఇల్లు ఖాళీగా ఉంది. సాయంత్రం పొద్దుపోయిన తరువాత బాలిక ఆ ఇంటికి వెళ్లగా ఆమె స్నేహితుడు మరి ముగ్గురితో కలసి మద్యం తాగుతున్నాడు. ఆమె రావడంతో మద్యంలో డ్రగ్స్ కలిపి ఆమెతో బలవంతంగా తాగించాడు. స్పృహ తప్పి పడిపోయిన ఆమెపై నలుగురు కలసి అత్యాచారానికి పాల్పడ్డారు. అనంతరం ఆమెను చంపేందుకు ప్రయత్నించినా కుదరకపోడంతో అక్కడే వదిలేసి పరారయ్యారు. రాత్రి పొద్దుపోయిన తరువాత ఇంటికి చేరుకున్న ఆ ఇంటి కుటుంబ సభ్యులు అపస్మారక స్థితిలో పడి ఉన్న బాలికను చూసి ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రక్తస్రావంతో బాధ పడుతున్న బాలికను వెంటనే ఆసుపత్రిలో చేర్చారు. ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్టు పోలీసులు తెలిపారు. నాలుగో నిందితుడిని పట్టుకుంటామని పోలీసులు తెలియజేశారు.

మాజీ సీఎం కేసులో వ్యాపారవేత్త అరెస్ట్



న్యూఢిల్లీ : కాంగ్రెస్ సీనియర్ నేత, హిమాచల్ ప్రదేశ్ మాజీ సీఎం వీరభద్ర సింగ్ మనీ లాండరింగ్ కేసుతో సంబంధం ఉన్న వ్యాపారవేత్తను ఈడీ అరెస్ట్ చేసింది. తరిణి గ్రూప్ ఆఫ్ కంపెనీకి డైరెక్టర్‌గా వ్యహహరిస్తున్న వాకాముల్ల చంద్రశేఖర్‌ను గురువారం రాత్రి అదుపులోకి తీసుకున్న పోలీసులు శుక్రవారం ప్రత్యేక న్యాయస్థానం ముందు హాజరు పరచారు. చంద్రశేఖర్ తన బ్యాంకు ఖాతాల ద్వారా రూ. 5.9 కోట్ల నగదు బదలీ చేసినట్లు గతంలోనే ఈడీ పేర్కొంది. మనీ లాండరింగ్ కేసు విచారణలో భాగంగా ఫిబ్రవరి ప్రారంభంలోనే ఢిల్లీ ప్రత్యేక న్యాయస్థానం వీరభద్ర సింగ్, ఆయన భార్య ప్రతిభా సింగ్, మరి ముగ్గురు నిందితులకు తాఖీదులు పంపింది. వీరభద్ర సింగ్ వ్యవసాయం ద్వారా రూ. 7 కోట్లు సంపాదించి, ఆ ధనంతో ఎల్ఐసీ బాండ్లు కోనుగోలు చేసినట్లు పేర్కొనడంతో ఈడీ వాటిని ఆక్రమాస్తులుగా పేర్కొంటూ కేసు నమోదు చేసింది. వీరితో పాటుగా యూనివర్సల్ ఆపిల్ అసోసియేట్ ఓనర్ చున్నిలాల్ చౌహాన్‌కు, ఎల్ఐసీ ఏజెంట్ ఆనంద్ చౌహాన్‌లకు సైతం ఈ కేసులో సంబంధం ఉన్నట్లు పేర్కొంటూ న్యాయస్థానం తాఖీదులు పంపింది.

ప్రేమికుల రోజునే


తమిళ నటుడు బాలాజీకి విడాకులు



చెన్నై : ప్రపంచ వ్యాప్తంగా బుధవారం ప్రేమికుల రోజు. ఆ రోజునే తమిళ టీవీ నటుడు యూతన్ బాలాజీ– ప్రీతి జంటకు కోర్టు విడాకులు మంజూరు చేసింది. 'కాన కానమ్ కాళంగల్' సీరియల్ ద్వారా నటుడిగా పేరు సంపాదించుకున్న బాలాజీ వివాహం ప్రీతితో 2016లో జరిగింది. ఏడాదిన్నర వైవాహిక జీవితం గడిపిన ఈ జంట మధ్య భేదాభిప్రాయాలు తలెత్తడంతో మద్రాసు హైకోర్టులో విడాకులకు దరఖాస్తు చేశారు. ఈ కేసును విచారించిన న్యాయస్థానం వారికి విడాకులు మంజూరు చేస్తున్నట్టు గురువారం ప్రకటించింది. కాగా, ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా నటుడు బాలాజీ ధ్రువీకరించాడు. ప్రేమికుల దినోత్సవం రోజున ఏమి ప్లాన్ చేశావు అని తనను చాలా మంది ప్రశ్నిస్తున్నారని, దేవుడు తనకు భిన్నమైన ప్లాన్‌ను ఇచ్చాడని, ఈరోజు నిద్ర లేచి, హైకోర్టుకు వెళ్లానని, అక్కడ తమకు విడాకులు మంజూరు అయ్యాయని తన ట్వీట్‌లో పేర్కొన్నాడు. పరస్పర అంగీకారంతో తమకు విడాకులు మంజూరయ్యాయని చెప్పిన బాలాజీ అయినా, సంతోషంగానే ఉన్నానని, హ్యాపీ వేలంటైన్స్ డే అని చెప్పడం గమనార్హం.

ఆ ప్రాంతం మాది.. అక్కడ మీరెలా పర్యటిస్తారు?

- మోడీ అరుణాచల్ పర్యటనపై చైనా ఆగ్రహం
- అరుణాచల్ ప్రదేశ్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మోడీ శంకుస్థాపన
- వివాదాస్పద ప్రాంతంలో పర్యటనలు ఏమిటని చైనా ఆగ్రహం
- సరిహద్దు సమస్యల పరిష్కారం కోసం చర్చలు అవసరమన్న డ్రాగన్ కంట్రీ



బీజింగ్ : అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల విషయంలో డ్రాగన్ కంట్రీ చైనా మరోమారు భారత్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రధాని నరేంద్ర మోడీ గురువారం అరుణాచల్ ప్రదేశ్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. చైనా ఆగ్రహానికి ఇది కారణమైంది. అరుణాచల్ ప్రదేశ్ లోని కొన్ని ప్రాంతాలు దక్షిణ టిబెట్‌లో భాగమని వాదిస్తున్న చైనా దీనిని వివాదాస్పద ప్రాంతమని చెబుతోంది. దీంతో మోడీ ఇక్కడ పర్యటించడాన్ని వ్యతిరేకించింది. భారత్– చైనా సరిహద్దు విషయంలో తాము ఎప్పుడూ ఒకేలా ఉంటామని చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి జెంగ్ షువాంగ్ పేర్కొన్నారు. మోడీ అరుణాచల్ ప్రదేశ్‌లో పర్యటించడంపై దౌత్యపరమైన నిరసన చేపడతామన్నారు. సరిహద్దులోని కొన్ని ప్రాంతాలు తమవేనని, అవి అరుణాచల్ ప్రదేశ్‌విగా తామెప్పుడూ గుర్తించలేదని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతాల్లో భారత అధికారులు పర్యటించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు చెప్పారు. అరుణాచల్ ప్రదేశ్ విషయంలో ఇరు దేశాలు సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాల్సి ఉందని జెంగ్ షువాంగ్ అన్నారు. సరిహద్దు విషయంలో ఇరు దేశాలు ఏకాభిప్రాయానికి రావాల్సి ఉందన్నారు. భారత్ కూడా దీనికి కట్టుబడితే మంచిదని, లేదంటే సమస్యలు తప్పవని హెచ్చరించారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్, ఇటానగర్‌లో సివిల్ సెక్రటేరియట్ కాంప్లెక్స్‌ను మోడీ ప్రారంభించారు. టోమో రిబా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ మెడికల్ సైన్సెస్ భవనంలో అకడమిక్ బ్లాక్‌కు ఆయన శంకుస్థాపన చేశారు.

సూర్య
హైదరాబాద్
శనివారం
17 ఫిబ్రవరి 2018

సూర్య స్పోర్ట్స్

బ్యాటింగ్ ఆర్డర్‌ను మార్చుకోవాలి : దోనీకి రైనా



న్యూఢిల్లీ : భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనికి సహచర క్రికెటర్ సురేశ్ రైనా సలహా ఇచ్చాడు. ధోని మరింత రాణించాలంటే తన బ్యాటింగ్ ఆర్డర్‌ను మార్చుకోవాలని సూచించాడు. ఒకవేళ ధోని బ్యాటింగ్ ఆర్డర్‌ను మార్చుకుంటే మాత్రం మరిన్ని విలువైన పరుగులతో జట్టు విజయాలకు ఉపయోగపడతాడని రైనా అభిప్రాయపడ్డాడు. 'ధోని ఎక్కువ సేపు క్రీజ్‌లో ఉండి హిట్టింగ్ చేయాలంటే మాత్రం అతను బ్యాటింగ్ ఆర్డర్ ముందుకు రావాలి. అప్పుడు జట్టు మరింత పటిష్టంగా మారుతుంది. ధోనిలాంటి ఒక విలువైన ఆటగాడి సేవలు జట్టుకు చాలా అవసరం'అని రైనా పేర్కొన్నాడు. ధోని ఎక్కువగా ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు దిగుతూ మ్యాచ్ ఫినిషర్‌గా గుర్తింపు తెచ్చుకున్నసంగతి తెలిసిందే. దక్షిణాఫ్రికాతో జరిగే టీ 20 సిరీస్‌కు రైనా ఎంపికైన నేపథ్యంలో మరోసారి తెరపైకి వచ్చాడు. గత కొంతకాలంగా జట్టుకు దూరమైన రైనా.. ఈసారి వచ్చిన అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని చూస్తున్నాడు. మిడిల్ ఆర్డర్‌లో తన బ్యాటింగ్‌తో సత్తా చాటి జట్టులో స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలని యోచిస్తున్నాడు. ఫిబ్రవరి 18 నుంచి దక్షిణాఫ్రికా-భారత జట్ల మధ్య మూడు టీ 20ల సిరీస్ ఆరంభం కానుంది.

'చివర్లో' సిందేసిన కోహ్లీ

- అజేయంగా 129 పరుగులు చేసిన కెప్టెన్
- భారత్ ఖాతాలోకి సెంచరీయన్ మ్యాచ్ కూడా
- 8 వికెట్ల తేడాతో సఫారీలపై ఘన విజయం
- 5-1 తేడాతో వన్డే సిరీస్ భారత్ వశం



సెంచూరియన్ : ఇప్పటికే సిరీస్‌ను కోల్పోయిన ఆతిథ్య జట్టు దక్షిణాఫ్రికాకు సెంచూరియన్‌లోనూ భారత్ షాకిచ్చింది. ఆరు వన్డేల సిరీస్‌ను 5-1 తేడాతో కైవసం చేసుకుంది. సెం చూరియన్‌లో జరిగిన ఆరో వన్డేలో టీమిండియా సారథి విరాట్ కోహ్లీ (129నాటౌట్, 18 ఫోర్లు 4, 2 సిక్స్‌లు) అద్భుత శతకం చేయడంతో 8 వికెట్ల తేడాతో టీమిండియా ఘన విజయం సాధించింది. విరాట్ తన కెరీర్‌లో 35వ శతకం పూర్తి చేయ డం విశేషం. తొలుత బ్యాటింగ్ చేసి న దక్షిణాఫ్రికాను 204 పరుగులకే కట్టడి చేసిన భారత్.. అనంతరం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.

అంతకు ముందు టాస్ కోల్పోయిన భారత్‌కు ఫీల్డింగ్ అప్పగించి ఆరో వన్డేలో భారత్‌కు దిగింది. దక్షిణాఫ్రికా 205 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. టీ మిండియా బౌలర్ల విజృంభణకు సఫారీలు కుప్పకూలారు. ఆద్యంతం ఆకట్టుకున్న భారత బౌలర్లు.. దక్షిణాఫ్రికాకు ఏ దశలో నూ అవకాశం ఇవ్వలేదు. దక్షిణాఫ్రికా ఆటగాళ్లలో జాండో(54), ఫెహ్లుకోహి యో (34)లు మినహా మిగతా వారు ఆశించిన స్థాయిలో ఆడలేదు. దాంతో దక్షిణా ఫ్రికా 46.5 ఓవర్లలో 204 పరుగులకే చాపచు ట్టేసింది. భారత బౌలర్లలో శార్దూల్ ఠాకూర్ నాలుగు వికెట్లు సాధించి అత్యుత్తమ గణాంకాలు నమోదు చేయగా, చాహల్, బూమ్రాలు చెరో రెండు వికెట్లు తీశారు. పాండ్యా, కుల్దీప్‌లకు తలో వికెట్ దక్కింది.

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌ను మర్క్రామ్, హషీమ్ ఆమ్లాలు ఆరంభించారు. అయితే జట్టు స్కోరు 23 పరుగుల వద్ద ఆమ్లా(10) తొలి వికెట్‌గా పెవిలియన్ చేరాడు.ఆపై మరో 20 పరుగుల వ్యవధిలో మర్క్రామ్(24) కూడా అవుట్ అయ్యాడు. ఆ తరుణంలో డివిలియర్స్-జాండో జోడి ఇన్నింగ్స్‌ను నడిపించే బాధ్యతను తీసుకున్నారు. ఆ జోడి 62 పరుగుల జోడించిన తరువాత డివీ(30) మూడో వికెట్‌గా పెవిలియన్ బాటపట్టాడు. స్పిన్నర్ చాహల్ వేసిన బంతిని కట్ చేయబోయి బౌల్డ్ అయ్యాడు. కాగా, జట్టు స్కోరు 135 పరుగుల వద్ద క్లాసె న్ (22) నిష్క్రమించాడు. బూమ్రా బౌలింగ్‌లో కోహ్లీ అద్భుతమైన క్యాచ్ పట్టడటం తో క్లాసెన్ భారంగా మైదానాన్ని వీడాడు. ఇక్కడ 16 పరుగుల వ్యవధిలో దక్షిణాఫ్రికా నాలుగు వికెట్లను కోల్పోవడంతో స్కోరు మందగించింది. కాగా, మోర్నీమెర్కెల్(20)-పెహ్లుకోహి యో జోడి దూకుడుగా ఆడే యత్నం చేసింది. ఈ జోడి 36 పరుగుల జోడిం చిన తర్వాత మోర్కెల్ ఎనిమిదో వికెట్‌గా పెవిలియన్ చేరగా, ఆపై వెంటనే తాహీర్ (2) కూడా అవుటయ్యాడు. అయితే ఫెహ్లుకోహియో బ్యాట్‌ను ఝుళిపించి దక్షిణాఫ్రికా స్కోరును రెండొందలు దాటించాడు. శార్దూల్ ఠాకూర్ వేసిన 47 ఓవర్‌లో వరుసగా రెండు సిక్సర్లు కొట్టా డు. అయితే అదే ఓవర్ ఐదో బంతికి శార్దూల్‌కు రిటర్న్ క్యాచ్ ఇచ్చి ఫెహ్లుకోహి యో చివరి వికెట్‌గా పెవిలియన్ చేరడం తో సఫారీల ఇన్నింగ్స్ ముగిసింది.



మళ్లీ నిరాశపరిచిన రోహిత్

205 పరుగుల స్వల్పలక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ మూడో ఓవర్‌లోనే తొలి వికెట్ కోల్పోయింది. ఐదో వన్డేలో సెంచరీతో మురిపించిన ఓపెనర్ బ్యాట్స్‌మెన్ రోహిత్ శర్మ 15 (13బంతుల్లో; 3 ఫోర్లు) లుంగి ఎంగిడి బౌలింగ్‌లో ఆఫ్ డ్రైవ్ షా ట్ ఆడే క్రమంలో క్లాసెన్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దీంతో నాలు గు ఓవర్ల ముగిసే సరికి భారత్ వికెట్ నష్టపోయి 20 పరుగులు మాత్రమే చేసింది.

హాకీ ప్రపంచ కప్‌లో పాక్!



న్యూఢిల్లీ : భారత్‌లో జరగనున్న పురుషుల హాకీ ప్రపంచకప్‌లో పాకిస్థాన్ పాల్గొనే అవకాశం ఉందని అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్ఐహెచ్) వెల్లడించింది. రెండు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఉన్నప్పటికీ ఇది జరగవచ్చని పేర్కొంది. భువనేశ్వర్‌లో నవంబర్ 18 నుంచి డిసెంబర్ 16 మధ్య పురుషుల్ హాకీ ప్రంపచకప్ జరగునుంది. పాక్‌తో సహా దీనిలో 16 దేశా లు పాల్గొనను న్నాయి. భారత్, పాక్ మధ్య సంబంధాలు దిగజారిన నేప థ్యంలో ఆ దేశం పాల్గొనక పోవచ్చనే ఊహాగానాల మధ్య ఎఫ్ఐహెచ్ ఈ విధంగా స్పందించింది. ప్రపంచ కప్‌కు అర్హత పొందిన ఏ దేశం కూడా భారత్‌కు రాకుండా ఉపసంహ రిచుకుంటున్నట్లు వెల్లడించలేదు. అలాగే భారత్ నుంచి కూడా ఏదేశం గురించి అభ్యంతరాలు వ్యక్తంకాలేదు. అని ఎఫ్ఐహెచ్ పేర్కొంది. మానమ్మకం ప్రకారం దేశాల మధ్య సహృద్భావన పెంచేందుకు హాకీ తోడ్పుడుతుంది అని సమాఖ్య తెలిపింది. జనవరిలో జరి గిన అంధుల ప్రపంచ కప్ కోసం భారత దేశం పాకిస్థాన్ వెళ్లడానికి అంగీక రించలేదు. మ్యాచ్‌లు యునైటెడ్ అరబ్ ఎమి రేట్స్‌లో జరిగేలా భారత్ ఒత్తిడి తీసుకుచ్చింది. రెండు దేశాల మధ్య చోటుచేసు కుంటున్న రాజకీయ పరిణామాల కారణంగా గత కొన్నేళ్లుగా ద్వైపాక్షిక క్రికెట్ సిరీస్ జరగలేదు. కబడ్డీ, స్క్వాష్, రెజ్లింగ్‌కు సంబంధించిన టోర్నమెంట్ల కోసం పాక్ మనదే శానికి రాలేదు. హాకీ ప్రపంచ కప్‌లో మంచి రికార్డు ఉన్న పాక్ 2014 ప్రపంచ కప్‌కు మాత్రం అర్హత సాధించలేకపోయింది.

టీ20ల్లో సరికొత్త రికార్డు



ఆక్లాండ్ : అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో సరికొత్త రికార్డు నమోదైంది. న్యూజిలాండ్‌పై అత్యధిక పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా ఛేదించి చరిత్ర సృష్టించింది. ఆక్లాండ్‌లో న్యూజిలాండ్-ఆస్ట్రేలియాల మధ్య జరిగిన టీ20 మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ 6 వికెట్ల నష్టానికి 243 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన ఆసీస్ 5 వికెట్లు మాత్రమే నష్టపోయి ఇంకా ఏడు బంతులు మిగిలి ఉండగానే 245 పరుగులు చేసి లక్ష్యాన్ని చేరుకుంది. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో షార్ట్ 76, వార్నర్ 59, ఫించ్ 36, మాక్స్‌వెల్ 31, లిన్ 18 పరుగులతో రాణించారు. ఈ విజయంతో ఆసీస్ అత్యధిక పరుగుల లక్ష్యాన్ని ఛేదించి టీ20ల్లో రికార్డు సృష్టించింది. ఇప్పటి వరకూ ఈ రికార్డు వెస్టిండీస్ పేరుపై ఉంది. 2015 జనవరిలో జోహనెస్‌బర్గ్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20లో విండీస్... ప్రత్యర్థి జట్టు నిర్దేశించిన 231 పరుగుల లక్ష్యాన్ని 19.2 ఓవర్లలో ఛేదించింది. విండీస్ ఈ మ్యాచ్‌లో 6 వికెట్లు నష్టపోయి 236 పరుగులు చేసింది. ఇప్పుడు ఈ రిక్డారును ఆసీస్ అధిగమించింది. ఈ జాబితాలో భారత్ నాలుగో స్థానంలో ఉంది. 2009లో మోహాలీలో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో భారత్ 206 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. తొలుత లంక 7 వికెట్ల నష్టానికి 206 పరుగులు చేస్తే.. అనంతరం భారత్ 4 వికెట్ల నష్టానికి 211 పరుగులు చేసింది.

శ్యామ్ కుమార్‌కు స్వర్ణం



- మరో నలుగురికి పసిడి పతకాలు దక్కాయి
- ఆసియా క్రీడల టెస్టు ఈవెంట్ బాక్సింగ్

జకార్తా : తెలుగుతేజం కాకర శ్యామ్ కుమార్ మళ్లీ తన పంచ్ పవర్‌తో అదరగొట్టాడు. ఆసియా క్రీడల టెస్టు ఈవెంట్‌లో ఈ ఆంధ్రప్రదేశ్ బాక్సర్ బంగారు పతకం సాధించాడు. ఈ పోటీల్లో మరో నలుగురు భారత బాక్సర్లు కూడా పసిడి పతకాలు నెగ్గారు. మూడు సార్లు కింగ్స్ కప్‌లో విజేతగా నిలిచిన శ్యామ్ కుమార్ 49 కేజీల ఫైనల్లో 41తో మరియో బ్లాసియస్ కలి (ఇండోనేసియా)పై గెలుపొందాడు. ఇతనితో పాటు మనీశ్ కౌషిక్, షేక్ సల్మాన్ అన్వర్, ఆశిష్, మహిళల ఈవెంట్‌లో పవిత్ర బంగారు పతకాలు సాధించారు. 52 కేజీల ఫైనల్లో సల్మాన్ అన్వర్ 50తో ఫిలిప్పీన్స్‌కు చెందిన రోజెన్ లాడన్‌ను ఓడించగా, 64 కేజీల విభాగంలో ఆశిష్ 50తో సుగెర్ రే ఒకానా (ఇండోనేసియా)పై గెలుపొందాడు. 60 కేజీల ఈవెంట్‌లో మనీశ్ కౌషిక్ 50తో రెంటారో కిముర (జపాన్)పై నెగ్గాడు. మహిళల 60 కేజీల తుదిపోరులో పవిత్ర 50తో నిలవన్ టెచసుప్ (థాయ్‌లాండ్)పై విజయం సాధించింది. మరో మహిళా బాక్సర్ శశి చోప్రా (57 కేజీలు) కాంస్యంతో సరిపెట్టుకుంది.

పాండ్య అంటే కోహ్లీకి వల్లమాలిన ప్రేమ : పొలాక్

పోర్ట్ ఎలిజెబెత్ : విరాట్ కోహ్లీకి నచ్చేలా హార్దిక్ పాండ్య ఉంటాడని.. కాబట్టి అతడి భవిష్యత్తుకు ఢోకా లేదంటున్నాడు దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ షాన్ పొలాక్. కోహ్లీ నాయకత్వంలో పాండ్యకు వీలైనన్ని ఎక్కువ అవకాశాలే వస్తాయనేది పొలాక్ అభిప్రాయం. అందుకు కారణం కూడా చెబుతున్నాడు. మైదానంలో కోహ్లీలానే పాండ్య కూడా ఉంటాడు. కోహ్లీకి ఆ తరహా దృక్పథం నచ్చుతుంది. కచ్చితంగా తన స్థానం సుస్థిరం చేసుకునేందుకు అవసరమైన అవకాశాలైతే విరాట్ కెప్టెన్సీలో పాండ్యాకు లభిస్తాయి అని పొలాక్ చెప్పాడు. చాలా మంది ఆటగాళ్లకు సామర్థ్యముంటుంది గానీ.. దాన్ని తర్వాతి స్థాయికి ఎలా తీసుకువెళ్లాలో తెలియదని.. ఈ విషయంలో పాండ్య జాగ్రత్త వహించాలని పొలాక్ సూచించాడు.

సఫారీ గడ్డపై అమ్మాయిలది...

అదే జోరు



- సఫారీలపై భారత్ మహిళల జట్టు ఘనవిజయం
- చెలరేగిన మంధాన, మిథాలీ రాజ్
- 9 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడిన సౌతాఫ్రికా

ఈస్ట్ లండన్ : దక్షిణాఫ్రికా గడ్డపై ఓ వైపు పురుషుల క్రికెట్ జట్టు, మరోవైపు మహిళల క్రికెట్ జట్టు సత్తా చాటుతున్నాయి. ఇప్పటికే వన్డే సిరీస్‌ను కైవసం చేసుకున్న ఇరు జట్లు శుక్రవారం నాడు వారివారి వన్డే సిరీస్‌లలో ఆఖరి వన్డే ఆడారు. అయితే సఫారీ గడ్డపై ఆఖరు మ్యాచ్ విజయం సాధించి సగర్వంగా ఇంటికి చేరాలన్న కోరికను మహిళల జట్టు పూర్తి చేసుకోగా... అదే తరహాలో ప్రత్యర్థిని చిత్తు చేసిన కోహ్లీ అండ్ కో కూడా వన్డే సిరీస్‌ను సొంతం చేసుకున్న తరువాత జరిగిన నామ మాత్రపు మ్యాచ్‌లో సైతం విజయం సాధించింది. వన్డేల్లో ఎదురులేదని నిరూపించుకున్న మహిళల జట్టు టీ20 ఫార్మాట్‌లో జరిగిన సిరీస్‌లోనూ తమ సత్తా చాటారు. శుక్రవారం జరిగిన రెండో టీ20లోనూ సఫారీలపై హర్మన్ ప్రీత్ కౌర్ సేన 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈస్ట్ లండన్‌లో బఫెలో పార్క్ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో భారత జట్టు ఓపెనర్లు స్మృతీ మంధాన (57), మిథాలీ రాజ్ (76 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించడంతో భారత్ విజయం నల్లేరు మీద నడకగా మారింది. రెండో టీ20 విజయంతో ఐదు టీ20ల సిరీస్‌లో 2-0తో భారత్ ఆధిక్యంలో నిలిచింది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కెప్టెన్ డేన్ వాన్ నికెర్క్ సేన నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 142 పరుగులు చేసింది. లూస్ (32 బంతుల్లో 33), డే క్లెర్క్ (28 బంతుల్లో 26) మాత్రమే రాణించడంతో సఫారీ మహిళల జట్టు ఓ మోస్తరు స్కోరు చేసింది. కెప్టెన్ డేన్ వాన్ నికెర్క్ (15) నిరాశ పరిచింది. చివర్లో ట్రయాన్ (11 బంతుల్లో 15), ఇస్మాయిల్ (9 బంతుల్లో 16) వేగం పెంచడంతో సఫారీ టీమ్ 142 పరుగులు చేసింది. భారత బౌలర్లలో పూనం యాదవ్, పాటిల్ చెరో 2 వికెట్లు తీశారు. శిఖా పాండే, వస్త్రాకర్ లకు చెరో వికెట్ దక్కింది. 143 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియాకు మహిళా ఓపెనర్లు సెంచరీ భాగస్వామ్యాన్ని అందించారు. స్మృతీ మంధాన (42 బంతుల్లో 57; 4 ఫోర్లు, 3 సిక్సర్లు) హాఫ సెంచరీ అనంతరం జట్టు స్కోరు 106 వద్ద తొలి వికెట్‌గా నిష్క్రమించింది. ఆపై మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ (61 బంతుల్లో 76; 8 ఫోర్లు) అజేయ భారీ అర్ధశతకం చేసి, కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (7 నాటౌట్)తో కలిసి మరో ఐదు బంతులుండగానే జట్టును విజయతీర్చాలకు చేర్చింది. సిరీస్‌లో వరుసగా రెండో హాఫ్ సెంచరీ చేసిన మిథాలీకి టి20ల్లో ఇది 12వ అర్ధసెంచరీ. తొలి టీ20లోనూ మిథాలీ రాజ్ (54 నాటౌట్) అజేయంగా నిలవడంతో భారత్ 7 వికెట్ల తేడాతో గెలుపొందిన విషయం తెలిసిందే.

విరాట్ 'వంద' పట్టేశాడు

తాహీర్ క్యాచ్‌ను షార్ట్ కవర్‌లో అందుకుంటున్న కోహ్లీ



సెంచూరియన్ : భారత క్రికెట్ కెప్టెన్ విరాట్ కోహ్లీ మరో అరుదైన క్లబ్‌లో చేరిపోయాడు. ఇప్పటికే ఎన్నో రికార్డులను తన పేరిట లిఖించుకుని ప్రపంచ క్రికెట్‌లో దూసుకుపోతున్నకోహ్లీ.. దక్షిణాఫ్రికాతో చివరిదైన ఆరో వన్డేలో సెంచరీ క్యాచ్‌ల మార్కును చేరాడు. తాజా వన్డేలో రెండు అద్భుతమైన క్యాచ్‌లను పట్టిన కోహ్లీ.. వన్డేల్లో వంద క్యాచ్‌లను పూర్తి చేసుకున్నాడు. తద్వారా భారత తరవున అత్యధిక క్యాచ్‌లను పట్టిన నాల్గో ఫీల్డర్‌గా సురేశ్ రైనా సరసన చేరాడు. అంతకుముందు మొహ్మద్ అజహరుద్దీన్ 156 క్యాచ్‌లు (231 వన్డేలు), సచిన్ టెండూల్కర్ 140 క్యాచ్‌లు (333 వన్డేలు), రాహుల్ ద్రవిడ్ 125 క్యాచ్‌లు (283 వన్డేలు) అత్యధిక క్యాచ్‌లు పట్టిన భారత ఫీల్డర్లు. ఆ తరువాత రైనా 223 వన్డేల్లో వంద క్యాచ్‌లు పట్టిన ఆటగాడు. అయితే 208 వన్డేల్లో కోహ్లీ వంద క్యాచ్‌లను పట్టడం ఇక్కడ విశేషం. ఈ రోజు మ్యాచ్‌లో క్లాసెన్, తాహీర్ క్యాచ్‌లను కోహ్లీ అందుకున్నాడు. ఈ రెండు క్యాచ్‌లను బూమ్రా బౌలింగ్‌లోనే షార్ట్ కవర్‌లో ఫీల్డింగ్ చేస్తూ కోహ్లీ పట్టుకున్నాడు.

రెండో స్పిన్నర్‌గా కుల్దీప్



సెంచూరియన్ : భారత క్రికెట్‌లో చైనామన్ (ఎడమచేతి వాటం మణికట్టు స్పిన్నర్) బౌలర్ కుల్దీప్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఒక ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లో అత్యధిక వికెట్లు సాధించిన రెండో స్పిన్నర్‌గా కుల్దీప్ నిలిచాడు. దక్షిణాఫ్రికాతో ఆరో వన్డేలో వికెట్ తీసిన కుల్దీప్.. ఈ వన్డే సిరీస్‌లో 17వ వికెట్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ఫలితంగా ఒక ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లో అత్యధిక వికెట్లు సాధించిన రెండో స్పిన్నర్‌గా గుర్తింపు సాధించాడు. ఈ సిరీస్‌లో ఆద్యంతం ఆకట్టుకున్న కుల్దీప్ తన స్పిన్ మాయాజాలంతో సఫారీలపై వన్డే సిరీస్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఓవరాల్‌గా చూస్తే ఒక ద్వైపాక్షిక సిరీస్‌లో అత్యధిక వన్డే వికెట్లు సాధించిన స్పిన్నర్లలో అమిత్ మిశ్రా (భారత్) అగ్రస్థానంలో ఉన్నాడు. 2013లో జింబాబ్వేతో జరిగిన సిరీస్‌లో మిశ్రా 18 వికెట్లను సాధించాడు. ఆ తర్వాత కుల్దీప్ రెండో స్పిన్నర్‌గా మైలురాయిని సొంతం చేసుకున్నాడు. ఇక్కడ మూడో స్థానంలో అఫ్గానిస్తాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ 16 వికెట్లతో ఉన్నాడు. గతేడాది ఐర్లాండ్‌తో జరిగిన ఐదు వన్డేల సిరీస్‌లో రషీద్ ఖాన్ విశేషంగా రాణించాడు. ఇక అతని సరసన భారత స్పిన్నర్ చాహల్ నిలిచాడు. దక్షిణాఫ్రికాతో తాజా సిరీస్‌లో చాహల్ 16 వికెట్లను సాధించాడు.

గంగూలీ అప్‌గ్రేడెడ్ వెర్షన్... కోహ్లీ



న్యూఢిల్లీ : దక్షిణాఫ్రికాలో తొలిసారి సిరీస్ విజ యం సాధించిన కోహ్లీ సేనపై ప్రశం సల వర్షం కొనసాగుతోంది. తాజాగా మాజీ డాషింగ్ ఓపెనర్ సెహ్వాగ్ తనదైన శైలిలో కోహ్లీని పొగడ్త ల్లో ముంచె త్తాడు. విరాట్ కెప్టెన్సీ స్టైల్ తననెం తో ఆకట్టుకుందని అన్నాడు. ముఖ్యంగా కోహ్లీ దూకుడును చూస్తుంటే.. గంగూలీ అప్‌గ్రే డెడ్ వెర్షన్‌లా ఉన్నాడని కొనియాడాడు. గంగూలీ కెప్టెన్సీలో మనం విదేశాల్లో ఎన్నో సిరీస్ విజ యాలను చూశాం. ఇప్పుడు అలాంటి ధోరణి కోహ్లీలో కనిపిస్తోంది. అతని నాయకత్వంలో భారత్ సాధించిన విజయాలు.. అతన్ని ఉత్తమ కెప్టెన్లలో ఒకడిగా నిలబె ట్టాయి. గత ఎనిమిది సిరీస్ విజయాలను పరిశీలిస్తే కోహ్లీ నం.1 సారథి అని చెప్పక తప్పదు. అయితే ఈ సమయంలో గత ఉత్తమ కెప్టెన్లతో అతన్ని పోల్చడం ఇక్కడ సమం జసం కాదు. అలా పోల్చాలంటే కోహ్లీకి ఇం కా సమయం, మరింత అనుభవం కావాలి అని సెహ్వాగ్ అన్నాడు. కెప్టెన్‌గా కోహ్లీ ఏ మాత్రం ఒత్తిడికి గురికాడు. బాధ్యతతో తన ఆటను మెరుగుపరుచుకున్నాడు. ఇంగ్లండ్, ఆస్ట్రేలియాలలో కూడా కోహ్లీ సేన అద్భుతాలను సృష్టిస్తుందని నేను బలంగా నమ్ముతున్నా. కోహ్లీ కెప్టెన్సీ గొప్పతనం ఏంటంటే.. ఒక్కో ఆటగాడి నుంచి అతను అత్యుత్తమ ప్రతిభను వెలికితీస్తాడు. అతని బలం ప్రస్తుతం ఉన్న బౌలింగ్ లైనపే. ఏ రోజైతే బౌలర్లు సరిగ్గా ప్రదర్శన చేయరో ఆ రోజు కోహ్లీ పతనం ప్రారంభమవుతుంది అని సెహ్వాగ్ అన్నాడు. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌ను కోహ్లీ సేన 4-1తో గెలుచుకున్న విషయం తెలిసిందే.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-